18వ వసంతంలోకి...

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సంపుటి 18 | సంచిక 183

శనివారం | 26 ఏప్రిల్ 2025 | హైదరాబాద్ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర బహుళ త్రయోదశి ఉ.6.11, రేవతి రా.2.46 వరకు, వర్జ్యం మ.3.32 నుంచి 5.02 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.56 నుంచి 7.33 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

- మార్కెట్లపై ఉగ్రదాడి ఎఫెక్ట్
- 588 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్
- 207 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ

## ప్రభుత్వానికి పూర్తి మద్దతిస్తాం

### రాహుల్ గాంధీ



6లో

భారతీయులందరూ ఐక్యంగా ఉండటం అవసరమని.. తద్వారా ఉగ్ర చర్యలను, వారి లక్ష్యాలను దీటుగా ఎదుర్కోవచ్చని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని విపక్షాలన్నీ ముక్తకంఠంతో ఖండించాయని, దీనిపై ప్రభుత్వం ఏం చర్యలు తీసుకున్నా తాము మద్దతిస్తామని స్పష్టం చేశారు.


## మరోసారి మాస్కోకు ట్రంప్ ప్రతినిధి..!



6లో

ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే అంశంపై చర్చలు జరిపేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ మాస్కోకు వెళ్లారు. ఈ విషయాన్ని ఇంటర్‌ఫాక్స్ న్యూస్ ఏజెన్సీ ధ్రువీకరించింది. ఈ పర్యటనలో భాగంగా ఆయన రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యే అవకాశం ఉంది. దీనిని ఇప్పటి వరకు క్రెమ్లిన్ వర్గాలు ధ్రువీకరించలేదు.

## ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరి రంగన్ కన్నుమూత



6లో

- బెంగళూరు తన నివాసంలో తుదిశ్వాస విడిచిన కస్తూరి రంగన్
- 1994 నుంచి 2003 వరకు ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు
- 2003 నుంచి 2009 వరకు రాజ్యసభ సభ్యుడిగా బాధ్యతలు

## అమెరికా కోసమే చెత్త
# పనులన్నీ చేశాం

- అమెరికా కోసమే మూడు దశాబ్దాలుగా ఈ దరిద్రపు పని చేస్తున్నామని చెప్పి... నాలుక కరుచుకున్న పాకిస్థాన్ మంత్రి
- ఉగ్రవాదులకు మద్దతునివ్వడంపై పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా సంచలన వ్యాఖ్యలు
- అమెరికా, పశ్చిమ దేశాలు, బ్రిటన్ కోసం ఇలాంటి పనులు చేశామని వ్యాఖ్య
- ఆ వెంటనే సరిదిద్దుకుని... పొరపాటున మాట్లాడానన్న మంత్రి



6లో

తమ గడ్డపై ఉగ్రవాదులే లేరంటూ ప్రగల్భాలు పలికిన పాకిస్థాన్‌కు గట్టి షాక్ తగిలింది. ఉగ్ర సంస్థలకు నిధులు, ఉగ్రవాదులకు శిక్షణ నిజమేనంటూ స్వయంగా ఆ దేశ రక్షణమంత్రే అంగీకరించారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు దాయాది నీచ బుద్ధిని బయటపెట్టాయి. అయితే, అమెరికా కోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ ఆ మంత్రి వ్యాఖ్యానించడం గమనార్హం.

## కాంగ్రెస్ సారథ్యంలో
# భారత్ సమ్మిట్

- హైదరాబాదులో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్ చారిత్రాత్మకమైన సమ్మిట్
- తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రపంచానికి చాటి చెప్పాం
- భారత్ సమ్మిట్ ద్వారా తెలంగాణకు పెట్టుబడులు ఆహ్వానించాం
- మీడియా సమావేశంలో వెల్లడించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

భారత్ సమ్మిట్ ద్వారా కాంగ్రెస్ పార్టీ దిశా నిర్దేశం చేస్తున్నదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ హెచ్ఐసిసి నోవాటెల్లో జరిగిన భారత్ సమ్మిట్ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాట్లాడారు. ప్రపంచంలో కోల్డ్ వార్ జరుగుతున్న సమయంలో ప్రపంచం మొత్తం రెండు కూటములుగా విడిపోయిన సమయంలో కొన్ని దేశాలతో కలిసి ఆనాటి ప్రధాని పండిట్ లాల్ నెహ్రూ అలీన విధానాన్ని తీసుకొని ప్రపంచానికి దిశా నిర్దేశం చూపారని అన్నారు.





3లో

### వడ్ల కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం : మాజీ మంత్రి హరీష్

..మిగతా 2లో

### పాకిస్థానీల కోసం ఆరా తీస్తున్న హైదరాబాద్ స్పెషల్ బ్రాంచ్ అధికారులు

3లో

## పత్తి కొనుగోళ్ల అవకతవకలపై
# మంత్రి తుమ్మల ఆగ్రహం

- విజిలెన్స్ విచారణను త్వరగా పూర్తిచేయాలని మంత్రి ఆదేశాలు
- మార్కెట్లలో జరిగే ఎలాంటి అక్రమాలను ప్రభుత్వం ఉపేక్షించదు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- 162 మార్కెట్ కమిటీలకు నూతన కార్యవర్గాలు
- సంవత్సరంన్నర లోపే 2,268 మంది నామినేటెడ్ పోస్టులను నియామకం చేశాం

పత్తి కొనుగోళ్లలో అవకతవకలపై మంత్రి తుమ్మల అసహనం రాష్ట్రంలో పత్తి కొనుగోళ్ల సందర్భంగా చోటుచేసుకున్న అవకతవకలపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పలు పత్రికలలో ప్రచురితమైన కథనాలపై స్పందించిన మంత్రి, సంబంధిత అధికారులకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ అవకతవకలపై వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులను పిలిపించి, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ మార్కెట్లలో విజిలెన్స్ విచారణ చేపడుతున్నారని మంత్రి తెలిపారు.



3లో

## పాకిస్తానీలు
# వెళ్లిపోండి



3లో

- 48 గంటల్లో దేశం వదిలి వెళ్ళిపోవాలి
- మెడికల్ వీసాలపై వచ్చిన వారు 27 వరకు మాత్రమే ఉండాలి
- ఆ తర్వాత దేశంలో ఉండడానికి అర్హత లేదు
- ఏప్రిల్ 29 వరకే గడువు ఉంది
- తెలంగాణ డీజీపీ ఆదేశాలు

## ఎన్డీఎస్ఏ నివేదిక చూసి
# సిగ్గుపడండి

### బీఆర్ఎస్‌పై ఉత్తమ్ ఆగ్రహం

బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం (ప్రాజెక్ట్‌పై) ఎన్డీసీఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ) ఇచ్చిన నివేదికను చూసి బీఆర్ఎస్ నేతలు సిగ్గు పడాలంటూ మండిపడ్డారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని.. ఎన్డీఎస్ఏ నివేదిక చూసి బీఆర్ఎస్ సిగ్గుపడాలన్నారు. మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలిపోయింది అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ళ నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు.



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా
# బీసీని నియమించాలి

- 20 28 లో బీసీలకు దామాషా ప్రకారం ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలి
- పార్టీ అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించాలి
- 25 ఏళ్ల బిఆర్ఎస్ పండుగలో పీసీ డిక్లరేషన్ ప్రకటించాలి
- గత రెండు ప్రభుత్వాల్లో బీసీలకు బడ్జెట్ తక్కువ కేటాయించినందుకు క్షమాపణ చెప్పాలి
- బీసీ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్

టిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బీసీకి అవకాశం కల్పిస్తూ 27న జరిగే వరంగల్ సభలో ప్రకటించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ వేదికగా ఆ పార్టీ అధ్యక్షులు కెసిఆర్ కు బహిరంగ లేఖ విడుదల చేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు.



3లో

## మాజీల వాహనాలకు జెండా వాడొద్దు



- మాజీ ప్రజాప్రతినిధులు జాతీయ జెండా, చిహ్నం వాడకంపై ధర్మాసనం ఆగ్రహం
- మీ చర్యలు ప్రజల్లోకి తప్పుడు మెసేజ్ వెళ్తుందని కర్నాటక హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

వివరాలు-3లో

## రెవెన్యూమంత్రి
# పేరిట వసూళ్లు

- ఇద్దరు అరెస్ట్
- అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు
- మంత్రి పొంగులేటి హెచ్చరిక

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్సనల్ అసిస్టెంట్ ( పిఎ)ల మని చెప్పి అమాయకులను మోసగిస్తున్న ఇద్దరు వ్యక్తులను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బుస్సా వెంకటరెడ్డి ( వయసు 34), మచ్చ సురేష్ ( వయసు 30) హైదరాబాద్ నాగోల్లో నివాసముంటున్నారు. వీరు మంత్రిగారి పిఎలమంటూ రెవెన్యూ అధికారులు, పోలీసులకు ఫోన్లు చేసి వసూళ్లకు పాల్పడుతున్నారు.



2లో



# ఫోన్ ట్యాపింగ్ కేసు

### ముందస్తు బెయిల్ పిటీషన్ దాఖలు చేసిన ప్రభాకర్ రావు

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు ప్రభాకర్ రావు. ప్రభాకర్ రావు తరవున సి.నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. ప్రస్తుతం ప్రభాకర్ రావు అమెరికాలో ఉన్నారని హైకోర్టుకు తెలిపారు. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే ప్రభాకర్ రావు వెంటనే హైదరాబాద్ తిరిగొస్తారని ఆయన న్యాయవాది తెలిపారు. ప్రభాకర్ రావు 30ఏళ్లకు పైగా ప్రభుత్వ సర్వీసులో వివిధ హోదాల్లో పనిచేశారని తెలిపారు. ఎంతో విధేయతతో పనిచేయడం వల్ల అనేక గుర్తింపులు దక్కాయన్నారు. ప్రభాకర్ రావు 65ఏళ్ల వయసులో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నట్లు తెలిపారు న్యాయవాది.. ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్ రావుకు సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసిందని న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. ప్రభాకర్ రావుకు సైతం ముందస్తు బెయిల్ మంజూరుచేస్తే దర్యాప్తునకు సహకరించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాజకీయ కక్ష్య సాధింపుల కోసమే ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు చేశారని ప్రభాకర్ రావు న్యాయవాది తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ సాక్ష్యాలను ధ్వంసం చేశారన్నది అవాస్తవమని ప్రభాకర్ రావు న్యాయవాది వెల్లడించారు. పోలీసుల తరవున సిద్ధార్థ్ లూద్రా వాదనలు వినిపించారు. 65ఏళ్ల వయసుందన్న సాకుతో దర్యాప్తు నుంచి తప్పించుకోలేరన్నారు లూద్రా. ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు పూర్తి ఆధారాలున్నాయని.. హార్డ్డిస్క్లను ధ్వంసం చేసి నీళ్లలో పడేస్తే వాటిని దర్యాప్తు అధికారులు స్వాధీనం చేసుకున్నారని లూద్రా కోర్టుకు తెలిపారు. ఈ కేసులో ప్రభాకర్ రావుకు ముందస్తు బెయిల్ మంజూరు చేయొద్దని లూద్రా కోర్టుకు విజ్ఞప్తి చేశాడు. కోర్టు సమయం ముగియడంతో తదుపరి విచారణ 29వ తేదీకి వాయిదా వేసింది హైకోర్టు

# రెవెన్యూమంత్రి పేరిట వసూళ్లు

- ఇద్దరు అరెస్ట్
- అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు
- మంత్రి పొంగులేటి హెచ్చరిక



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్సనల్ అసిస్టెంట్ ( పిఎ) ల మని చెప్పి అమాయకులను మోసగిస్తున్న ఇద్దరు వ్యక్తులను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బుస్సా వెంకటరెడ్డి ( వయస్సు 34), మచ్చ సురేష్ ( వయస్సు 30) హైదరాబాద్ నాగోల్లో నివాసముంటున్నారు. వీరు మంత్రిగారి పిఎలమంటూ రెవెన్యూ అధికారులు, పోలీసులకు ఫోన్లు చేసి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి వచ్చిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఇక నుండి తన పిఎలమంటూ ఎవరైనా ఫోన్ చేస్తే, ఎలాంటి చిన్న అనుమానం కలిగినా సచివాలయంలోని తన కార్యాలయం 040-23451072 / 040-23451073 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు సూచించారు. ఎవరైనా ఈ విధంగా అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఉగ్రవాదుల తూటాలకు బలైన యాత్రికుల ఆత్మ శాంతి కోసం

# టీపీసీసీ క్యాండిల్ ర్యాలీ

- పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ అసుద్దీన్ ఓవైసీ
- యాత్రికుల ఆత్మలకు శాంతి చేకూర్చాలని మౌనం పాటించిన నేతలు
- బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని సూచన
- ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించిన సీఎం రేవంత్
- తీవ్రవాదాన్ని సహించరాదని సూచించిన సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మూడు రోజుల క్రితం జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గాంలో ఉగ్రవాదుల తూటాలకు బలైన యాత్రికుల నిరసనగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. టిపిసిసి ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ పీపుల్ ప్లాజా నుండి ఇందిరాగాంధీ విగ్రహం వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డి, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ లతోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఉగ్రవాదుల తూటాలకు బలైన యాత్రికుల ఆత్మలకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని సహించరాదని, అమాయక యాత్రికులను పక్కన పెట్టుకోవడం దురదృష్టకరమన్నారు వారి ఆత్మలకు శాంతి చేకూరాలని వారి





కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాలని సూచించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని ప్రకటించారు. జమ్మూ కాశ్మీర్ పెహల్గాంలో యాత్రికుల పై కాల్పులకు నిరసనగా క్యాండిల్ ర్యాలీలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వున్న గణేష్ నేత పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ పాలన పుస్తకాన్ని

# ఆవిష్కరించిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః రైల్వే రిటైర్డ్ అధికారి కె.వి. రావు రచించిన గ్రామపంచాయతీ పాలన పుస్తకాన్ని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క సచివాలయంలోని తన చాంబర్లో శుక్రవారం నాడు ఆవిష్కరించారు. భారతదేశంలో పంచాయతీరాజ్ చరిత్ర మొదలుకొని తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, గ్రామ సభలు, సర్పంచ్, ఉప సర్పంచ్ ఎన్నికలు, అర్హతలు, సర్పంచ్, సెక్రెటరీ నిధులు విధులు, గ్రామపంచాయతీ లో పన్నులు నిధుల వినియోగం, గ్రామ పంచాయతీ ట్రిబ్యునల్, గ్రామ ప్రగతి ప్రణాళిక లు.. ఇలా సమగ్ర విషయాలను క్రోడీకరించి పుస్తకాన్ని రూపొందించిన రచయిత కె.వి.రావును ఈ సందర్భంగా మంత్రి సీతక్క అభినందించారు. గ్రామపంచాయతీ పాలన పై అవగాహన పెంచుకునేందుకు ఈ పుస్తకం ఎంతగానో దోహద పడుతుందన్నారు. భారత రాజ్యాంగం 75వ వార్షికోత్సవం జరుపుకుంటున్న వేల, స్థానిక ఎన్నికలకి తెలంగాణ సమాయత్త మవుతున్న సమయంలో ఇలాంటి పుస్తకం రావడం ఎంతో ఉపయోగకరమన్నారు మంత్రి సీతక్క.

# చేనేత అభివృద్ధికి 2000 కోట్ల రూపాయలు కేటాయించాలి

### అఖిల భారత రాజకియం విభాగం అధ్యక్షులు బొల్ల శివశంకర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:అఖిల భారత రాజకియం విభాగం అధ్యక్షులు బొల్ల శివశంకర్ మాట్లాడుతూరాష్ట్రంలో చేనేత మరియు పవర్లూమ్ కార్మికులకు ఉపాధి లేక సంక్షేమ పథకాలు అమలు కాక గత సంవత్సర కాలంగా 32 మంది కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడడం నేతన్నల సమస్య ఎంత తీవ్రంగా ఉందో రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి వాగ్దానాలు రాష్ట్రంలో ఉన్న కార్మికులందరికీ ఉపాధి కల్పిస్తామని ప్రభుత్వ రంగ సంస్థలకు కావలసిన వస్త్రాలను ఉత్పత్తి చేయించడం ద్వారా కార్మికులకు ఉపాధి కల్పించి మెరుగైన ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని అనేక వాగ్దానాలు ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను గాలికి వదిలేసి నేతన్నల చావులకు కారణం అయ్యింది.రాష్ట్రంలో నేతన్నలు 32 మంది ఆత్మహత్య చేసుకుంటే కనీసం ముఖ్యమంత్రి గారు కానీ చేనేత శాఖ మంత్రి కానీ ఆ కుటుంబాలను పరామర్శించలేదు కనీసం ఆ కుటుంబాలని ఆదుకోలేదు. ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియో చెల్లించాలి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేత కార్మికులకు వాగ్దానాల పేరుతో కాలయాపన చేయడం తప్ప ఆచరణలో పెట్టడం లేదన్నారు. చేనేత కార్మికుల ఒక లక్ష రూపాయల లోపు రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించారు కానీ ఒక లక్ష రూపాయల రుణానికి పైగా ఉన్నవారికి రుణమాఫీ వర్తించదని ప్రభుత్వం ప్రకటించడం ఇది కార్మికులను మోసం చేయడమే అవుతుంది. త్రిఫ్ట్ ఫండ్ పథకం అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక ఎంక్వయిరీ ల పేరుతో లబ్ధిదారులను వేదిస్తూ సంఖ్యను తగ్గించే కుట్రలు చేస్తున్నది. మహిళా స్వయం సహాయక గ్రూపులకు రెండు చీరలు చొప్పున ఉత్పత్తి చేయిస్తామని గత ఎనిమిది నెలల క్రితం ప్రకటించి నేటికీ ఈ పథకాన్ని ప్రారంభించకపోవడం ఇటు కార్మికులను అటు మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు టెస్కోకు ఎన్నికలు జరిపి పాలకవర్గాలను నియమించి సహకార రంగాన్ని బలోపేతం చేయాలి అని గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి చేనేత శాఖామంత్రి కి సమస్యలను పరిష్కరించాలి అని అనేక సందర్భాలు విన్నవించిన సమస్యలను పరిష్కరించకుండా ప్రకటన వరకే పరిమితం అవుతున్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలు అమలు కావాలి అంటే రాష్ట్ర ప్రభుత్వానికి చేనేతల పట్ల చిత్తశుద్ధి ఉంటే 19వ తేదీన ప్రవేశపెట్టే బడ్జెట్లో చేనేత రంగానికి 2000 కోట్ల రూపాయలు కేటాయించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం డిమాండ్ చేస్తుంది. బడ్జెట్లో చేనేతకు న్యాయం జరగకపోతే చేనేత సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# ఎన్డీఎస్ఏ నివేదిక చూసి సిగ్గుపడండి

### బీఆర్ఎస్పై ఉత్తమ్ ఆగ్రహం



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః బీఆర్ఎస్పై మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు ) ఎన్డీసీఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ) ఇచ్చిన నివేదికను చూసి బీఆర్ఎస్ నేతలు సిగ్గు పడాలంటూ మండిపడ్డారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని.. ఎన్డీఎస్ఏ నివేదిక చూసి బీఆర్ఎస్ సిగ్గుపడాలన్నారు. మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలిపోయింది అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ళ నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. అబద్ధాలు తప్పులపై బతకాలని బీఆర్ఎస్ అనుకుంటోందని.. అది కుదరదని స్పష్టం చేశారు. నిర్మాణం చేసిన వాళ్ళు.. చేయించిన వాళ్ళు రైతులకు ద్రోహం చేశారని ఆరోపించారు. ఎన్డీఎస్ఏను రేవంత్ రెడ్డినో.. నేనో వేసింది కాదు. దేశంలో బెస్ట్ ఎక్స్పర్ట్స్ ఎన్డీఎస్ఏలో ఉన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడే ఎన్డీఎస్ఏ వచ్చింది అని చెప్పుకొచ్చారు. రైతులకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్డీఎస్ఏ రిపోర్టుపై అధ్యయం చేస్తామన్నారు. వచ్చే కేబినెట్లో ఎన్డీఎస్ఏపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవడి అయ్య జాగీరు అని కట్టారని ప్రశ్నిస్తూ.. కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారు అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

## అనలాగ్ ఐఏఎస్ అకాడమీకి సివిల్స్ ర్యాంకుల పంట

# 90 పైగా ఆల్ ఇండియా ర్యాంకులు

### హర్షం వ్యక్తం చేసిన డైరెక్టర్ శ్రీకాంత్ విన్నకోట



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః సివిల్స్ ఫలితాలలో అనలాగ్ ఐఏఎస్ కోచింగ్ అకాడమీ 90 పైగా ఆల్ ఇండియా ర్యాంక్స్ సాధించింది. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ శ్రీకాంత్ విన్నకోట హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఇందిరా పార్క్ చౌరస్తాలోని అనలాగ్ ఐఏఎస్ అకాడమీలో ఆల్ ఇండియా 5వ ర్యాంక్ సాధించిన ఆకాష్ గార్గ్ ను ఘనంగా సన్మానించారు. సందర్భంగా డైరెక్టర్ శ్రీకాంత్ విన్నకోట మాట్లాడుతూ.. ఆల్ ఇండియా 14వ ర్యాంక్ అభిషేక్ వశిష్ట, 21వ ర్యాంక్ దివ్యాంక్ గుప్తా, ఆల్ ఇండియా 31వ ర్యాంక్ శ్రేయ త్యాగి, 41వ ర్యాంక్ సచిన్ బసవరాజ్ గుంటూరు తోపాటు 90 మంది విద్యార్థులకు పైగా ఆల్ ఇండియా ర్యాంకులు రావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. హైదరాబాద్ తో పాటు దక్షిణ భారతదేశంలోనే అత్యధిక ర్యాంకులు సాధించిన ఐఏఎస్ అకడమిగా నిలిచిందని పేర్కొన్నారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన వ్యూహాలు మెయిన్స్ ,ప్రిలిమ్స్ కోసం రూపొందించిన సమగ్ర ప్రాక్టీస్ పద్ధతులు, ప్రతి అంశం కవర్ అయ్యే విధంగా సిద్ధం చేసిన స్టడీ మెటీరియల్స్, వ్యూహాలు, ప్రిలిమ్స్ మెయిన్స్ కోసం రూపొందించిన సమగ్ర ప్రాక్టీస్ పద్ధతులు , ప్రతి విద్యార్థికి వ్యక్తిగతంగా కౌన్సిలింగ్ మెంటర్షిప్ వంటి అంశాలు ఈ విజయానికి దోహదం చేసినట్లు ఆయన వెల్లడించారు.

## కాళేశ్వరం పేరుతో కెసిఆర్ కుటుంబం

# వేల కోట్లు కొల్లగొట్టింది

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో కెసిఆర్ కుటుంబం వేల కోట్లు కొల్లగొట్టిందని బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్ ప్రకాష్ రెడ్డి ఓ ప్రకటనలు ఆరోపించారు. 80వేల పుస్తకాలు చదివిన జ్ఞానంతో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, నీటిపారుదల శాఖ అధికారులు, సాగునీటిరంగ నిపుణులు, ఇంజనీర్లను కాదని, తాను సొంతంగా డిజైన్ గీసి కట్టిన కాళేశ్వరం పెద్ద లోపాల పుట్ట అని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఎన్డీఎస్ఏ నివేదిక స్పష్టం చేస్తోంది. మేడిగడ్డ ఏడో బ్లాక్ పూర్తిగా తొలగించాల్సిందేనని ఎన్డీఎస్ఏ నివేదిక స్పష్టం చేస్తోంది. మేడిగడ్డతోపాటు సుందిళ్ల, అన్నారం బ్యారేజీల్లో నాణ్యతారాహిత్యం, నిర్మాణ లోపాలు పెద్దఎత్తున ఉన్నట్టు ఈ నివేదికలో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్ద కుంభకోణం. దీనిపేరు మీద అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి మరీ కేసీఆర్ కుటుంబం వేల కోట్ల రూపాయలు కొల్లగొట్టింది. ఇన్నాళ్లూ రేవంత్ ప్రభుత్వం కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకోవడానికి ఎందుకు వెనకాడు తోంది? బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందం వల్లనా లేక కాళేశ్వరం అవినీతిలో వాటా ప్రస్తుత ప్రభుత్వ పెద్దలకు ముట్టజెప్పినందుకా.. అనేది స్పష్టం చేయాలి. లక్ష కోట్ల రూపాయల కుంభకోణంలోని అన్ని వివరాలు బయటపడి, ఈ ప్రాజెక్టులో ఎవరెవరికి ఎంత ముట్టింది, ఎంత అవినీతి జరిగింది, వంటి విషయాలు వెలుగులోకి రావాలంటే సీబీఐ దర్యాప్తు చేపట్టాలి. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సీబీఐ దర్యాప్తు కోరాలి. లేకుంటే అవినీతి నుంచి కేసీఆర్ను, ఆయన కుటుంబాన్ని రక్షిస్తున్నారని భావించాలి.

# ఉగ్ర దుశ్చర్య సార్వభౌమత్వంపై దాడి

### బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కులాలు మతాలు వేరైనా ఈ దేశంలో పుట్టిన ప్రతీ భారత పౌరుడు దేశ సమగ్రతకు ,భద్రతకు భంగం వాటిల్లితే సహించేది లేదని బీసీ రాజ్యాధికార సమితి నాయకులు ముక్త ఖంఠంతో నినదించారు. పహల్ గావ్ లో జరిగిన ఉగ్రదాడిలో మృతిచెందిన 28 మంది పర్యాటకులకు క్రొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటిస్తూ బీసీ రాజ్యాధికార సమితి నాయకులు లోయర్ ట్యాంక్ బండ్ వద్ద గల అంబెద్కర్ విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించారు. ఇది ముమ్మాటికీ దాయాధి దేశమైన పాకిస్థాన్ పిరికి చర్య అని అధ్యక్షులు దాసు సురేశ్ ఉటంకించారు. తదనంతరం మీడియా తో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ పర్యాటక ప్రాంతాల్లో భద్రతను మరింత కఠినతరం చేయాలని డిమాండ్ చేశారు . కాశ్మీర్ లోని స్థానిక యువత మద్దతుతో లష్కర్ ఏ తోయిబా , అర్కత్ ఉల్ ముజాహిదీన్ , జేషే మొహమ్మద్ వంటి ముష్కర గుంపులను ఏరివేయాలన్నారు. ఇందుకు వేలి ముద్రలు, ఫేస్ రికగ్నిషన్ లాంటి సాంకేతికతను విస్తృతంగా వాడాలని కోరారు .భారత దేశానికి ఆనుకొని ఉన్న దేశాలతో పటిష్ట ఫెన్సింగ్ ను నిర్మించాలన్నారు. ప్రపంచదేశాల మద్దతుతో పాకిస్తాన్ మరియు తీవ్రవాద సంస్థలపై ఉక్కు పాదం మోపాలని ప్రధానిని కోరారు . కులాలు మతాలు వేరైనా దేశ రక్షణ , దేశసార్వభౌమాధికార పరిరక్షణకు మేమంతా ఒక్కటై నిలుస్తాం అన్నారు ..మృతుల కుటుంభాలకు, భారత సైనికులకు, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి అండగా మేమున్నాం అన్నారు. జమ్మూ, కాశ్మీర్ లో సురక్షితంగా లేని ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే నో సేఫ్ జోన్ గా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పహల్ గావ్ లో పర్యాటకులపై ఉగ్రమూకల దాడి పాశవికమైనదని భారత ఆర్మీ నుండి త్వరలోనే ముష్కరులకు ప్రతిఘటన తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు బండారు పద్మావతి , తాళ్ల భాగ్యలక్ష్మీ , సికింద్రాబాద్ నియోజక వర్గ అధ్యక్ష కార్యదర్శులు బొమ్మ నరేందర్ , మంద వెంకటస్వామి , సీనియర్ మహిళా నాయకురాలు బాయమ్మ , పైరసాని దుర్గేష్ , శారద , లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ను దెబ్బ తీసేందుకు ఈ రిపోర్ట్

- శునకానందం కోసమే ఆ నివేదిక
- బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వాన్ని, ఎన్డీఎస్ఏ నివేదికను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఆయన వరంగల్లో జరగబోయే బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్ల గురించి మీడియాతో మాట్లాడారు. ఈ నెల 27న జరగబోయే సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. మేము బీఆర్ఎస్ రజతోత్సవ సభగా ప్రకటించామని, కానీ ప్రజలు దీన్ని కాంగ్రెస్ పార్టీ పాలనపై వ్యతిరేకతగా చూస్తున్నారని జగదీష్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సభ పార్టీ సభ మాత్రమే కాదు, ప్రజల అసంతృప్తికి అద్దం పట్టే మహాసభగా మారిందని అభిప్రాయపడ్డారు. ఇంత ఆదరణ ఏ పార్టీ సభకూ దక్కలేదని, గతంలో మా సభలు ఎంతగా విజయం సాధించాయో అందరికీ తెలిసిందే అన్నారు. ఇప్పుడు ఆ రికార్డులను మేమే తిరగరాస్తున్నామని ఆయన వివరించారు. జగదీష్ రెడ్డి ఎన్డీఎస్ఏ నివేదికపై మండిపడ్డారు. కేసీఆర్ను దెబ్బ తీయడానికి కావాలనే ఈ నివేదికను రూపొందించారని ఆయన ఆరోపించారు. ఇది పూర్తిగా పని చేయని నివేదిక అని, శునకానందం, క్షణికానందం కోసం ఈ రిపోర్టును రూపొందించారని ధ్వజమెత్తారు. గుజరాత్లో నిర్మాణం పూర్తికాకముందే కూలిపోయిన నిర్మాణాల్లో 150 మంది మృతి చెందిన ఘటనను ఉదహరిస్తూ.. అప్పుడు ఎన్డీఎస్ఏ ఎందుకు వెళ్లలేదు? కేవలం కాళేశ్వరం కోసమేనా ఈ సంస్థ పనిచేస్తుందా? అని ప్రశ్నించారు. ఈ నివేదికను చెత్తబుట్టలో వేయడానికే పనికొస్తుందని ఆయన విమర్శించారు. మేడిగడ్డ, కాళేశ్వరం, సుందిళ్ల ప్రాజెక్టులపై వచ్చిన వ్యాఖ్యలన్నీ అర్థరహితమైనవని, కేంద్ర ప్రభుత్వ రాజకీయ దాడుల పాలిట ఈ నివేదిక మారిందని పేర్కొన్నారు.



# వడ్ల కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం

### మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్రావు

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని హరీశ్రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్రావు మాట్లాడుతూ.. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట వంటి జిల్లాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు దళారులకు అమ్ముకుంటున్నారని అన్నారు. క్వింటాకి 2,320 రూపాయలు మద్దతు ధర రావాల్సి ఉండగా దళారులకు 2 వేలు, 2,100 రూపాయలకే అమ్ముకుంటున్నారని చెప్పారు. రులకు అమ్ముకునే దుస్థితి నెలకొందని హరీశ్రావు అన్నారు. గతేడాది వానాకాలంలో మొత్తం 1 లక్షా 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి, కేవలం 52 వేల మెట్రిక్ టన్నులే సేకరించగలిగిందని అన్నారు. మిగతా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బయటకు వదిలేసిందని.. అంటే మూడొంతుల్లో ఒక వంతు మాత్రమే కొనుగోలు చేయగలిగిందని అన్నారు. రెండొంతుల ధాన్యాన్ని రైతులు తక్కువ ధరకు అమ్ముకున్నారని చెప్పారు. యాసంగి పంటకు కూడా ప్రభుత్వంలో అదే నిర్లక్ష్యం కనబడుతోందని అన్నారు. ఇది రైతు కంటక ప్రభుత్వం అని హరీశ్రావు అన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్పి సగం మందికి చేయలేదని.. రైతు బంధుని వానకాలంలో ఎగ్గొట్టి యాసంగిలో రెండు మూడు ఎకరాలకే ఇచ్చారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలు, గాలి దుమారం వల్ల మూడు నాలుగు లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిన్నది. అందుకు ఎకరాకి 20 వేల రూపాయలను ఇన్పుట్ సబ్సిడీగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ల ద్వారా నివేదిక తెప్పించుకొని రైతులను ఆదుకోవాలన్నారు. నంగునూరు మండలం పాలమాకుల వడ్ల కొనుగోలు కేంద్రంలో వడ్లు కొని వారం అయినా ఇంకా రైతులకి డబ్బులు ఇవ్వలేదని హరీశ్రావు మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏమో 48 గంటల్లో రైతులకు డబ్బులను అకౌంట్లో వేస్తున్నామని హైదరాబాద్లో చెబుతారని అన్నారు. గన్నీ బ్యాగులు నాణ్యంగా లేకపోవడం వల్ల హమాలీలకు ఇబ్బందిగా ఉందని.. తూకంలో క్వింటాకి రెండు కిలోలు తరుగు తీస్తున్నారని మండిపడ్డారు. అటు అకాల వర్షాలు, ఇటు రైతు బంధు, మద్దతు ధర రాక ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని వెంటనే ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఇదేనా? ప్రజా పాలన

- గత 10 నెలలుగా హాస్టల్ వర్కర్లకు జీతాల్లేవు
- వారితో 12 గంటల పాటు వెట్టిచాకిరి
- హాస్టల్ వర్కర్లకు రూ.25వేల వేతనం ఇచ్చి రెగ్యులరైజ్ చేయాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లలో పనిచేసే వర్కర్లకు గత 10 నెలలుగా వేతనాలను ఇవ్వకుండా, వారిని మానసికంగా ఇబ్బందికి గురిచేయడమే ఇదేనిమ్మ ప్రజా పాలనా అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రోజుకు 12 గంటల పాటు వారితో వెట్టిచాకిరి చేయించుకుంటూ కేవలం రూ.15 వేల ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. పది మంది చేయాల్సిన పనిని 300 మంది విద్యార్థులకు ముగ్గురు వర్కర్లతో పనిచేయించడం దుర్మార్గమని అన్నారు. శుక్రవారం బీసీ భవన్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీల వెంకటేష్, గొరిగె మల్లేష్ యాదవ్, జిల్లపల్లి అంజి, ఎస్.రాజేందర్ ముదిరాజ్ తదితర బీసీ సంఘాల నేతలు హాజరైన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడారు. కాలేజీ హాస్టళ్లల్లో పనిచేస్తున్న వర్కర్లకు నెలనెలా జీతాలు కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికీ కొన్ని జిల్లాలో 10 నెలలు గడిచిన జీతాలు రావడం లేదు. బకాయిలు వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు. హాస్టళ్లలో పనిచేస్తున్న విద్యార్థులకు మెస్ చార్జీలు, స్కాలర్ షిప్స్ ఇవ్వడం లేదన్నారు. గత సంవత్సర కాలం నుండి బీసీ వారి ఖర్చులకు సరిపడే డబ్బులను బయట అప్పుగా తీసుకొచ్చి అతి కష్టం మీద బ్రతుకుతున్నారు. అందుకూగుడ ఈ క్రింది సూచనలు ప్రభుత్వానికి సూచిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తగు చర్యలు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హాస్టళ్లలో పని చేసే వర్కర్లకు గత 10 నెలలుగా జీతాలు రావడం లేదు. వర్కర్ల జీతాలు 15000 నుండి 25000 లకు పెంచాలి. బయట లేబర్ అడ్డలలో రోజుకు 700, గ్రామాలలో వ్యవసాయ కూలీలకు రోజుకు 700-1000 ఇస్తున్నారు. పెరిగిన ధరలకనుగుణంగా వర్కర్ల వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీల వెంకటేష్ మాట్లాడుతూ చాలీ చాలని కిరాయి గదుల్లో హాస్టల్ విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉంటున్నారని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్టళ్లకు సొంత భవనాలను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాలను అమలు చేస్తామని ఇచ్చిన హామీ ఏమైనాని...ఉన్న సంక్షేమాన్ని నిర్వీర్యం చేయటం తగదన్నారు. విద్యార్థుల స్కాలర్షిప్స్, మెస్ చార్జీల బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ముస్లింల ప్రార్థనలు

### మక్కా మసీదులో నల్ల రిబ్బన్లతో ర్యాలీ



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా మక్కా మసీదులో ముస్లింలు నల్ల రిబ్బన్లు ధరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉగ్రదాడిని నిరసనలు ఎంఐఎం అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ పిలుపుతో పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. ప్రార్థనల అనంతరం పాకిస్తాను వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కొంత దూరం ర్యాలీ నిర్వహించారు. హిందుస్తాన్ జిందాబాద్ అంటూ నినదించారు. [illegible] ముస్లింలకు [illegible] నల్ల రిబ్బను పంపిణీ చేశారు. ఆయన తన ఛాతీకి నల్లరిబ్బను ధరించి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లింల ప్రత్యేక ప్రార్థన నేపథ్యంలో చార్మినార్, మక్కా మసీదు పరిసర ప్రాంతాల్లో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వ్యవసాయ రంగంలో కృత్రిమ మేధా వినియోగంపై ఒప్పందం




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: వ్యవసాయంలో కృత్రిమ మేధ వినియోగంపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, బిట్స్ పిలాని ల మధ్య శుక్రవారం ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాంపస్ లోని అగ్రి హబ్ లో జరిగిన కార్యక్రమంలో పీజే టి ఏ యు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, బిట్స్ పిలాని ఉపకులపతి ప్రొఫెసర్ వి. రాంగోపాల్ రావు సమక్షంలో అవగాహన ఒప్పందం పత్రాలపై ఇరుసంస్థల అధికారులు సంతకాలు చేశారు. పరస్పరం ఒప్పంద పత్రాల్ని మార్చుకున్నారు. ఈ రెండు ప్రతిష్ఠాత్మకమైన సంస్థల మధ్య జరిగిన ఈ అవగాహన ఒప్పందం సంయుక్తంగా పరిశోధన ప్రాజెక్టుల రూపకల్పనకు, పీహెచ్డీ విద్యార్థులకు పరిశోధన సలహాలు ఇవ్వడానికి దోహదం చేస్తుందని బిట్స్ పిలాని ఉపకులపతి ప్రొఫెసర్ వి. రాంగోపాల్ రావు అన్నారు. ఇరు సంస్థల శాస్త్రవేత్తలు కలిసి నాణ్యమైన పరిశోధనా పత్రాలు ప్రచురించడానికి కూడా ఉపయోగపడుతుందన్నారు. దుబాయ్ తోపాటు దేశంలోని 4 చోట్ల బిట్స్ క్యాంపస్ లు ఉన్నాయని, అందులో ప్రతి ఏటా సుమారు 600 మంది పీహెచ్డీ లో ప్రవేశాలు పొందుతున్నారని తెలిపారు. దేశంలోనే మూడవ అత్యంత ప్రతిష్ఠాత్మకమైన స్టార్టప్ నెట్వర్క్ బిట్స్ పిలానీ సంస్థ కు ఉందని తెలిపారు. ఆధునిక టెక్నాలజీని వినియోగించి రైతులకు మెరుగైన సేవలు అందించడానికి ఈ ఒప్పందం దోహదం చేస్తుందని వివరించారు. పి జె టి ఏ యు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య మాట్లాడుతూ దేశంలోనే అత్యంత ప్రాచీన వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రెండోదని, ఇది అమెరికా ల్యాండ్ గ్రాంట్ మోడల్ లో ఏర్పాటయిందని అని తెలిపారు. గ్రామీణ స్థాయి వరకు అత్యంత పటిష్ఠమైన పరిశోధన నెట్ వర్క్ కలిగి ఉండడంతోపాటు అనేక వ్యవసాయ విద్య, విస్తరణ సంస్థలు రాష్ట్ర వ్యాప్తంగా కలిగి ఉండి రైతులకు మెరుగైన సేవలు అందించడంలో నిమగ్నమైందని అన్నారు. 2047 నాటికి మానవ రహిత వ్యవసాయం తీసుకురావాలనే లక్ష్యంతో తాము ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నట్లు వివరించారు.

# భారత్ సమ్మిట్ ద్వారా దిశ నిర్దేశం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

● హైదరాబాదులో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్ చారిత్రాత్మకమైన సమ్మిట్ ● తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రపంచానికి చాటి చెప్పాం ● భారత్ సమ్మిట్ ద్వారా తెలంగాణకు పెట్టుబడులు ఆహ్వానించాం. ● టెర్రరిజానికి వ్యతిరేకంగా దేశం కోసం అందరం ఒక్కటై నిలబడదాం ● పెహల్గాం కాల్పులకు నిరసనగా, బాధితులకు సంఘీభావంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ● కాంగ్రెస్ పార్టీ నిర్వహించే కొవ్వొత్తుల ప్రదర్శనలో పాల్గొంటామని స్వచ్ఛందంగా ప్రకటించిన భారత్ సమ్మిట్ కు హాజరైన ప్రతినిధులు ● మీడియా సమావేశంలో వెల్లడించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారత్ సమ్మిట్ ద్వారా కాంగ్రెస్ పార్టీ దిశా నిర్దేశం చేస్తున్నదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ హెచ్ఐసిసి నోవాటేల్లో జరిగిన భారత్ సమ్మిట్ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాట్లాడారు. ప్రపంచంలో కోల్డ్ వార్ జరుగుతున్న సమయంలో ప్రపంచం మొత్తం రెండు కూటములుగా విడిపోయిన సమయంలో కొన్ని దేశాలతో కలిసి ఆనాటి ప్రధాని పండిట్ లాల్ నెహ్రూ అలీన విధానాన్ని తీసుకొని ప్రపంచానికి దిశా నిర్దేశం చూపారని అన్నారు. సుదీర్ఘకాలం తర్వాత ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆర్థిక రాజకీయ సామాజిక అసమానతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అహింస సత్యం సామాజిక న్యాయం అనే మూడు ప్రాథమిక మూల సిద్ధాంతాలతో మరోసారి ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ భారత్ సమ్మిట్ ద్వారా దిశా నిర్దేశం చేస్తున్నదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాల ఆధారంగా భారత్ సమ్మిట్ జరుగుతున్నదని, ఈ సమ్మిట్ లో శాంతి కాముకులు, ప్రపంచ న్యాయం కోరుకునేవారు( గ్లోబల్ జస్టిస్) ప్రోగ్రెసివ్ ఆలోచనలు కలిగిన వారు 8 ప్యానెల్స్ గా చర్చల్లో పాల్గొన్నారని తెలిపారు. 100 దేశాల నుంచి హాజరైన ప్రతినిధులు లింగ న్యాయం, ఫెమినిస్ట్ ఫ్యూచర్, ఫ్యాక్ట్ వర్సెస్ ఫిక్షన్, కౌంటరింగ్ డిస్ ఇన్ఫర్మేషన్, యూత్ అండ్ పాలిటిక్స్ ఆఫ్ టుమారో, షేవింగ్ న్యూ మల్టీ ల్యాటరీజం వంటి అంశాలపై లోతుగా చర్చలు చేశారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా హైదరాబాదులో నిర్వహించే భారత్ సమ్మిట్ కార్యక్రమం చారిత్రాత్మకమైన సమ్మిట్ గా నిలిచిపోతుందని అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమం గురించి భారత్ సమ్మిట్ ద్వారా ప్రపంచానికి చాటి చెప్పామన్నారు.

సామాజిక న్యాయం, అభివృద్ధిని మేళవించి కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలను ఏ విధంగా ముందుకు తీసుకుపోతున్నామో ప్రపంచ ప్రతినిధులకు వివరించామని వెల్లడించారు. క్లీన్ అండ్ గ్రీన్ న్యూ ఎనర్జీ పాలసీ ద్వారా 2035 నాటికి 40 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, రీజినల్ రింగ్ రోడ్ ఔటర్ రింగ్ రోడ్డు మధ్య ఏర్పాటు చేస్తున్న క్లస్టర్స్, ఫ్యూచర్ సిటీ, మూసి పునర్జీవం, నాలెడ్జ్ ఐటీ సెంటర్, ఇందిరా గిరి జల వికాసం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు, రాజీవ్ యువ వికాసం తదితర పథకాల గురించి భారత్ సమ్మిట్ హాజరైన ప్రతినిధులకు వివరించామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి అమలు చేస్తున్న సంక్షేమం పట్ల ప్రతినిధులు సంతోషాన్ని వ్యక్తం చేశారని వెల్లడించారు. దేశానికే మోడల్ గా నిలవబోతున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా ప్రతినిధులను కోరినట్లు చెప్పారు. అదేవిధంగా లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ



అగ్రనేత రాహుల్ గాంధీ తీసుకున్న గ్లోబల్ జస్టిస్ నిర్ణయాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని ఈ సమ్మిట్ కు హాజరైన ప్రతినిధులు స్వాగతించి, అభినందించారని వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్ పెహల్గామ్ లో ఉగ్రవాదులు జరిపిన కాల్పులకు నిరసనగా, బాధితులకు సంఘీభావంగా కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించాలని ఏఐసీసీ ఇచ్చిన పిలుపుమేరకు హైదరాబాదులో పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నిర్వహించే కొవ్వొత్తుల ర్యాలీలో స్వచ్ఛందంగా పాల్గొంటామని భారత్ సమ్మిట్ కు హాజరైన ప్రతినిధులు తెలిపారని ఈ సందర్భంగా చెప్పారు. టెర్రరిజానికి వ్యతిరేకంగా దేశం కోసం అందరం ఒక్కటై నిలబడదామని పిలుపునిచ్చారు. శాంతి, అహింసా మార్గంలో గ్లోబల్ జస్టిస్ కోసం కాంగ్రెస్ తో కలిసి రావాలని కోరారు.

## కాలేశ్వరం అవినీతిపై కేంద్రానికి ఫిర్యాదు

### బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్రానికి ఫిర్యాదు చేశామని బిజెపి ఎమ్మెల్యే పాల్గొయ్య హరీష్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బిజెపి ఆరోపణలు నిజమని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఎన్డీఎస్ఏ నివేదిక స్పష్టం చేసింది. ఈ ప్రాజెక్టు కల్వకుంట్ల కుటుంబం ఖజానా నింపేందుకే.. కానీ తెలంగాణ ప్రజలకు ఉపయోగపడేందుకు కాదని మేం మొదటి నుంచీ చెప్తున్న మాటలు ఇప్పుడు నిజమని తేలింది. ఈ ప్రాజెక్టుల్లో జరుగుతున్న అవకతవకలు, అవినీతి, అక్రమాలపై కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశాం. దాని ఫలితంగా నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ విచారణ జరిపి, ఈ ప్రాజెక్టులోని లోపాలను ఎత్తిచూపింది.

కేసీఆర్ కుటుంబం అవినీతిపై ఎన్నికల ప్రచారంలో పెద్దఎత్తున ఆరోపణలు గుప్పించిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మిన్నకుండిపోయింది. అవినీతికి పాల్పడిన గత ప్రభుత్వ పెద్దలను అరెస్టు చేయడంలో తాత్సారం చేస్తూ, కమిటీలు, కమిషన్ల నియామకం అంటూ నామమాత్ర చర్యలతో సరిపెట్టుకుంటోంది. లక్ష కోట్ల రూపాయలతో కట్టిన ఈ ప్రాజెక్టు ఎందుకూ పనికి రాకుండా పోయింది. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టుల్లో అక్రమాలకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలి. ఇంత పెద్ద కుంభకోణంలో పాత్రధారులు, సూత్రధారులు ఎవరో బయటపడి, కొల్లగొట్టిన అవినీతి సొమ్మును కక్కించాలంటే రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ దర్యాప్తు కోరాలి. లేకుంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే అని ఒప్పుకోవాలన్నారు.

# పత్తి కొనుగోళ్ల అవకతవకలపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి తుమ్మల



● విజిలెన్స్ విచారణను త్వరగా పూర్తిచేయాలని మంత్రి ఆదేశాలు ● మార్కెట్లలో జరిగే ఎలాంటి అక్రమాలను ప్రభుత్వం ఉపేక్షించదు ● మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ● 162 మార్కెట్ కమిటీలకు నూతన కార్యవర్గాలు ● సంవత్సరంన్నర లోపే 2,268 మంది నామినేటెడ్ పోస్టులను నియామకం చేశాం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పత్తి కొనుగోళ్లలో అవకతవకలపై మంత్రి తుమ్మల అసహనం రాష్ట్రంలో పత్తి కొనుగోళ్ల సందర్భంగా చోటుచేసుకున్న అవకతవకలపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పలు పత్రికలలో ప్రచురితమైన కథనాలపై స్పందించిన మంత్రి , సంబంధిత అధికారులకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ అవకతవకలపై వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులను పిలిపించి, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ మార్కెట్లలో విజిలెన్స్ విచారణ చేపడుతున్నారని మంత్రి గారు తెలిపారు. విజిలెన్స్ ఇచ్చే విచారణ నివేదిక ఆధారంగా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రిగారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, విజిలెన్స్ విచారణను వేగంగా పూర్తి చేసి, రిపోర్టును సమర్పించేవిధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ కార్యదర్శికి, మార్కెటింగ్ డైరెక్టర్ కి ఆదేశాలిచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలోని ప్రతి మార్కెటింగ్ సెక్రటరీ, జిల్లా మార్కెటింగ్ అధికారుల నుండి వివరణ తెప్పించుకోవాలని మార్కెటింగ్ డైరెక్టర్ కి మంత్రి ఆదేశించారు. మార్కెట్లలో జరిగే ఎలాంటి అక్రమాలను ప్రభుత్వం ఉపేక్షించదని, రైతులకు నష్టం కలిగే విధంగా ఎవరూ నడుచుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

162 మార్కెట్ కమిటీలకు నూతన కార్యవర్గం

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 197 మార్కెట్ కమిటీల్లో ఇప్పటివరకు 162 కమిటీలకు నూతన పాలకవర్గాలను నియమించడం జరిగిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

సంవత్సరంలోనే 2,268 నామినేట్ పోస్టులను భర్తీ చేశామని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అతి తక్కువ సమయంలో ఈ స్థాయిలో మార్కెట్ కమిటీలను ఏర్పాటు చేసినది ఇదే తొలిసారని మంత్రి తెలిపారు. మార్కెట్లలో జరిగే అవకతవకలకు అడ్డుకట్ట పడేవిధంగా, రైతులకు గరిష్ట మద్ధతు ధర వచ్చే విధంగా మరియు రైతులకు కావాల్సిన కనీస వసతులు కల్పించే దిశగా ఈ పాలకవర్గాలు పనిచేయాలని మంత్రిగారు సూచించారు.

గత ప్రభుత్వ హయాంలో మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలు లేని పరిస్థితుల వలన రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, వేగంగా కమిటీలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు.

మిగిలిన మార్కెట్ కమిటీలకు కూడా త్వరలోనే పాలకవర్గాలు నియమించబడతాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, మిగతా మార్కెట్ కమిటీలతో పాటు ఇతర నామినేటెడ్ పోస్టులను త్వరలోనే భర్తీ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

## బీసీ ఉద్యమానికి అనూహ్య స్పందన

● మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన బీసీ ఉద్యమం ● బీసీలను జాగృతం చేసేందుకు గ్రామాల్లోకి మాస్ ● ప్రజల నుండి కులాలకతీతంగా మద్దతు ● భవిష్యత్తులో బీసీ ఉద్యమం మరింత బలోపేతం అయ్యే అవకాశం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ ఉద్యమం బలోపేతి చేసేందుకు మన ఆలోచన సాధన సమితి ప్రజల్లోకి వెళ్తుంది. మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమం ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పలు గ్రామాల్లో పర్యటించి బీసీ ఉద్యమ అవశ్యకత గురించి వివరిస్తున్నారు. ఈ సందర్భంగా మోత్కూర్ జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్లో సమావేశం నిర్వహించగా ప్రజల నుండి అమూల్యమైన స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మన ఆలోచన సాధన సమితి ప్రతినిధులు బుర్ర శ్రీనివాస్, రఘు అర్థం రావు, ఎడ్ల శ్రీనివాస్ గౌడ్, చిమ్మయ్య గౌడ్ తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమ ఆవశ్యకతపై వివరించగా ప్రజలు సానుకూలంగా స్పందించి భవిష్యత్తులో బీసీల రాజ్యాధికారం కోసం మన ఆలోచన సాధన సమితితో కలిసి పని చేస్తామని స్పష్టం చేశారు. శాలిగౌరారం మండల పరిధిలోని రామగిరి లో బూతు వారిగా పర్యటించారు. మిమ్మల్ని కృష్ణమూర్తి, చక్రపాణి జీవన్ చారి, వేణు గౌడ్, రఘు వీరయ్య, పుట్కూర్ సత్యనారాయణ గౌడ్, పరమేష్, నరసింహ యాదగిరి గౌడ్ అడ్డంగూర్ లో కూరాకుల యాదగిరి జి లంచయ్య తదితరులు మన ఆలోచన సాధన సమితి బీసీ ఉద్యమ నేపథ్యం గురించి వివరించారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు కేసిఆర్ కుటుంబానికి
# కాసులు కురిపించింది

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అత్యంత అవినీతి మూట కట్టుకున్న కాళేశ్వరం ప్రాజెక్టుతో ప్రజలకు ఒరిగిందేమీ లేదని కెసిఆర్ కుటుంబానికి కాసులు కురిపించిందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాచం వెంకటేశ్వర్లు ఆరోపించారు. డా. కాసం వెంకటేశ్వర్లు, బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విడుదల చేసిన పత్రికా ప్రకటన విడుదల చేశారు. కాళేశ్వరం కేసీఆర్ కలల ప్రాజెక్టు ఎందుకయ్యిందో ఇప్పుడు అర్థమైంది. లక్ష కోట్లు పెట్టి నిర్మించిన ఈ ప్రాజెక్టుతో రాష్ట్రానికి, రాష్ట్ర రైతాంగానికి ఏమాత్రం ప్రయోజనం చేకూరిందో ఏమో కానీ, కేసీఆర్ కుటుంబానికి కమీషన్ల రూపంలో వేల కోట్ల రూపాయలే ముట్టాయి. అందుకే కాళేశ్వరం కేసీఆర్ కలల ప్రాజెక్టుగా మారింది. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఎన్డీఎస్ఏ నివేదిక ఈ ప్రాజెక్టు ఒక లోపాల పుట్ట అని పేర్కొనడం ఇందులో చోటుచేసుకున్న పెద్దఎత్తున అవినీతిని రూఢీ చేస్తోంది. మేడిగడ్డ ఏడో బ్లాకు కుంగిపోవడం చిన్న ప్రమాదంగా బీఆర్ఎస్ నేతలు చెప్తున్నారు, కానీ ఇది చిన్న ప్రమాదం కాదు, అతిపెద్ద కుంభకోణం. మేడిగడ్డ మాత్రమే కాదు, సుదిళ్ల, అన్నారం సహా ఈ ప్రాజెక్టు కింద కట్టిన బ్యారేజీలు, కాలువలు అన్నింటా అవినీతి పెద్దఎత్తున చోటుచేసుకుంది. అత్యధిక వడ్డీలకు రుణాలు తెచ్చి మరీ కట్టిన ఈ ప్రాజెక్టు మనకు మాత్రమే కాదు, భవిష్యత్ తరాలకు సైతం పెను భారమవుతుంది. ప్రజాధనాన్ని దుర్వినియోగానికి బాధ్యులను వెంటనే శిక్షించాలి. ఆ దిశగా రేవంత్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు.

## పాకిస్థానీల కోసం ఆరా తీస్తున్న
# హైదరాబాద్ స్పెషల్ బ్రాంచ్ అధికారులు

● హైదరాబాద్ స్పెషల్ బ్రాంచ్లో 208 మంది పాక్ పౌరుల నమోదు ● వీరిలో 156 మందికి దీర్ఘకాలిక వీసాలు ● గడువులోగా దేశం విడిచి వెళ్లాలని పాకిస్థానీలకు ఆదేశాలు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పహల్గామ్ ఉగ్రదాడి ఉదంతం తర్వాత దేశంలో నివసిస్తున్న పాకిస్థానీ పౌరుల వీసాలను రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. నిర్దేశిత గడువులోగా పాకిస్థానీయులందరూ దేశం విడిచి వెళ్లాలని కేంద్రం స్పష్టం చేసిన నేపథ్యంలో, నగర పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ముఖ్యంగా, హైదరాబాద్ నగర పోలీసు కమిషనరేట్ పరిధిలోని స్పెషల్ బ్రాంచ్ లో నమోదైన పాకిస్థానీ పౌరుల వివరాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. సాధారణంగా విదేశీయులు శంషాబాద్లోని ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ (ఎఫ్ఆర్ఆర్ఓ)లో నమోదు చేసుకోవాల్సి ఉండగా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ జాతీయులు మాత్రం నగర పోలీసు కమిషనరేట్ పరిధిలోని పాతబస్తీ పురానీ హవేలీలో ఉన్న ప్రత్యేక విభాగంలో రిజిస్టర్ చేసుకోవాలి. ఈ విభాగం వద్ద లభించిన సమాచారం ప్రకారం, ప్రస్తుతం నగరంలో మొత్తం 208 మంది పాకిస్థానీ పౌరులు అధికారికంగా నమోదై ఉన్నారు. వీరిలో 156 మంది లాంగ్ టర్మ్ వీసా (ఎల్టీవీ) కలిగినవారే. సాధారణంగా ఇక్కడి వారిని వివాహం చేసుకున్న వారికి, వారి రక్త సంబంధీకులకు ఈ రకం వీసాలను జారీ చేస్తారు. మరో 13 మంది స్వల్పకాలిక (షార్ట్ టర్మ్) వీసాలు కలిగి ఉండగా, మిగిలిన వారు వైద్య చికిత్సల నిమిత్తం మెడికల్ వీసాలపై నగరంలో ఉంటున్నారని అధికారులు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో, ఈ 208 మంది ప్రస్తుత నివాసాలు, ఇతర వివరాలను ఎస్బీ అధికారులు మరోసారి ధ్రువీకరించుకుంటున్నారు. ఇప్పటికే పాక్ రాయబార కార్యాలయం నుంచి వీరికి తక్షణం భారత్ విడిచి వెళ్లాల్సిందిగా సమాచారం అందినట్లు తెలిసింది. కేంద్రం విధించిన గడువు ముగిశాక, ఎంతమంది దేశం విడిచి వెళ్లారనే వివరాలను ఇమ్మిగ్రేషన్ విభాగం నుంచి పోలీసులు సేకరిస్తారు. గడువు తర్వాత కూడా ఎవరైనా ఇక్కడే ఉండిపోయినట్లు తేలితే, వారిని గుర్తించి బలవంతంగా తిప్పి పంపే ఏర్పాట్లు చేస్తామని ఓ ఉన్నతాధికారి వివరించారు. నగరంలో ఉన్న పాకిస్థానీల్లో ప్రస్తుతం సార్క్ వీసా కలిగిన వారు ఎవరూ లేరని కూడా స్పష్టమైంది.

## పాకిస్తానీలు వెంటనే దేశం వదిలి వెళ్లిపోవాలి

● 48 గంటల్లో దేశం వదిలి వెళ్ళిపోవాలి ● మెడికల్ వీసాలపై వచ్చిన వారు 27 వరకు మాత్రమే ఉండాలి ● ఆ తర్వాత దేశంలో ఉండడానికి అర్హత లేదు ● ఏప్రిల్ 29 వరకే గడువు ఉంది ● లాంగ్ టర్మ్ వీసాలు ఉన్నా నిబంధనలు నిబంధనలు వర్తించవు ● తెలంగాణ డీజీపీ ఆదేశాలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాకిస్తానీల వీసాలను రద్దు చేసింది. సాధారణ వీసాలు ఉన్న వారు ఏప్రిల్ 27వ తేదీ లోగా ఇండియా వదలి వెళ్లిపోవాలని ఆదేశించింది. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్తాన్ను అన్ని రకాలుగా దెబ్బ కొట్టడానికి సిద్ధమైంది. ఇందులో భాగంగా పాకిస్తానీల వీసాలను రద్దు చేసింది. 48 గంటల్లో పాకిస్తానీలు దేశం వదలి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఇక, తెలంగాణ పోలీసులు శాఖ కూడా వీసాల రద్దు నేపథ్యంలో రాష్ట్రంలో ఉంటున్న పాకిస్తానీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో తెలంగాణలో ఉన్న పాకిస్తానీలు వెంటనే తమ దేశానికి వెళ్లిపోవాలి. పాకిస్తానీల వీసాలు 27 తర్వాత పనిచేయవు. మెడికల్ వీసాల మీద ఉన్నవారికి ఏప్రిల్ 29 వరకు మాత్రమే గడువు ఉంది. లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన వారికి ఈ నిబంధన వర్తించదు. పాకిస్తానీలు తమ దేశానికి అటారి బార్డర్ నుంచి వెళ్లొచ్చు. ఈనెల 30 వరకు అటారి బార్డర్ తెరుచుకుని ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పాకిస్తానీలు తమ దేశానికి వెళ్లిపోవాల్సిందే. ఒకవేళ అక్రమంగా తెలంగాణలో ఉంటే న్యాయపరంగా చర్యలు తీసుకుంటాము అని స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా బీసీని నియమించాలి

● 20 28 లో బీసీలకు దామాషా ప్రకారం ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలి ● పార్టీ అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించాలి ● 25 ఏళ్ల బిఆర్ఎస్ పండుగలో పీసీ డిక్లరేషన్ ప్రకటించాలి ● గత రెండు ప్రభుత్వాల్లో బీసీలకు బడ్జెట్ తక్కువ కేటాయించినందుకు క్షమాపణ చెప్పాలి ● టిఆర్ఎస్ పార్టీకి అండగా నిలబడ్డది బీసీలే ● కుండా లక్ష్మణ్ బాపూజీ నుండి మొదలు జయశంకర్ సార్ వరకు అండగా నిలిచారు ● ఉద్యమ ప్రస్థానంలో శ్రీకాంతాచారి, పోలీస్ కిష్టయ్య, సిరిపురం యాదయ్య లాంటి బీసీలే బలిదానం ● బీసీలకు టిఆర్ఎస్ అనుకూలంగా లేకపోతే బీసీల వ్యతిరేక పార్టీగా ప్రకటిస్తాం ● బిసి సంక్షేమ సంఘం జాతీయ ● అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరిక

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: టి ఆర్ ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులుగా బీసీకి అవకాశం కల్పిస్తూ ఈనెల 27 న జరిగే వరంగల్ సభలో ప్రకటించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ వేదికగా ఆ పార్టీ అధ్యక్షులు కెసిఆర్ కు బహిరంగ లేఖ విడుదల చేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 2001 సంలో టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిన తర్వాత హైదరాబాద్ రాజధానిలో నగరం నడిబొడ్డున బిసి నేత అయినటువంటి స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజి తన సొంత ఇంటిని జలదృశ్యంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మీఅదే విధంగా తెలంగాణ భావజాలాన్ని, తెలంగాణ వాదాన్ని విశ్వవ్యాప్తం చేసి టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావంలో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించి కెసిఆర్ కు రాజకీయ గురువుగా ఉన్నటువంటి ప్రొఫెసర్ జయశంకర్ బీసీ నేతనే అని గుర్తించాలి. అలాగే హైదరాబాదులో అత్యంత శక్తివంత రాజకీయ నాయకుడిగా ఉన్న టైగర్ ఆలె నరేంద్ర కూడా రాజకీయంగా మీకు తోడ్పాటు అందించిన విషయాన్ని ఇక్కడ గుర్తు చేస్తున్నాము. ఇదే సందర్భంలో తెలంగాణ ఉద్యమానికి ఆహుతులైనటువంటి కాసోజు శ్రీకాంత్ చారి, కానిస్టేబుల్ కృష్ణయ్య, సిరిపురం యాదయ్య నుండి మొదలుకుంటే తెలంగాణ రాష్ట్రంలో 1200 మంది బలిదానం చేస్తే 1100 మంది బడుగు వర్గాల బిడ్డలేననే విషయాన్ని ఇక్కడ మీకు స్పష్టంగా తెలియజేసినట్లు ప్రకటించారు. ఇంతే కాకుండా తెలంగాణ ఉద్యమానికి కేంద్ర బిందువులైనటువంటి సకలజనుల సమ్మె నడిపింది బీసీలే. అలాగే విద్యార్థి జేఏసీలకు నాయకత్వం వహించిన వాళ్లు అంతా బీసీ బిడ్డలే. తెలంగాణ ఉద్యమానికి జీవం పోసిన ఆట-పాట, బతుకమ్మ, బోనాలతో పాటు, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై కవులు, కళాకారులు అంత కలిసి ఉద్యమానికి ఊపిరి పోసిన వాళ్లంతా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సమాజమే అని స్పష్టం చేశారు. చివరికి మీ పార్టీ సభ్యత్వం 60 లక్షలు అయితే, అందులో 58 లక్షల మంది బడుగు వర్గాలనే విషయం మీకు తెలియనిది కాదు. జెండాలు మోసి, జిందాబాదులు కొట్టి, పార్టీకి పూర్తిగా వెన్నుదన్నుగా నిలుస్తున్న బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం, దామాషా పద్ధతిన కల్పించాల్సిన అవసరం మీ పైన ఉందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీకి, దీనికి సారథ్యం వహిస్తున్న మీకు ఈ క్రింది డిమాండ్లను మీ ముందు పెడుతున్నాము. ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే సభలో మీరు స్పష్టంగా బీసీల డిమాండ్లపై బహిరంగంగా ప్రకటించి, బీసీలకు రాజకీయంగా అండగా నిలబడాలని కోరారు. టిఆర్ఎస్ పార్టీ పుట్టుక నుండి నేటి వరకు పార్టీ పగ్గాలు, అధ్యక్షత పదవి, అలాగే సిఎం పీఠాన్ని మీ సామాజిక వర్గానికి తప్ప ఇతరులకు ఇవ్వలేదు. కావున ఈసారి జరిగే సంస్థాగత ఎన్నికల్లో బీసీలకు పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకొస్తే బీసీనే ముఖ్యమంత్రి చేస్తాము అని (దళిత ముఖ్యమంత్రిలా



కాకుండా) జరిగే సభలో స్పష్టంగా ప్రకటించాలనీ, పార్టీ పదవులు, నియోజకవర్గాల ఇన్చార్జిలలో, అలాగే వచ్చే 2028 అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం టికెట్లు కేటాయించాలి. గత మీ 10 ఏళ్ల పరిపాలనలో బీసీ రిజర్వేషన్లు తగ్గింపు, బీసీలను బర్తరఫ్ చేస్తూ అవమానించడం బీసీలకు బడ్జెట్ లో, అన్ని రంగాల్లో చేసిన అన్యాయంపై బీసీలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. బీసీల రాజకీయ విధానాన్ని రేపు జరిగే బహిరంగ సభలో స్పష్టంగా ప్రకటించాలి, లేదంటే బిసీల వ్యతిరేక పార్టీగా బిఆర్ఎస్ వ్యతిరేక పార్టీగా ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కుర్మా, గౌడ జన హక్కుల పోరాట కమిటీ అధ్యక్షులు ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్, కల్లుగీత సంఘాల కన్వీనర్ ఆయిలీ వెంకన్న గౌడ్, బీసీ సమాఖ్య అధ్యక్షులు దుర్గయ్య, నాగేష్ , బుర్ర సోమేశ్వర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## సాగర్‌ను సందర్శించిన కేఆర్ఎంబీ చైర్మన్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రపంచ పర్యాటక కేంద్రమైన నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ను గురువారం కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు(కేఆర్ఎంబీ) చైర్మన్ అతుల్ జైన్ సతీసమేతంగా సందర్శించారు. సాగర్ను సందర్శించిన కేఆర్ఎంబీ చైర్మన్ బుద్ధుడి పాదాల వద్ద అంజలిఘటిస్తున్న కేఆర్ఎంబీ చైర్మన్ అతుల్ జైన్. ప్రపంచ పర్యాటక కేంద్రమైన నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ను గురువారం కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు(కేఆర్ఎంబీ) చైర్మన్ అతుల్ జైన్ సతీసమేతంగా సందర్శించారు. ఉదయం విజయవిహార్ అతిథి గృహానికి చేరుకున్న ఆయనకు నీటిపారుదల శాఖ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం హిల్కాలనీలోని బుద్ధవనం ప్రాజెక్టును సందర్శించారు. అక్కడ బుద్ధుడి పాదాల వద్ద పుష్పాంజలి ఘటించారు. ఈవో శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు బుద్ధవనం విశేషాలను వివరించారు. పర్యాటకశాఖ లాంచీలో జలాశయంలోని నాగార్జునకొండకు చేరుకుని మ్యూజియం, సింహాళీయం, బౌద్ధమత స్తూపాలను, నమూనాలను తిలకించారు. ఆ తర్వాత సాగర్ ప్రధాన డ్యాం, ప్రధాన జలవిద్యుత్ కేంద్రాన్ని తిలకించారు. వారి వెంట సాగర్ ప్రాజెక్టు ఇన్చార్జి ఎస్ఈ మల్లిఖార్జున్రావు ఉన్నారు.

సూర్య
సంపాదకీయం
editpage@suryaa.com
హైదరాబాద్
శనివారం
26 ఏప్రియల్ 2025


# పతనం దిశగా పాకిస్తాన్?

పాకిస్తాన్ దేశంగా ఏర్పడినప్పటి నుండి అవకాశం ఉన్నప్పుడల్లా భారత్ పై కయ్యానికి కాలు దువ్వుతూనే ఉంది. ఇప్పుడు తాజాగా పహల్గాం దాడి కూడా భారత్ పట్ల ఉన్న ద్వేషాన్ని ప్రదర్శించే చర్య. ముఖ్యంగా మతం అడిగి కనుక్కుని మరి ముస్లిమేతరులను కాల్చి చంపడం ఊహించలేని విషయం. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి భారతదేశంలో మత సామరస్యత కొన్ని సందర్భాలను మినహాయిస్తే నెలకొని ఉందనే చెప్పుకోవాలి. భారత్ వ్యూహాత్మకంగా పాకిస్తాన్ హింసాత్మక చర్యలకు బదులు చెప్పిందే తప్ప సామాన్య పౌరులపై దాష్టిక చర్యలకు ఎప్పుడూ పూనుకోలేదు.ఎప్పుడైనా సరిహద్దుల్లో ఉద్రిక్తతలు ఏర్పడినప్పుడు జరిగే కాల్పులు వేరు, కానీ కావాలని భారత్ మీద పగతో అమాయకుల ప్రాణాలను తీయడం వేరు. దీనికి భారత్ తగ్గట్టుగానే స్పందిస్తూ ఉంది. ఓ పక్క సింధు జలాలు ఆపెయ్యడం లాంటివి చేస్తూనే ,ఈ దాడికి కారకులైన ఇద్దరు లష్కరే తోయిబా ఉగ్రవాదుల ఇళ్ళను కూడా కూల్చివేసింది. ఇంతటితో ఆగని పాకిస్తాన్ మళ్ళి ఎల్ ఓ సి పాకిస్తాన్ బోర్డర్ దగ్గర ఫైరింగ్ కూడా పాకిస్తాన్ లో ఉన్న ఉద్రిక్త వాతావరణాన్ని స్పష్టం చేస్తుంది.

పాకిస్తాన్ పై భారత్ ప్రతిచర్యలు వ్యూహాత్మకమైనవే, ఈ సారి మాత్రం భారత్ పాకిస్తాన్ కి గట్టి బదులే ఇచ్చేలా కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో భారత్ ప్రతిచర్యలను తిప్పి కొట్టగల పరిస్థితులను పక్కన పెడితే,కనీసం మముక్కు దేశంగా మనగలిగే శక్తి అయినా పాకిస్తాన్ కి ఇప్పుడు ఉందా అంటే సందేహమే.

పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ చాలా అస్థిరంగా ఉంది. విదేశీ అప్పులు, నిరుద్యోగం మరియు విపరీతమైన ద్రవ్యోల్బణం ఉన్న పరిస్థితులు ఆర్థిక విధానాలను ప్రభావితం చేశాయి. కొన్ని ప్రత్యేకంగా వివాదాస్పద నిధుల వినియోగాలు కూడా ఈ సంక్షోభాన్ని మరింత తీవ్రం చేశాయి. ఆర్థిక వృద్ధి దరఖాస్తులు నిర్లక్ష్యం అవుతుండడం, ప్రభుత్వ ఖజానా ఖాళీ అవడం, దేశీయ, విదేశీ పెట్టుబడుల లోపం, విపరీతమైన ద్రవ్యోల్బణం ఇవి పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రధాన సమస్యలు. పాకిస్తాన్ ఇప్పటికీ భారీ విదేశీ అప్పులతో బాధపడుతోంది. ఈ అప్పులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. నిరుద్యోగం కూడా పాకిస్తాన్కు పెద్ద సవాళ్లుగా ఉంది. ప్రతి సంవత్సరం, కొత్తగా రాబోయే ఉద్యోగుల సంఖ్య పెరుగుతుంది. కానీ, ఉద్యోగ అవకాశాలు చాలా తక్కువగా ఉంటున్నాయి , అలాగే యువతకు సరైన విద్య, ఉపాధి లేకపోవడం వారి సామర్థ్యాన్ని ఆందోళనకు గురి చేస్తోంది.

ఇటీవల పాకిస్తాన్లో పెట్టుబడుల రేటు తగ్గడం, వాణిజ్య పరిమితులు, ప్రపంచవ్యాప్తంగా వ్యాపారాలు మందగించడంతో ఆర్థిక రంగంలో కొత్త మార్గాలు రావడం చాలా కష్టం అయింది. విదేశీ పెట్టుబడులు నిరాశాజనకంగా మారాయి, పాకిస్తాన్ లో ఆర్థిక మాంద్యం పెరిగింది.

పాకిస్తాన్ రూపాయి విలువ వరుసగా పడిపోతున్నది. భారత్ మరియు ఇతర దేశాలతో పోల్చితే, పాకిస్తాన్ రూపాయి విలువ పడి పోతూ ఉంది , దీని వల్ల దేశపు దిగుమతులు, ఎగుమతులు, ప్రజల జీవనస్థాయి మరింత ఇబ్బందికరంగా మారాయి.

పాకిస్తాన్కు ప్రపంచ స్థాయిలో తీవ్రమైన దౌత్యపరమైన సవాళ్లు ఎదుర్కొంటున్నది . భారతదేశం, అమెరికా, ఐక్యరాజ్య సమితి వంటి కీలక దేశాలతో పాకిస్తాన్ సంబంధాలు పెద్ద సమస్యగా మారాయి.

పాకిస్తాన్లో అధికారంలో ఉన్నప్పుడు కూడా సైన్యం ఎక్కువగా నిర్ణయాలను తీసుకునే పద్ధతి కొనసాగుతోంది. ఈ వ్యవస్థను 'ఆర్మీ స్టేట్' అని కూడా అభివర్ణించవచ్చు. రాజకీయ నాయకులు సైన్యం ఆధీనంలో ఉన్నప్పుడు, ప్రజల సంక్షోభాలు మరియు రాజకీయ అనిశ్చితి పెరుగుతున్నాయి.పాకిస్తాన్లో కొన్ని ముఖ్యమైన రాజకీయ సమస్యలు ఉన్నాయి. రాజకీయ నాయకులు తమ స్వార్థాలను తీసుకుంటూ పాలనలో భాగస్వామ్యం చేయడం, రాజకీయ వ్యవస్థను నిలబెట్టుకోవడంలో తీవ్ర సవాళ్లు ఎదుర్కొంటున్నారు. ప్రజలలో అవిశ్వాసం పెరిగింది, ఆందోళనలు, నిరసనలు కూడా ఎక్కువయ్యాయి.

భారతదేశంతో యుద్ధం అన్నదే పాకిస్తాన్కు ఒక స్వీయ వినాశక మార్గంగా మారుతుంది. ఇప్పటికే రాజకీయంగా, ఆర్థికంగా, మరియు దౌత్యంగా బలహీనమైన స్థితిలో ఉన్న ఈ దేశానికి ఒక పెద్ద స్థాయి యుద్ధం తీవ్ర మానవీయ, ఆర్థిక, సామాజిక సమస్యల దెబ్బతీస్తుంది. యుద్ధం కారణంగా పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోతుంది. ఇప్పటికే ఐ ఎం ఎఫ్ , వరల్డ్ బ్యాంక్ వంటి అంతర్జాతీయ ఆర్థిక సంస్థల వద్ద నుండి వేల కోట్ల డాలర్ల అప్పుల్లో ఉన్న పాకిస్తాన్కు మరిన్ని ఆర్థిక సహాయాలు లభించటం అసాధ్యంగా మారుతుంది. యుద్ధం వల్ల దేశీయ ఉత్పత్తి ఆగిపోతుంది, పారిశ్రామికవేత్తలు తమ వ్యాపారాలను మూసివేస్తారు. అంతేకాక, రూపాయి విలువ మరింతగా పడిపోతుంది. సరుకుల ధరలు ఆకాశాన్నంటుతాయి, ద్రవ్యోల్బణం నియంత్రణలేకుండా పెరుగుతుంది. ప్రజలు కనీస అవసరాలు కూడా తీరించలేని పరిస్థితికి చేరతారు.

యుద్ధానికి సంబంధించి ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యపై ప్రజల్లో చిచ్చుపడే అవకాశముంది. ఇప్పటికే రాజనీతి పాకిస్తాన్లో సైన్య ఆధీనంలో నడుస్తోంది. ఈ పరిస్థితుల్లో మిలిటరీ మరింత ఆధిపత్యాన్ని పొందే అవకాశం ఉంది. ప్రజలు రాజకీయ నాయకులపై విశ్వాసం కోల్పోతారు. నిరసనలు, ఆందోళనలు, ఉద్యమాలు ఎక్కువవుతాయి. దేశం మొత్తంగా ఒక గందరగోళమైన రాజకీయ భవిష్యత్తులోకి వెళ్లే ప్రమాదం ఉంది.

యుద్ధానికి సంబంధించి ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యపై ప్రజల్లో చిచ్చుపడే అవకాశముంది. ఇప్పటికే రాజనీతి పాకిస్తాన్లో సైన్య ఆధీనంలో నడుస్తోంది. ఈ పరిస్థితుల్లో మిలిటరీ మరింత ఆధిపత్యాన్ని పొందే అవకాశం ఉంది. ప్రజలు రాజకీయ నాయకులపై విశ్వాసం కోల్పోతారు. నిరసనలు, ఆందోళనలు, ఉద్యమాలు ఎక్కువవుతాయి. దేశం మొత్తంగా ఒక గందరగోళమైన రాజకీయ భవిష్యత్తులోకి వెళ్లే ప్రమాదం ఉంది.

యుద్ధం ప్రజల జీవితాలను ఛిద్రం చేస్తుంది. అనేక మంది పౌరులు ప్రాణాలు కోల్పోతారు, వేలాది మంది గాయపడతారు. గృహాలు ధ్వంసమవుతాయి, లక్షలాది మంది తాత్కాలిక శిబిరాలకు తరలించబడతారు. విద్యా వ్యవస్థ, ఆరోగ్య రంగం, రోజువారీ జీవితమంతా స్థంభిస్తుంది. దేశంలో పేదరికం మరింత పెరిగి, నిరుద్యోగం భయంకర స్థాయికి చేరుతుంది.

యుద్ధం వల్ల పాకిస్తాన్పై అంతర్జాతీయంగా నిందల వర్షం కురుస్తుంది. భారత్ అనేక అంతర్జాతీయ వేదికలపై పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని ఆరోపిస్తూ ఇప్పటికే పెద్ద చర్చలు మొదలుపెట్టింది. పాకిస్తాన్పై అనేక దేశాలు ఆంక్షలు విధించవచ్చు. పాకిస్తాన్ మిత్ర దేశాలు కూడా నెమ్మదిగా దూరమవుతాయి. ముఖ్యంగా అమెరికా వంటి దేశాల మద్దతు కోల్పోవటం, చైనా కూడా నిరాశకు గురి చేస్తే పాకిస్తాన్ పూర్తిగా ఒంటరిగా మిగిలిపోతుంది.

యుద్ధం వల్ల ఏర్పడే మానవతా సంక్షోభం అనిర్వచనీయమైనదిగా మారుతుంది. సరిహద్దు ప్రాంతాల ప్రజలు వేల సంఖ్యలో పునరావాస కేంద్రాలకు తరలించబడతారు. తినడానికి తిండి, తాగడానికి నీరు కూడా అందనంత తీవ్ర పరిస్థితులు ఏర్పడతాయి. మహిళలు, పిల్లలు అత్యంత కష్టాల్లో నలిగిపోతారు. యుద్ధానికి బాధ్యులు ఎవరు అన్నది ఎవరికీ అర్థం కానంత స్థితి ఏర్పడుతుంది. అంతర్జాతీయంగా బహిష్కరణలు, అంతర్గతంగా ప్రజా తిరుగుబాటులు అన్నీ కలిపి పాకిస్తాన్ను మరింత నాశన దిశగా నడిపిస్తాయి.

ఇటువంటి పరిస్థితుల్లో భారత్ తో రాజీకి రావాల్సిన పాకిస్తాన్ ఇంత దూకుడుగా ప్రవర్తిస్తుంటే అది పాకిస్తాన్ కే ఎక్కువ ముప్పును తెచ్చే ప్రమాదం ఉంది. భారత్ యుద్ధానికి దిగినా సమన్వయంతో నడిచే మోది నాయకత్వం వల్ల ఈ శత్రుత్వం భారత్ మీద దుష్ఫలితాలను చూపే అవకాశాలు తక్కువే. ఏదేమైనా పాకిస్తాన్ తన నాశనాన్ని తానే కొని తెచ్చుకుంటుంది అన్నది మాత్రం కాదనలేని సత్యం.

# స్పెర్మ్ రేసింగ్ -ఒక విప్లవం!

■ వినోదాత్మక, విజ్ఞానాత్మక పోటీగా రూపొందింన ఈ రేస్ ■ ఐదు దశాబ్దాలుగా, పురుషుల స్పెర్మ్ కౌంట్ గణనీయంగా తగ్గుదల ■ స్పెర్మ్ కౌంట్ను తగ్గిస్తున్న కెమికల్స్, ప్లాస్టిక్ లు ■ స్పెర్మ్ నాణ్యతపై ప్రభావం చూపుతున్న నిద్ర లోపం, మానసిక సమస్యలు ■ ఫార్ములా 1 రేసింగ్ లా స్పెర్మ్ కొరకు జరిగే రేస్



తేజస్వి
హైదరాబాద్

ఈ ఏప్రిల్ 25 న లాస్ ఏంజిల్స్ లో 'లైవ్ స్పెర్మ్ రేస్ 'తొలిసారిగా జరిగింది. ప్రస్తుత జీవన విధానం వల్ల పురుషులలో సంతానోత్పత్తి సమస్య రోజు రోజుకి పెరిగిపోతూ ఉంది. ఈ సమస్య పట్ల అవగాహన పెంచడానికి, ఆరోగ్యకరమైన జీవన విధానం ఏర్పరుచుకోవాల్సిన అవసరం గురించి తెలియజేయడానికి, ఒక వినోదాత్మక, విజ్ఞానాత్మక పోటీగా రూపొందిందే ఈ రేస్. గత ఐదు దశాబ్దాలుగా, పురుషుల స్పెర్మ్ కౌంట్లో గణనీయంగా తగ్గుదల కనిపిస్తోంది. అమెరికాలో పురుషుల స్పెర్మ్ కౌంట్ 50% తగ్గింది, ఇది గర్భధారణ సమస్యలలో సుమారు 30%కూ పైగా కారణం అవుతోంది. ఇది తీవ్రమైన ఆరోగ్య సంకేతం మాత్రమే కాకుండా, భవిష్యత్తు తరాలకు ముప్పుగా కూడా మారుతోంది.

అధిక ప్రాసెస్డ్ ఫుడ్, ప్లాస్టిక్ కంటైనర్లలో భోజనం, మరియు క్యాలోరీలతో నిండిన ఆహారాల వాడకం, ఫ్యాక్టరీల్లో విడుదలయ్యే కెమికల్స్, గృహోపకరణాల్లో వాడే ప్లాస్టిక్ లు స్పెర్మ్ కౌంట్ను తగ్గిస్తాయి. జీవితవిధానంలో పెరిగిన ఒత్తిడి, నిద్ర లోపం, మరియు మానసిక సమస్యలు కూడా స్పెర్మ్ నాణ్యతపై ప్రభావం చూపుతాయి.

'స్పెర్మ్ రేస్' అనే వినూత్న ఆలోచన ఎలా పుట్టింది?

ఈ వినూత్న ఆలోచనను తీసుకొచ్చిన వారు – ఎరిక్ జూ, నిక్ స్మాల్, షేన్ ఫాన్ మరియు గ్యారెట్ నికోనియెంకో. వీరిలో ఎరిక్ జూ మాట్లాడుతూ, గత సంవత్సరం హెల్త్ రంగానికి చెందినవారితో చర్చల్లో ఈ ఆలోచన మొదలైంది. "స్పెర్మ్ గురించి వారు మాట్లాడుతుండగా, నాకు ఇలా అనిపించింది – దీన్ని ఒక రేస్గా చేస్తే ఎలా ఉంటుంది?" అని జూ అన్నారు.

ఈ ఆలోచన వినోదాత్మకంగా అనిపించినా, శాస్త్రీయంగా గాఢమైన విషయాన్ని కలిగి ఉంది. స్పెర్మ్ ఒక "అగ్రిగేట్ బయోమార్క్ " అని చెప్పబడుతుంది %–% అంటే మీ ఆరోగ్య స్థితి స్పెర్మ్ వేగంతో సంబంధమై ఉంటుంది. మీ స్పెర్మ్ ఈదే వేగం, మీ నిద్ర, ఆహారం, జీవనశైలి అన్నిటి మధ్య సంబంధం ఉంది.

**స్పెర్మ్ రేస్ నిర్వహణ:** స్పెర్మ్ రేస్ అనే ఈ వినూత్న పోటీ శాస్త్రీయంగా నిర్వహించబడుతుంది. మొదటగా, పోటీలో పాల్గొననున్న ఇద్దరు వ్యక్తుల నుండి స్పెర్మ్ నమూనాలను సేకరిస్తారు. ఈ నమూనాలు ప్రాథమికంగా శుభ్రపరచబడతాయి, అలాగే స్పెర్మ్ కౌంట్ను సమతుల్యం చేయడానికి వాటిని డైల్యూట్ చేస్తారు. ఈ ప్రక్రియ ద్వారా అశుద్ధతలను తొలగించడంతో పాటు, స్పెర్మ్ నాణ్యతను పరిశీలించేందుకు అనువైన వాతావరణం ఏర్పడుతుంది.తర్వాత, శుద్ధి చేసిన స్పెర్మ్ను ప్రత్యేక ద్రావణంలో ఉంచుతారు. ఈ ద్రావణం "ఫ్లో యాక్టివ్ ఫ్లూయిడ్" గా పిలవబడుతుంది, ఇది స్పెర్మ్ తేలికగా ఈదేందుకు సహకరిస్తుంది. ద్రావణంలో హల్కా కరెంట్ను పంపించడం ద్వారా స్పెర్మ్ ముందుకు ఈదేలా ప్రేరేపించబడతాయి. దీని వల్ల స్పెర్మ్ యొక్క ప్రకృతిగత గమనాన్ని అనుకరించగలుగుతారు.ఇదే ప్రక్రియ పూర్తయ్యాక, స్పెర్మ్ గమనాన్ని మైక్రోస్కోపిక్ లెవెల్లో వీడియో ఫార్మాట్లో పరిక్షణ గదిలో కాప్చర్ చేస్తారు. స్పెర్మ్ ఎంత వేగంగా ఈదుతోంది, ఎంత దూరం ప్రయాణిస్తోంది అనే అంశాలను స్పష్టంగా పరిశీలించవచ్చు. ప్రతి నమూనాలో స్పెర్మ్ స్పీడ్, మోటిలిటీ (ఈదే సామర్థ్యం), మరియు దిశను ఆధారంగా "స్పీడ్ మ్యాప్" తయారవుతుంది.

ఎరిక్ జూ మాటల్లో చెప్పాలంటే – "ఇది స్పెర్మ్ కొరకు జరిగే ఫార్ములా 1 రేసింగ్ లాంటిదే." ఈ రూపకల్పన వినోదాత్మకంగా ఉన్నా, దాని వెనుక ఉన్న శాస్త్రీయ ప్రాముఖ్యత గంభీరమైనది. స్పెర్మ్ వేగం, ఆరోగ్య స్థితిని ప్రతిబింబించడంతో పాటు, గర్భధారణకు సంబంధించిన కీలక సమాచారాన్ని అందించగలదు.

ఈ వినూత్నమైన స్పెర్మ్ రేస్ ఈవెంట్ ఏప్రిల్ 25, 2025న లాస్ ఏంజెలెస్ సెంటర్ స్టూడియోస్ వేదికగా నిర్వహించబడింది. ఈ పోటీలో ప్రధానంగా ఇద్దరు యువకులు %–% యు ఎస్ సి కి చెందిన ట్రిస్టన్ మరియు యు సి ఎల్ ఎ కి చెందిన ఆశర్ %–% పాల్గొంటున్నారు. విజేతకు %వి%10,000 నగదు బహుమతి కూడా ఉంది . విజేతను స్పెర్మ్ స్పీడ్, మోటిలిటీ వంటి అంశాల ఆధారంగా నిర్ణయించారు.

ఈ ఈవెంట్ గంభీరమైన శాస్త్రీయ లక్ష్యంతో పాటు వినోదాత్మక అంశాన్ని కలగలిపినది. ముఖ్యంగా, ఇది ప్రజల్లో పురుషుల ఫెర్టిలిటీపై అవగాహన పెంచడానికి రూపొందించబడింది. ఫెర్టిలిటీ అనే అంశం చాలా సంవత్సరాలుగా "ట్యాబూ"గా పరిగణించబడుతున్నప్పటికీ, ఈవెంట్ ద్వారా అందులో ఉన్న అపోహలను తొలగించి, ఈ విషయం పై బహిరంగ చర్చలకు బాటలు వేయాలని నిర్వాహకుల ఉద్దేశం.

ఈ స్పెర్మ్ రేస్ కార్యక్రమం 18 సంవత్సరాలు పైబడినవారికి మాత్రమే పరిమితమైంది. టిక్కెట్లు ఇప్పటికే ఆన్లైన్లో అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించేందుకు పలు మీడియా సంస్థలు, ఆరోగ్య సంస్థలు ముందుకొస్తున్నాయి.ఈ పోటీని ఒక ప్రజా అవగాహన కార్యక్రమంగా చూసుకోవచ్చు %–% ఒక గంభీరమైన సమస్యను సరదాగా ప్రజల దృష్టికి తీసుకురావడం ద్వారా ఈ కార్యక్రమం ఒక వినూత్న ఉద్యమానికి నాంది పలుకుతోంది.

స్పెర్మ్ రేస్ అనే కాన్సెప్ట్ ప్రపంచానికి కొత్తే ఎందుకంటే ఇది పురుషుల ఫెర్టిలిటీ అనే అంశాన్ని చాలా వినూత్నంగా, ధైర్యంగా ప్రజల ముందు తీసుకువస్తోంది. చారిత్రాత్మకంగా చూస్తే, స్పెర్మ్ గురించి మాట్లాడడం సమాజంలో ఒక "ట్యాబూ"గా స్థిరపడిపోయింది. పురుషులు తమ ఫెర్టిలిటీ సమస్యల గురించి మాట్లాడటానికి ఇష్టపడరు, అంతేకాకుండా వారి సమస్యలను గుర్తించడానికి చాలామంది ఆసుపత్రులను సందర్శించడమే మానేస్తారు. ఇదే కారణంగా, ఈ సమస్య ఉన్న దంపతుల్లో సుమారు 40% పురుషులు ఎప్పుడూ పరీక్ష చేయించుకోరు. ఇక స్పెర్మ్ అనేది ఒక వ్యక్తి ఆరోగ్యానికి సూచికగా పనిచేస్తుందని తెలిసినప్పటికీ, దాన్ని ఎప్పుడూ సీరియస్గా తీసుకున్న దాఖలాలు లేవు. కానీ ఈ ఈవెంట్ ద్వారా ఆ దృష్టికోణం మారిపోతుంది. ఇది జ్ఞానాన్ని మాత్రమే కాదు, చర్చను కూడా కలిగించే ప్రయత్నం. "ఇది సరదాగా ఉంటుంది" అనే ఆవరణలో ఒక తీవ్రమైన ఆరోగ్య సమస్యపై ప్రజల దృష్టిని ఆకర్షించడం ఈ కాన్సెప్ట్ ప్రత్యేకత.

ఇంకొక ముఖ్యమైన అంశం ఏమిటంటే %–% ఈ ఈవెంట్ ఆరోగ్యాన్ని కేవలం శరీర పరంగా కాదు, జీవనశైలి పరంగా కూడా చూడాలని పాఠం చెబుతుంది. ఎరిక్ జూ చెప్పినట్లుగా, "మీ స్పెర్మ్ వేగంగా ఈదితే, మీరు బాగా నిద్రపోతున్నారని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటున్నారని, జీవనశైలిని మెరుగుపరుస్తున్నారని అర్థం." అంటే, ఈ పోటీ అనేది గెలుపు కోసం మాత్రమే కాదు %–% ఒక వ్యక్తి ఆరోగ్య స్థితిని అర్థం చేసుకోవడానికీ ఒక సూచీగా నిలుస్తోంది.

ఈ అంశం ప్రపంచానికి చాలా కొత్త విషయం ఎందుకంటే ఇంతకు ముందెప్పుడూ స్పెర్మ్ వంటి విషయాన్ని ప్రజల ముందు సరదాగా, విజ్ఞానపూరితంగా, సామాజిక ప్రయోజనంతో చర్చించలేదు. ఈ స్పెర్మ్ రేసింగ్ ను ఒక సాంస్కృతిక మార్పుగా చూడవచ్చు.

# తీవ్ర భద్రతా లోపాలే పహల్గామ్ విషాదానికి దారితీశాయా ?

■ "మినీ స్విట్జర్లాండ్" అని పిలువబడే అధిక జనసమ్మర్దం ■ ప్రశాంత వాతావరణం ఎంతో ఇష్టపడే పర్యాటక గమ్యస్థానం ■ కాల్పుల మోతతో భద్రతా లోపాలను బహిర్గతం ■ శిక్షణ పొందిన ఉగ్రవాదుల ప్రమేయాన్ని సూచించే దాడి ■ ఘటన లో ఉలిక్కిపడిన ప్రపంచం యావత్ దేశానికి సంఘీభావం,




డా. యం . సురేష్ బాబు
9989988912

పహల్గామ్ సమీపంలోని ప్రశాంతమైన వాతావరణం ఎంతో ఇష్టపడే పర్యాటక గమ్యస్థానం అయిన బైసరన్ లో ఊహించలేని హింసాత్మక ప్రదేశంగా రూపాంతరం చెందింది, కాశ్మీర్లో అత్యంత తరచుగా ప్రయాణించే ప్రయాణ మార్గాలలో ఒకటైన బైసరన్లో ఆందోళనకరమైన భద్రతా లోపాలను బహిర్గతం చేసింది. సెల్యులార్ ఇంటర్నెట్ కనెక్టివిటీ తక్కువగా ఉన్న మోటారు మార్గం ద్వారా మాత్రమే అందుబాటులో ఉన్న ఈ ప్రాంతంలో 26 మందికి పైగా ప్రాణాలు బలిగొన్న విధ్వంసకర ఉగ్రవాద దాడి జరిగింది మృతుల్లో ఇద్దరు విదేశీయులు ఒకరు కాశ్మీరీ. బైసరన్ ఇప్పుడు సాక్షి భూతంగా మారింది. కేవలం 8 నుంచి పది నిమిషాల మధ్య కొనసాగిన సుదీర్ఘ కాల్పులను ప్రత్యక్ష సాక్షులు, ప్రాణాలతో బయటపడ్డ వారు నివేదించారు. శిక్షణ పొందిన ఉగ్రవాదుల ప్రమేయాన్ని సూచించే దాడి. అటవీ ప్రాంతం, చేరుకోవడానికి కష్టతరమైన ప్రాంతం – భూభాగాన్ని ఎంచుకోవడం ఉద్దేశపూర్వకంగా జరిగింది, దాడి చేసిన వారికి సహజ రక్షణ అలాగే తప్పించుకునే మార్గాలు ఎక్కువగా ఉన్నాయని రక్షణ నిపుణులు గుర్తించారు. ఈ ప్రాంతం ట్రెక్కింగ్ చేసేవారు పర్యాటకులలో దీనికి ప్రజాదరణ ఉన్నప్పటికీ, ఈ ప్రాంతం పెళుసైన కమ్యూనికేషన్ మౌలిక సదుపాయాలు మోటారు వాహనాలు అందుబాటులో లేకపోవడం వందలాది మందిని దుర్బలంగా, అసురక్షితంగా మార్చాయి. ఈ దాడి బాధితుల కుటుంబాలను మాత్రమే కాకుండా మొత్తం లోయను కదిలించింది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జనాభా మార్పులకు ప్రతీకార చర్యగా అనుమానించబడిన ఈ దాడి, పహల్గామ్–బైసారన్ మార్గంలో జరిగింది – ఘటన జరిగిన ప్రదేశాన్ని "మినీ స్విట్జర్లాండ్" అని పిలువబడే అధిక జనసమ్మర్దం కలిగిన పర్యాటక ప్రదేశం. ఈ ప్రదేశం ఎంతో ప్రజాదరణ పొందినప్పటికీ, అలాగే విఐపీలు తరచూ సందర్శించే ప్రాంతం అయిన పహల్గామ్ నుండి బైసారన్ మధ్య దూరం కేవలం 5.5 కిలోమీటర్లు. ఈ మార్గంలో ఎక్కడా గస్తీ, చెక్పాయింట్లు బీఫ్ ఒక్క పోలీసు పికెట్ కూడా లేకపోవడంతో తీవ్రవాదులు తమ పని సులభతరంగా పూర్తి చేశారు. భద్రతా ఉనికి లేకపోవడం దిగ్భ్రాంతికరం గా ఉందని నివేదికలు సూచిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదు. దాడి చేసేవారు బాడీ కెమెరాలను ఉపయోగించడం. 30–40 నిమిషాల అత్యవసర ప్రతిస్పందన లేకపోవడం మన భద్రత లోపాన్ని ఎత్తి చూపుతుంది, సంసిద్ధతలో తీవ్రమైన లోపాలు బహిర్గతం చేస్తుంది.

ఇది కేవలం ఉగ్రవాద దాడి కాదు, అమాయకుల ప్రాణాలను బలిగొనడమే కాకుండా కాశ్మీర్ పర్యాటక ఆర్థిక వ్యవస్థ, పెళుసైన పునరుద్ధరణను కూడా తీవ్రంగా దెబ్బతీసింది. వ్యవస్థాగత వైఫల్యం అని చెప్పకనే చెబుతుంది. భారతదేశం అంతటా ప్రస్తుతం కాశ్మీర్ను సందర్శిస్తున్న వేలాది మంది దేశీయ పర్యాటకులలో భయాందోళనలు ప్రపంచమంతా వ్యాపించాయి. చాలామంది బుకింగ్లను రద్దు చేసుకోవడం, ఉన్నవారు పెట్టె బేడా సర్దుకొని తీసుకెళ్లడం ప్రారంభించారు, మరికొందరు స్థానిక నివాసితుల నుండి వచ్చిన సంఘీభావం, మద్దతుపై ఆధారపడి అక్కడే ఉండాలని ఎంచుకున్నారు. న్యూఢిల్లీకి చెందిన పర్యాటకుడు ప్రదీప్ కుమార్ చౌహాన్ విచారం వ్యక్తం చేస్తూ . "ఇది పర్యాటకులకు మంచిది కాదు, ఇది కాశ్మీర్కు మంచిది కాదు" అని ఆయన అన్నారు. పుణేకు చెందిన మరో సందర్శకురాలు దృష్టి సింగ్, భద్రతా యంత్రాంగం బలహీనంగా ఉన్నప్పటికీ, స్థానిక సమాజం చూపిన కరుణ ప్రత్యేకంగా నిలిచిందని వ్యాఖ్యానించారు. "కాశ్మీరీల అచంచలమైన మద్దతు మానవ స్ఫూర్తిని సజీవంగా ఉంచుతోంది" అని ఆమె అన్నారు. ఐక్యత, తీవ్రవాదానికి వ్యతిరేకంగా వ్యక్తపరిచే శక్తివంతమైన ప్రదర్శనలో, హత్యలకు నిరసనగా ఏప్రిల్ 23న కాశ్మీర్ లోయ బంద్ను పాటించింది. శ్రీనగర్లోని ఐకానిక్ లాల్ చౌక్లో విద్యాసంస్థలు, వాణిజ్య సంస్థలు ప్రభుత్వ కార్యాలయాలు కార్యకలాపాలను నిలిపివేసాయి మరియు ప్రతీకాత్మక నిరసనలు జరిగాయి. "అమాయక హత్యలను ఆపండి" "పర్యాటకులు కాశ్మీర్కు జీవనాధారం" వంటి సందేశాలను ప్లకార్డులు ప్రదర్శించారు, పౌరులు సాయంత్రం కొవ్వొత్తులు వెలిగించి బాధితులను గౌరవించారు. వాణిజ్య సంస్థలు, మత సంస్థలు, పౌర సమాజం ఏకగ్రీవంగా కలిసి వచ్చాయి. మిర్వైజ్ ఉమర్ ఫరూక్ నేతృత్వంలోని యునైటెడ్ అసోసియేషన్ ఆఫ్ స్కాలర్స్ తో పాటు, పరిశ్రమల సమాఖ్య కాశ్మీర్ ఈ చర్యను తీవ్రంగా ఖండించింది. "ఇది మా అతిథులపై జరిగిన దాడి మాత్రమే కాదు, కాశ్మీర్ యొక్క విలువలపై దాడి" అని కాశ్మీర్ పరిశ్రమల సమాఖ్య నాయకుడు షకీల్ కలందర్ అన్నారు. ఈ విషాద సంఘటన రద్దీగా ఉండే పర్యాటక ప్రాంతాల్లో భద్రతా యంత్రాంగాలను సమగ్రంగా అంచనా వేయవలసిన అత్యవసర అవసరాన్ని గుర్తించారు. మారుమూల ప్రాంతాలలో రియల్ టైం నిఘా, వేగవంతమైన ప్రతిస్పందన సామర్థ్యాలు, డిజిటల్ కనెక్టివిటీ లేకపోవడం ఒక స్పష్టమైన ప్రతికూల అంశంగా మిగిలిపోయింది. తక్షణమే ప్రభుత్వం నిఘా, కమ్యూనికేషన్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాలి అలాగే కాశ్మీర్ పర్యాటక ఆధారిత ఆర్థిక వ్యవస్థకు అవసరమైన భద్రతా భావాన్ని పునరుద్ధరించాలి.

# "శాస్త్ర యాత్రకు దారి చూపిన నక్షత్రం"

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మాజీ ఛైర్మన్, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణస్వామి కస్తూరి రంగన్ (84) శుక్రవారం బెంగళూరులోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఈ వార్త భారత శాస్త్రీయ సమాజంలో, అంతరిక్ష రంగంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఆయన మరణం కేవలం ఒక వ్యక్తి నిష్క్రమణ కాదు, ఒక యుగం ముగింపు. భారత అంతరిక్ష కార్యక్రమాలకు బలమైన పునాదులు వేసిన ఈ మేధావి జీవితం, విజయాలు, దేశ ప్రగతికి ఆయన అందించిన సేవలు తరతరాలకు స్ఫూర్తిదాయకం.

కస్తూరి రంగన్ 1940లో కేరళలోని ఎర్నాకులంలో జన్మించారు. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్లో మాస్టర్స్, అహ్మదాబాద్లోని ఫిజికల్ రీసెర్చ్ లాబొరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ పొందారు. విద్యాపరంగా ఉన్నత స్థాయికి చేరిన ఆయన, తన జీవితాన్ని శాస్త్రీయ పరిశోధనలకు, దేశ సేవకు అంకితం చేశారు. 1994 నుంచి 2003 వరకు ఇస్రో ఛైర్మన్గా తొమ్మిదేళ్ల పాటు సేవలందించిన ఆయన, భారత అంతరిక్ష రంగాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టారు. ఈ కాలంలో ఇస్రో అనేక కీలక మైలురాళ్లను అధిగమించింది. ఇందులో చంద్రయాన్కు పునాది వేయడం, పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పీఎస్ ఎల్ వీ), జియోసింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (జీఎస్ ఎల్ వీ) వంటి ప్రాజెక్టుల అభివృద్ధి ప్రముఖమైనవి. భాస్కర–1, భాస్కర–2,ఇన్ షాట్ ఉపగ్రహాల ప్రయోగాలు ఆయన నాయకత్వంలో విజయవంతమయ్యాయి, ఇవి భారత ఉపగ్రహ సాంకేతికతలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చాయి.

కస్తూరి రంగన్ నాయకత్వం కేవలం శాస్త్రీయ విజయాలకే పరిమితం కాదు. ఆయన దూరదృష్టి, విశ్వసనీయత ఇస్రోను అంతర్జాతీయంగా గౌరవనీయ సంస్థగా నిలబెట్టాయి. 1990–1994 మధ్య యూఆర్ఎసి డైరెక్టర్గా, 2003–2009 మధ్య రాజ్యసభ సభ్యుడిగా, జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్టీయూ) ఛాన్సలర్గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్గా, ప్రణాళికా సంఘం సభ్యుడిగా ఆయన అనేక పాత్రలు నిర్వహించారు. ఇవన్నీ ఆయన బహుముఖ ప్రతిభకు నిదర్శనం. మోదీ ప్రభుత్వం రూపొందించిన నూతన జాతీయ విద్యా విధానం (2020) ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా ఆయన చేసిన కృషి, భారత విద్యా వ్యవస్థలో సంస్కరణలకు దోహదపడింది. ఈ విధానం భవిష్యత్ తరాలకు బలమైన విద్యా రంగాన్ని అందించే లక్ష్యంతో రూపొందింది, ఇందులో ఆయన దార్శనిక నాయకత్వం కీలకమైంది.

ఆయన సాధించిన విజయాలు అనేక పురస్కారాల రూపంలో గుర్తింపు పొందాయి. 1982లో పద్మశ్రీ, 1992లో పద్మభూషణ్, 2000లో పద్మ విభూషణ్ అవార్డులు ఆయనకు లభించాయి. దేశంలోని 27 యూనివర్సిటీల నుంచి గౌరవ డాక్టరేట్లు అందుకున్న ఆయన, శాస్త్రీయ, విద్యా రంగాల్లో తనదైన ముద్ర వేశారు. అయితే, ఆయన జీవితంలో వివాదాలు కూడా లేకపోలేదు. ఇస్రో శాస్త్రవేత్త నంబీ నారాయణన్పై దేశద్రోహం ఆరోపణలు వచ్చిన సమయంలో ఆయన ఛైర్మన్గా ఉన్నారు. ఇది కొంత చర్చనీయాంశమైంది. అయినప్పటికీ, ఆయన సేవలు, దేశ ప్రగతికి చేసిన కృషి ఈ వివాదాలను మరుగున పరిచాయి.

కస్తూరి రంగన్ వ్యక్తిగత జీవితం కూడా సరళతకు, అంకితభావానికి ఆదర్శం. 1969లో లక్ష్మిని వివాహం చేసుకున్న ఆయనకు ఇద్దరు సంతానం. 1991లో ఆయన భార్య మరణించినప్పటికీ, కుటుంబ బాధ్యతలను, వృత్తిపరమైన లక్ష్యాలను సమన్వయం చేస్తూ ఆయన ముందుకు సాగారు. గత కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, రెండేళ్ల క్రితం శ్రీలంక పర్యటనలో గుండెపోటుకు గురయ్యారు. అయినా, ఆయన శాస్త్రీయ ఆలోచనలు, దేశం పట్ల నిబద్ధత చివరి శ్వాస వరకు కొనసాగాయి.

ఆయన మరణంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర శాస్త్ర వ్యవహారాల మంత్రి జితేంద్ర సింగ్ సహా అనేక మంది ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. మోదీ ఆయనను "దార్శనిక నాయకుడు"గా కొనియాడగా, ఇస్రో ఆయనను "భారత అంతరిక్ష కార్యక్రమాల ప్రధాన రూపశిల్పి"గా అభివర్ణించింది. ఈ నివాళులు ఆయన ఔన్నత్యాన్ని, దేశ



ప్రగతిలో ఆయన పోషించిన పాత్రను స్పష్టం చేస్తాయి.

కస్తూరి రంగన్ లేని లోటు భర్తీ చేయలేనిది. ఆయన జీవితం యువ శాస్త్రవేత్తలకు, విద్యార్థులకు స్ఫూర్తి. ఆయన విజయాలు భారత అంతరిక్ష రంగంలో చెరగని ముద్ర వేశాయి. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి ఈ దుఃఖాన్ని తట్టుకునే ధైర్యం లభించాలని కోరుకుందాం. డాక్టర్ కస్తూరి రంగన్కు భారత శాస్త్రీయ సమాజం శిరసు వంచి నీరాజనం అర్పిస్తుంది.

లిడాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.
9849328496.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# త్వరలో మార్కెట్‌లోకి ఒప్పో కె 13 5జి

న్యూఢిల్లీ :ఒప్పో ఇండియా ఇటీవల విడుదల చేసిన స్మార్ట్ ఫోన్, ఒప్పో కె 13 5జి ఈ విభాగంలో "ఓవి పెర్ఫార్మర్"గా అవతరించే ముద్ర వేసింది మరియు ఏప్రిల్ 25, 2025 నుండి ఒప్పో ఇ-స్టోర్ మరియు ఫ్లిప్ కార్ట్ మధ్యాహ్నం 12 గంటల నుండి అమ్మకానికి సిద్ధంగా ఉంది. క్లాస్-లీడింగ్ పవర్ ఎఫిషియెన్సీ మరియు ప్రీమియం యూజర్ అనుభవంతో ఓవర్ పవర్ పనితీరును అందించడానికి రూపొందించబడిన ఒప్పో కె 13 5జి ప్రారంభ కొనుగోలుదారులకు ఉత్తేజకరమైన పరిమిత-కాల ఆఫర్‌లతో కూడా వస్తుంది. 8జిబి ర128 జిబి వేరియంట్ ధర రూ 17,999 మరియు 8 జిబి256 జిబి వేరియంట్ ధర రూ 19,999. ఒప్పో కె 13 5జి ఏప్రిల్ 25 ఒప్పో ఇ-స్టోర్ మరియు ఫ్లిప్‌కార్ట్‌లో ఐసీ పర్పుల్ మరియు ప్రిజం బ్లాక్ అనే రెండు రంగులలో కొనుగోలుకు అందుబాటులో ఉంటుంది. స్మార్ట్‌ఫోన్‌ను కొనుగోలు చేసే వినియోగదారులు ఎంపిక చేసిన బ్యాంక్ ఆఫర్‌లతో లేదా రూ 1000 ఎక్స్ఛేంజ్ బోనస్‌తో సేల్ రోజున మాత్రమే రూ1000 తక్షణ తగ్గింపును పొందవచ్చు, దీని ప్రభావవంతమైన ధర వరుసగా రూ 16,999 మరియు రూ 18,999. అదనపు లాంచ్ ఆఫర్‌లో ఆరు నెలల వరకు నో కాస్ట్ ఈఎంఐ ఉంటుంది, ఇది ఒప్పో కె 13 5జి మొత్తం విలువ ప్రతిపాదనను మరింత పెంచుతుంది.




సూర్య
హైదరాబాద్
శనివారం
26 ఏప్రిల్ 2025



## హౌసింగ్.కామ్ వారి 'హౌసింగ్ చాట్'

న్యూఢిల్లీ/హైదరాబాద్ : భారతదేశంలో నంబర్ 1 రియల్ ఎస్టేట్ యాప్ హౌసింగ్.కామ్, 'హౌసింగ్ చాట్' అనే దానిఆధునాతనఇంటరాక్టివ్ టెక్నాలజీ సొల్యూషన్‌తో వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచడానికి మరియు గృహ కొనుగోలు ప్రయాణాన్ని సరళీకృతం చేయడానికి దాని నిబద్ధతను బలోపేతం చేసింది. చాట్ ద్వారా ప్రత్యక్ష కొనుగోలుదారు-అమ్మకందారుల సంభాషణలను ప్రారంభించడానికి భారతీయ ప్రాప్ టెక్ స్థలంలో ఏకైక వేదికగా నిలుస్తు, హౌసింగ్.కామ్ రియల్ఎస్టేట్‌లో వినియోగదారుల నిశ్చితార్థాన్ని మార్చింది. చాట్-ఫంక్షనాలిటీ యొక్క ఈ సజావుగా ఏకీకరణ దత్తతలో వివరీతమైన పెరుగుదల దలను చూసింది. హౌసింగ్.కామ్ చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ సైమన్ హెూప్ మాట్లాడుతూ "ఇల్లు కొనడం లేదా అద్దెకు తీసుకోవడం అనేది చాలా వ్యక్తిగత ప్రయాణం. హౌసింగ్.కామ్‌లో మా ప్లాట్‌ఫామ్‌ను సందర్శించే ప్రతి వినియోగదారుడు ప్రత్యేకమైనవారని మరియు అందువల్ల, వ్యక్తిగతీకరణ మా అనుభవంలో కేంద్రబిందువు అని మేము అర్థం చేసుకున్నాము. ఆ వాగ్దానాన్ని నెరవేర్చడంలో మా వ్యక్తిగతీకరించిన చాట్ కీలకమైన భాగం" అని వ్యాఖ్యానించారు.

# సూచీలకు తప్పని నష్టాలు

ముంబయి: దేశీయ మార్కెట్ సూచీలు శుక్రవారం భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ.. దేశీయంగా బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్ల సూచీలను (Stock Market) పడేశాయి. దీనికి తోడు పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపించాయి. దీంతో నేటి ట్రేడింగ్‌లో సూచీలు భారీగా పతనమయ్యాయి. చివరకు కాస్త కోలుకున్నప్పటికీ నష్టాలు తప్పలేదు. సెన్సెక్స్ దాదాపు 600 పాయింట్లు దిగజారగా.. నిఫ్టీ 24వేల మార్కు నిలబెట్టుకోలేకపోయింది.

శుక్రవారం నాటి ట్రేడింగ్‌ను సూచీలు సానుకూలంగానే ప్రారంభించినప్పటికీ.. కాసేపటికే అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. ఉదయం 79,830 వద్ద ఉత్సాహంగా ప్రారంభమైన సెన్సెక్స్ ఒక దశలో 80వేల మార్క్ పైన కదలాడింది. కానీ.. ఆ ఉత్సాహం ఎంతోసేపు కొనసాగలేదు. మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో ఒత్తిడికి గురైన సూచీ దాదాపు 1200 పాయింట్లు క్షీణించి ఇంట్రాడేలో 78,605 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. చివర్లో కాస్త కోలుకున్నప్పటికీ నష్టాలు ఎక్కువగానే ఉన్నాయి. నేటి మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 588.90పాయింట్లు పతనమై 79,212.53 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీకూడా 23,847-24,365మధ్య కదలాడింది. చివరకు 207.35 పాయింట్లు దిగజారి 24,039.35 వద్ద ముగిసింది.డాలర్‌తో రూపాయి మారకం విలువ 17 పైసలు క్షీణించి 85.44గా ముగిసింది. ఐటీ మినహా దాదాపు అన్ని రంగాల షేర్లు నష్టపోయాయి. బ్యాంకింగ్, మీడియా, టెలికాం సూచీలు 2-3శాతం మేర కుదేలయ్యాయి. నిఫ్టీలో యాక్సిస్ బ్యాంక్, అదానీ ఎంటర్ ప్రైజెస్, శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, ట్రెంట్ షేర్లు భారీగా నష్టపోయాయి. ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్రా, ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్లు రాణించాయి.




**పాక్ స్టాక్ ఎక్స్ఛేంజ్ పోర్టల్ డౌన్..**

మరోవైపు, తాజా పరిణామాలతో పాక్ స్టాక్ మార్కెట్లు కూడా భారీగా నష్టపోయాయి. కరాచీ స్టాక్ ఎక్స్ఛేంజ్ 100 సూచీ గురువారం దాదాపు 2500 పాయింట్లు కుంగింది. ఈ నేపథ్యంలో పాక్ స్టాక్ ఎక్స్ఛేంజ్ పోర్టల్ డౌన్ అవ్వడం చర్చనీయాంశమైంది. శుక్రవారం ఉదయం ఎంటర్ పేజీ యూజర్లకు అందుబాటులో లేదు. ప్రస్తుతం ఇది మెయింటెనెన్స్‌లో ఉందని, త్వరలోనే అందుబాటులోకి వస్తుందనే సందేశం కన్పిస్తోంది.

## ఉగ్రవాద దాడి బాధితులకు ఎన్ఎస్ఇ సంఘీభావం




జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22, 2025న జరిగిన విషాదకరమైన ఉగ్రవాద దాడి బాధితులకు భారత జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఇ) సంఘీభావం ప్రకటించింది మరియు క్రూరమైన హింసలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆదుకోవడానికి మొత్తం రూ. 1 కోటి (అంటే కుటుంబానికి సుమారు రూ. 4 లక్షలు) హామీ ఇచ్చింది. ఈ దుఃఖం మరియు సంక్షోభ సమయంలో ఎన్ఎస్ఇ దేశంతో నిలుస్తుంది. ఎన్ఎస్ఇ ఎండి & సిఇఒ శ్రీ ఆశిష్ కు/ మార్ చౌహాన్ మాట్లాడుతూ, "ఇది మన దేశానికి సామూహిక సంతాప క్షణం. బాధిత కుటుంబాలతో మా ఆలోచనలు మరియు ప్రార్థనలు ఉన్నాయి మరియు వారికి సాధ్యమైన ఏ విధంగానైనా మద్దతు ఇవ్వాలని మేము ఆశిస్తున్నాము." అని అన్నారు.

## వడ్డీ రేట్లు సవరిస్తున్న శ్రీరామ్ ఫైనాన్స్

ముంబై : శ్రీరామ్ గ్రూప్‌లో ప్రధాన సంస్థగాను శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఇప్పుడు వివిధ మెచ్యూరిటీ కాలాల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు మీద వడ్డీ రేట్లలో సవరణ ప్రకటించింది. సవరించిన రేట్లు మే 2, 2025 నుండి అమల్లోకి వస్తాయి. డిపాజిట్/పునరుద్ధరణ సమయంలో 60 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న సీనియర్ సిటిజన్లకు అదనపు ప్రయోజనాలు కొనసాగు తాయి. వారు సంవత్సరానికి అదనంగా 0.50% వడ్డీ పొందేందుకు అర్హులు.

## రొయ్యల సాగు అవగాహన కై వాటర్ బేస్ ఆక్వా మీట్స్



భీమవరం: ప్రస్తుతం వేసవి క్రాప్‌కి సంబంధించి రొయ్యల సాగులో ఎదురవుతున్న సవాళ్లను సమర్థంగా ఎదుర్కోవడానికి, వాటర్ బేస్ లిమిటెడ్ ఆక్వా మీట్స్ నందు రొయ్యల రైతులకు నిపుణుల సూచనలు, వేసవి క్రాప్ ఉత్తమ నిర్వహణ పద్ధతులు వ్యాధుల నిర్వహణపై అవసరమైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మచిలీపట్నం, గణపవరం నందు జరిగిన తాజా వాటర్ బేస్ అక్వా మీట్‌లో కంపెనీ జనరల్ మేనేజర్ అయిన ఎమ్. శక్తి ముఖ్య వక్తగా పాల్గొని వేసవి కాలానికి అనుకూలంగా రైతులు చేపట్టవలసిన చర్యలపై వివరంగా మాట్లాడారు. వేసవి కాలంలో నీటి ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో రొయ్యల పెరుగుదల పై ప్రభావం పడుతుంది మరియు, వ్యాధుల ప్రమాదం పెరగటం సాధారణం అన్నారు. సమర్థవంతమైన నీటి నిర్వహణ, ఉష్ణోగ్రత, పీహెచ్, సెలైనిటీ, డిసాల్వ్డ్ ఆక్సిజన్ స్థాయిల నియంత్రణ చాలా అవసరం అని చెప్పారు. ఫీడింగ్ షెడ్యూల్ను క్లిష్టంగా పాటించడం ద్వారా వ్యర్థాలు తగ్గించి, మంచి ఎఫ్‌సిర్‌ను సాదించవచ్చునని, బయోసెక్యూరిటీ మెరుగుపరిచి, వ్యాధుల నివారణకు ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ ప్రతీ అక్వా మీట్‌కు 200 మందికి పైగా రైతులు మరియు కీలక డీలర్లు పాల్గొన్నారు. మీట్ అనంతరం జరిగిన ఇంటరాక్టివ్ సెషన్ లో రైతులు తమ అనుభవాలను పంచుకుని, నిపుణుల మార్గదర్శకత పొందారు. రైతులు తెలిపిన అభిప్రాయం ప్రకారం, ఈ మీట్ ద్వారా వారికి వేసవి కాలపు క్రాప్ నిర్వహణపై స్పష్టత వచ్చింది. భవిష్యత్ సాగు విజయవంతంగా సాగేందుకు అవి ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. చివరగా మీటింగ్ ఇంటరాక్టివ్ క్వశ్చన్ అండ్ ఆన్సర్స్ సెషన్‌తో ముగిసింది. ఇక్కడ రైతులు తమ సమస్యలను వినిపించి మరియు రొయ్యల సాగులో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఆచరణాత్మక పరిష్కారాలను తెలుసుకొన్నారు. ది వాటర్ బేస్ లిమిటెడ్ చేపట్టిన ఈ ఆక్వా మీట్ల శ్రేణి రైతుల శ్రేయస్సుకు, స్థిరమైన రొయ్యల సాగుకు మార్గం వేసే ప్రయత్నంలో ఒక మైలురాయిగా నిలుస్తున్నాయి. శాస్త్రీయంగా ఆచరణాత్మకంగా ఈ పద్ధతులను అవలంబించడం ద్వారా, రైతులకు దిగుబడులు పెరిగే అవకాశం ఉండటమే కాక, వ్యాధుల ప్రభావం తగ్గుతుంది.

# సెబీకి ప్రెస్టీజ్ హెూటల్ వెంచర్స్ డీఆర్‌హెచ్‌పీ దాఖలు



భారత్‌లో బిజినెస్, లీజర్ ట్రావెలర్స్ కోసం లగ్జరీ, అప్పర్ అప్స్కేల్, అప్పర్ మిడ్ స్కేల్ హాస్పిటాలిటీ అసెట్స్ యాజమాన్య, డెవలపర్ సంస్థ ప్రెస్టీజ్ హెూటల్ వెంచర్స్ తమ ముసాయిదా ప్రాస్పెక్టస్ని (డీఆర్‌హెచ్‌పీ) మార్కెట్ల నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాకు (సెబీ) సమర్పించింది.

ఐపీవోలో భాగంగా రూ. 1,700 కోట్ల వరకు విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, ఆఫర్ ఫర్ సేల్ మార్గంలో ప్రమోటర్ సెల్లింగ్ షేర్ హెూల్డరయిన ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ రూ. 1,000 కోట్ల వరకు విలువ చేసే షేర్లు విక్రయించనుంది. ఒక్కో షేరు ముఖవిలువ రూ. 5గా ఉంటుంది. ఇష్యూ ద్వారా నికరంగా సమీకరించిన నిధుల్లో రూ. 1,121.276 కోట్లను కంపెనీతో పాటు సాయి చక్ర హెూటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు నార్త్ ల్యాండ్ హెూల్డింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ వంటి మెటీరియల్ సబ్సిడీలు తీసుకున్న రూ. 397.248 కోట్లను తిరిగి చెల్లించడానికి, అనుబంధ సంస్థల్లో రూ. 724.028 కోట్లను ఇన్వెస్ట్ చేయడానికి సంస్థ ఉపయోగించుకోనుంది. అలాగే కంపెనీల కొనుగోళ్లు, సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం కూడా వినియోగించుకోనుంది. 2024 డిసెంబర్31 నాటికి కంపెనీ పోర్ట్‌ఫోలియోలో 1,445గదులతో ఏడుఆపరేటింగ్ హాస్పిటాలిటీ అసెట్స్ ఉన్నాయి. ఇందులో 1,255 నిర్వహణలో ఉండగా 190 గదుల అసెట్ ప్రస్తుతం రెనోవేషన్లో ఉంది. ఇవి కాకుండా 951 గదులతో మరో మూడు హాస్పిటలిటీఅసెట్స్ నిర్మాణంలో ఉన్నాయి. బెంగళూరు, గోవా, హైదరాబాద్, చెన్నై వంటి నగరాల్లో అసెట్స్ విస్తరించి ఉన్నాయి. మారియట్ ఇంటర్నేషనల్, కోన్రాడ్ బై హిల్టన్ వరల్డ్ వైడ్ వంటి బ్రాండ్స్‌తో కంపెనీకి భాగస్వామ్యం ఉంది. 2024 డిసెంబర్ 31తో ముగిసిన తొమ్మిది నెలల వ్యవధిలో హాస్పిటాలిటీ సర్వీసుల విక్రయాల ద్వారా రూ.662.681కోట్లుఆదాయం నమోదైంది. అంతక్రితం 2023 డిసెంబర్ 31తో ముగిసిన తొమ్మిది నెలల వ్యవధిలో ఇది రూ. 560.343 కోట్లు. ఇక 2922లో రూ. 191.715 కోట్లుగా ఉన్న ఆదాయం 2023లో రూ. 636.169 కోట్లకు, 2024లో రూ. 795.695 కోట్లకు పెరిగింది. 2022 - 2024 మధ్య కాలంలో వార్షికంగా 103.73 శాతం వృద్ధి చెందింది. జేఎం ఫైనాన్షియల్‌లిమిటెడ్,సీఎల్ఎస్ఏ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, జేపీ మోర్గాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ లిమిటెడ్ ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

## అశోకా చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్‌పై కేసు

హైదరాబాద్ కొంపల్లిలోని జైన్ ఫ్రెండ్స్ స్క్వేర్‌లో చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ని నిర్వహిస్తున్న అశోకా సంస్థ బాధ్యులపై పేట్ బషీరాబాద్ పీఎస్‌లో కేసు నమోదైంది, ఆ సెంటర్లో శిక్షణ తీసుకుంటున్న వినికిడి లోపంతో బాధపడుతున్న తన పదకొండేళ్ల పాపపై నిర్వాహకులు, శిక్షకులు చేయి చేసుకున్నారని, ఇదేమని ప్రశ్నించిన తమపై యాజమాన్యం దురుసుగా ప్రవర్థించిందని పేర్కొంటు పాప తండ్రి గత శనివారం పిర్యాదు చేసారు. దీనిపై క్రైమ్ నెంబర్ 690/2025 పేరుతో బిఎన్ఎస్ సెక్షన్ 115(1), 75 జేజే సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా అనుమతులు లేకుండా చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్లు, ఆటిజం సెంటర్ల పేరుతో పుట్టగొడుగుల్లా సంస్థలు వెలిసి, అరకొర జ్ఞానంతో ట్రీట్మెంట్ అందిస్తున్నారని, తద్వారా పిల్లలకు నష్టం జరగడమే కాకుండా, కష్టపడి సంపాదించిన దనం కోల్పోతున్నామని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేసారు. ఇలాంటి ఆటిజం సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# కామర్స్ ఫరెవర్‌లో అంపిఓ 51% వాటా కొనుగోలు

హైదరాబాద్ : మల్టీ-మోడల్ ఏఐ సొల్యూషన్స్ ప్రొవైడర్లను అందించడంలో ప్రముఖ సంస్థ అంపిఓ ఏఐ ప్రసిద్ధ B2B ఇ-కామర్స్ ఆపరేషన్స్ సంస్థ కామర్స్ ఫరెవర్ సొల్యూషన్స్ లో మెజారిటీ వాటాను (51%) కొనుగోలు చేసింది. ఈ వ్యూహాత్మక చర్య దానిఏఐ టెక్నాలజీని వాస్తవ ప్రపంచ బి2బి అప్లికేషన్‌లలో ఉపయోగించడం ద్వారా ఇ-కామర్స్ స్థలంలో అంపిఓ ఏఐ పాత్రను పెంచడం మరియు బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. కామర్స్ ఫరెవర్ సొల్యూషన్స్ 2024-25 ఆర్థిక సంవత్సరాన్ని రూ.115 కోట్ల నికర అమ్మకాలతో ముగించింది.

దీర్ఘకాలిక వ్యయ ఆప్టిమైజేషన్‌ను ప్రారంభించడానికి అంపిఓ ఏఐ వాణిజ్య ఫరెవర్ సొల్యూషన్స్ లో అధునాతన ప్రిడిక్టివ్ ఏఐ టెక్నాలజీని అమలు చేస్తుంది. ఈ వ్యూహాత్మక చర్య అంపిఓ ఏఐని భారతీయ మార్కెట్లో కామర్స్ ఫరెవర్ స్థాపించబడిన కార్యాచరణ మౌలిక సదుపాయాల సహాయంతో బి2బి వాణిజ్యంలో ఉపయోగించని విభాగంలోకి అడుగుపెట్టడానికి అనుమతిస్తుంది. నాయకత్వ పాత్ర మరియు రోజువారీ కార్యకలాపాలు అలాగే ఉన్నప్పటికీ, ఇంటిగ్రేషన్ యొక్క దృష్టి కీలకమైన వ్యాపార ప్రక్రియలలో ఏఐని పొందుపరచడం,స్పష్టంగా నిర్వచించబడిన కెపిఐలు ఖర్చు సామర్థ్యాన్ని పెంచడంపై కేంద్రీకృతమై ఉంటుంది. "ఈ వ్యూహాత్మక చర్య ఇ-కామర్స్ ల్యాండ్‌స్కేప్ ను మార్చే ఏఐ -ఆధారిత పరిష్కారాలను అందించడం మరియు విక్రేతలు, పునఃవిక్రేతలు మరియు పంపిణీదారుల కోసం కార్యాచరణ ప్రయాణాన్ని మెరుగుపరిచే స్కేలబుల్ మోడళ్లను నిర్మించడం అనే మా పెద్ద లక్ష్యంలో ఒక భాగం" అని అంపిఓ ఏఐ వ్యవస్థాపకుడు మరియు CEO విశ్వనాథ్ హరిహరన్ అన్నారు. "బి2బి కార్యకలాపాలలో కామర్స్ ఫరెవర్ యొక్క నైపుణ్యం ఈ దృష్టిని జీవం పోయడంలో వారిని సరైన వ్యూహాత్మక భాగస్వామిగా చేస్తుంది." అన్నారు.

"ఈ భాగస్వామ్యం కామర్స్ ఫరెవర్ యొక్క అసాధారణ అమలు మరియు అంపిఓ ఏఐ అధునాతన ఏఐ సామర్థ్యాల మధ్య శక్తివంతమైన సినర్జీని సూచిస్తుంది. కలిసి, మేము గణనీయమైన విలువను అన్‌లాక్ చేయడానికి మరియు అర్థవంతమైన ఫలితాలను సాధించడానికి సిద్ధంగా ఉన్నాము." అని లితేష్ జెథాని (డైరెక్టర్) కామర్స్ ఫరెవర్ సొల్యూషన్స్ అన్నారు.

ఈ-కామర్స్లో పోటీతత్వం మరియు సామర్థ్యం ఈ ఒప్పందం పరిశ్రమలోని పెద్ద ధోరణులలో భాగం. డిజిటల్ పరివర్తన ద్వారా వెళుతున్న సంస్థలకు దీర్ఘకాలిక వ్యాపార భాగస్వామిగా తనను తాను నిలబెట్టుకుంటూ, బి2బి లుగా ఎదగడానికి ఈ ఊపును ఉపయోగించుకోవాలని అంపిఓ ఏఐ భావిస్తోందని వివరించారు.

## వైజాగ్‌లో వైశాఖి డెవలపర్స్

## స్విస్ బ్యాంక్ తరహా ఆటోమేటెడ్ లాకర్లు



విశాఖపట్నం : రెండు తెలుగు రాష్ట్రాల్లో తొలి సారిగా.. గేటెడ్ కమ్యూనిటీలో అత్యంత సురక్షితమైన సేఫ్ డిపాజిట్ లాకర్ సర్వీసును విశాఖపట్నంలో ఏర్పాటుచేస్తున్నారు. నగరంలో అత్యంత నమ్మకమైన రియల్ ఎస్టేట్ డెవలపర్లయిన వైశాఖి డెవలపర్లు సంస్థ... దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఆరమ్ అనే ప్రైవేటు సేఫ్ డిపాజిట్ లాకర్ కంపెనీ కలిసి పూర్తిగా ఆటోమేటెడ్ అయిన, స్విస్ బ్యాంక్ తరహా లాకర్లను తొలిసారిగా వైశాఖి స్కైపార్క్ కమ్యూనిటీలో ఏర్పాటుచేస్తోంది. దీంతో ఈ తరహా ప్రీమియం సదుపాయం ఉన్న మొట్టమొదటి కమ్యూనిటీగా వైశాఖి స్కైపార్క్ నిలవనుంది. ఇక్కడ రోజుకు 24 గంటలూ కమ్యూనిటీ వాసులు తమ లాకర్లను ఉపయోగించుకోవచ్చు. అక్కడ పూర్తి గోప్యత, భద్రత ఉంటాయి. దేశ వ్యాప్తంగా అన్ని బ్యాంకులలో కలిపి ఇప్పుడు కేవలం 60 లక్షల బ్యాంకు లాకర్లు మాత్రమే ఉన్నాయి. దీంతో సురక్షితంగా ఉంటూ, అందుబాటులో ఉండే లాకర్లకు డిమాండు పెరుగుతోంది. దీన్ని గుర్తించిన వైశాఖి డెవలపర్లు ఆరమ్ సంస్థ వారి అత్యాధునిక లాకర్ సిస్టంలను నేరుగా కమ్యూనిటీలకు తీసుకురావడం ద్వారా సరికొత్త ప్రమాణాలు నెలకొల్పుతోంది. స్కైపార్క్ కమ్యూనిటీలో తొలివిడతగా 400 లాకర్లు ఏర్పాటుచేస్తున్నారు. బి.రామకృష్ణ, మేనేజింగ్ పార్టనర్, వైశాఖి డెవలపర్స్ మాట్లాడుతూ "ఆధునిక పౌరులు కేవలం ఇళ్లే కాదు.. అంతకంటే ఎక్కువ ఆశిస్తారు. వారు స్మార్ట్, జీవనశైలి ఆధారిత పరిష్కారాలను కోరుకుంటారు. వైశాఖి ప్రాపర్టీస్ ప్రాంగణాల్లో ఆరమ్ ఆటోమేటెడ్ లాకర్లతో, మేము మా నివాసితులకు వారి విలువైన వస్తువులను ఎప్పుడైనా యాక్సెస్ చేసుకునే స్వేచ్ఛను ఇస్తున్నాము. ఈ రెండు సంస్థల సహకారం వల్ల మేం పోటీలో ముందు నిలవడానికి, ప్రతి కుటుంబానికీ అర్థవంతమైన సౌలభ్యాన్ని అందించాలన్న మా నిబద్ధతకు ప్రతిబింబం. ఆరమ్ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌కు ఈ ఆవిష్కరణను తీసుకువచ్చిన మొదటి సంస్థగా మేము గర్విస్తున్నాము." అని అన్నారు.

## ఐషో ఇండియా 2025లో హార్డ్‌వేర్ ఆవిష్కరణ





హైదరాబాద్ : అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్ (ఎ.ఎస్.ఎం.ఇ.) ఏప్రిల్ 25న హైదరాబాద్‌లోని టి-హబ్‌లో తన ప్రధాన సామాజిక ఆవిష్కరణ యాక్సిలరేటర్, ఐషో (ISHOW) ఇండియా 2025ను విజయవంతంగా ముగించింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమం భారతదేశం అంతటా ఉన్న అత్యంత ఆశాజనకమైన హార్డ్ వేర్-నేతృత్వంలోని సామాజిక వ్యవస్థాపకులను ఒకచోట చేర్చింది, వీరందరూ వ్యవసాయం, శక్తి, ఆరోగ్య సంరక్షణ మరియు రవాణాలో క్లిష్టమైన సవాళ్లను పరిష్కరించడానికి అనువైన పరిష్కారాలపై పనిచేస్తున్నారు.

- చులివ్ (న్యూరప్ టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్)
- సెప్-స్కాన్ (ఫాస్ట్ సెన్స్ ఇన్నోవేషన్స్)
- సోలార్-పవర్డ్ అగ్రికల్చరల్ రోబోటిక్ బుల్ (కిసాన్ రోవర్)

అవార్డు గ్రహీతలు గ్రాంట్ ఫండింగ్‌లో 30,000 అమెరికన్ డాలర్ల వాటాను పొందుతారు, డిజైన్ మరియు ఇంజనీరింగ్ మద్దతు మరియు ఎ.ఎస్.ఎం.ఇ. వారి గ్లోబల్ ఇన్నోవేషన్ నెట్‌వర్క్‌కు ప్రాప్యతతో పాటు. ఈ వనరులు వారి ప్రోటోటైప్‌లను దీర్ఘకాలిక సామాజిక మరియు పర్యావరణ ప్రభావాన్ని అందించగల మార్కెట్-సిద్ధంగా ఉన్నపరిష్కారాలుగా స్కేల్ చేయడంలో వారికి సహాయపడతాయి. పరిశ్రమ నాయకులు మరియు సీనియర్ ఎ.ఎస్.ఎం.ఇ. నాయకత్వం సమక్షంలో ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఎ.ఎస్.ఎం.ఇ., ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు సిఇఒ, టామ్ కోస్టాబైల్ ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు.

"ఈ ప్రతిభావంతులైన వ్యవస్థాపకుల దృష్టి మరియు సృజనాత్మకత మరియు నిపుణులైన మార్గదర్శకుల మార్గదర్శకత్వం ద్వారా, .ఎస్.ఎం.ఇ., ఐషో (ISHOW) జీవితాలను మెరుగుపరిచే మార్కెట్-సిద్ధమైన ఉత్పత్తులుగా సంచలనాత్మక ఆలోచనలను మారుస్తోంది. ఈ కార్యక్రమం శక్తి యొక్క భవిష్యత్తుకు ఎ.ఎస్.ఎం.ఇ. మద్దతులో కీలకమైన భాగంమరియు యు.ఎన్. సుస్థిరఅభివృద్ధి లక్ష్యాలకుఅనుగుణంగా ఉంటుంది" "అత్యవసర సామాజిక మరియు పర్యావరణ సవాళ్లను పరిష్కరించే హార్డ్-టెక్ ఆవిష్కర్తలు గణనీయమైన అడ్డంకులను అధిగమించడానికి బాగా సన్నద్ధమ వ్వాలి మరియు సామాజిక సంస్థలు అందరికీ మెరుగైన ప్రపంచం కోసం వారి దృష్టిని సాకారం చేసుకునేలా చూసుకోవడానికి మేము దశాబ్దపు అనుభవాన్ని నిర్మించడానికి అంకితభావంతో ఉన్నాము" అని ఎ.ఎస్.ఎం.ఇ. సస్టైనబిలిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఇయానా అరండా, పేర్కొన్నారు.

# ఒబెన్ ఎలెక్ట్రిక్ 'ప్రొటెక్ 8/80 లాంచ్




హైదరాబాద్ : భారతదేశంలోని ప్రముఖ స్వదేశీ ఆర్&డి నడిచే ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ తయారీదారు ఒబెన్ ఎలక్ట్రిక్. అది ప్రొటెక్ 8/80 ప్లాన్ లాంచ్‌తో వినియోగదారుల నమ్మకాన్ని మరియు నమ్మకాన్ని అమాంతం పెంచేసింది. మే 1 నుంచి వినియోగదారులు ఈ సమగ్ర బ్యాటరీ వారంటీ ని పొందవచ్చు. అది 9,999 సరసమైన ధర కే అది 80,000 కిలోమీటర్ల కవరేజ్‌ని మరియు 8 సంవత్సరాల సమగ్ర బ్యాటరీవారెంటీని అందిస్తుంది. ప్రయాణీకుల ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ విభాగంలో మొట్టమొదటిసారిగా, ప్రొటెక్ట్ 8/80 పనితీరు, విశ్వసనీయత మరియు వినియోగదారుల-మొదటి ఆవిష్కరణ పట్ల ఒబెన్ యొక్క తిరుగులేని నిబద్ధతను నొక్కి చెబుతుంది.


బఇది డిమాండ్ ఉన్న భారతీయ భూభాగం మరియు వాతావరణానికి అనుగుణంగా రూపొందించబడింది, అభివృద్ధి చేయబడింది మరియు ఇంట్లో తయారు చేయబడింది. లి-ఎన్ఎంసి బ్యాటరీల వలె కాకుండా, ఒబెన్ యొక్క ఎల్ఎఫ్‌పి బ్యాటరీ 50% అధిక ఉష్ణోగ్రతను తట్టుకోగలదు, అధిక విశ్వసనీయత మరియు విపరీతమైన పరిస్థితులలో కూడా సరైన పనితీరును నిర్ధారిస్తుంది. ఈ సాంకేతిక అంచు ఒబెన్ ఎలక్ట్రిక్ తన బ్యాటరీనికమ్యూటర్ విభాగంలో పొడవైన వారంటీ కవరేజీలతో బ్యాకప్ చేయడానికి అనుమతిస్తుంది, వినియోగదారులకు నిజమైన విలువను మరియు మనశ్శాంతిని అందిస్తుంది.

ప్రొటెక్ట్ 8/80 ప్లాన్ యొక్క ముఖ్యమైన లాభం దాని సరసమైన ధర. అది విభాగంలో పోటీ ధరకే మంచి బ్యాటరీ కవరేజ్ ని అందిస్తుంది. అది రార్ ఈ జి వినియోగదారులకు ఎక్కువ జీవిత కాలాన్ని మరియు ఎక్కువ వ్యవధితో కూడిన పనితీరు ని అందిస్తుంది.

"రార్ ఈ జెడ్‌తో మేము ప్రయాణికులకు ఎలెక్ట్రిక్ వాహన అనుభవాన్ని నిర్వచిస్తున్నాము. ఈ కొత్త బ్యాటరీ యొక్క పరిచయం రక్షణ ప్లాన్ టెక్నాలజీ మరియునిబద్ధతని అందిస్తూ ఎనలేని ఆత్మస్థైర్యాన్ని అందిస్తుంది మరియు ఎక్కువ కాలం వినియోగదారులకు సంతృప్తిని అందిస్తుంది.

రైడర్లు కొత్త వారైనా లేదా భవిష్యత్లో ఉన్నవారు అయినా, ప్రతి రోజు నమ్మకమైన పనితీరును మరియు పూర్తి మనశ్శాంతిని అనుభవించేలా ఇది మా మార్గం."అని ఒబెన్ ఎలెక్ట్రిక్ యొక్క స్థాపకుడు మరియు సి ఈ వొ అయిన మధుమిత అగర్వాల్ అన్నారు.

# స్విగ్గీ రోల్స్ 'స్విగ్గీ సిక్స్'ల విడుదల




భారతదేశపు అగ్రగామిఆన్-డిమాండ్ కన్వీనియన్స్ ప్లాట్‌ఫామ్ అయిన స్విగ్గీ, క్రికెట్ సీజన్ యొక్క ఉత్సాహాన్ని పెంచడానికి మరియు మీకు ఇష్టమైన రెస్టారెంట్‌లలో అధిక ఆఫర్లను అన్‌లాక్ చేయడానికి రూపొందించబడిన రియల్-టైమ్, మ్యాచ్-లింక్డ్ ఆఫర్ అయిన స్విగ్గీ సిక్స్‌లను ప్రారంభించింది. దేశాన్ని క్రికెట్ ఫీవర్ పట్టిపీడిస్తుండటంతో, స్విగ్గీ సిక్స్ ప్రతి టవర్ సిక్స్‌ను అభిమానులు తిరుగులేని ఆహార ఒప్పందాలతో జరుపుకునే అవకాశంగా మారుస్తుంది, ఆట యొక్క ప్రతి క్షణానికి రుచిని జోడిస్తుంది.

'స్విగ్గీ సిక్స్' తో, వినియోగదారులు దేశవ్యాప్తంగా 50,000 కంటే ఎక్కువ రెస్టారెంట్ల నుండి ఆర్డర్‌లపై అద్భుతమైన డిస్కౌంట్‌లను - 66% తగ్గింపు, 266 తగ్గింపు, 166 తగ్గింపు లేదా 66 తగ్గింపు - అన్‌లాక్ చేయవచ్చు. ఈ పరిమిత కాల ఆఫర్‌లు లైవ్ క్రికెట్ మ్యాచ్ సమయంలో సిక్స్ కొట్టిన క్షణంలో యాక్టివేట్ అవుతాయి మరియు పది నిమిషాలు మాత్రమే చెల్లుబాటులో ఉంటాయి. "ఎ సిక్స్ హిట్! ఆఫర్ అన్లాక్ చేయబడింది" వంటి హెచ్చరికలతో స్విగ్గీ యాప్లో రియల్ టైమ్ "బాల్ ఫ్లోటీ" టైమర్ కనిపిస్తుంది, ఇది వినియోగదారులు లైవ్ అన్‌లాక్‌లను సులభంగా ట్రాక్ చేయడానికి అనుమతిస్తుంది.

ఆఫర్ను పొందడానికి, వినియోగదారులు సిక్స్ కొట్టిన తర్వాత 10 నిమిషాల విండోలోపు తమ ఆర్డర్ను ఉంచాలి. చెక్‌అవుట్‌తో సహా మొత్తం ఆర్డర్ ప్రయాణం ఈ వ్యవధిలోపు పూర్తి చేయాలి. ఈ పరిమిత-కాల ఫీచర్ సకాలంలో రివార్డులు మరియు అదనపు సౌలభ్యంతో మ్యాచ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడింది.

ఈ ప్రచారం గురించి స్విగ్గీ ఫుడ్ మార్కెట్ ప్లేస్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సిద్ధార్థ్ భకూ మాట్లాడుతూ, "మా వినియోగదారులకు రోజువారీ క్షణాలను మెరుగుపరచడానికి మేము నిరంతరం అర్థవంతమైన మార్గాలను అన్వేషిస్తున్నాము. స్విగ్గీ సిక్స్‌లతో, భారతదేశం ఇష్టపడే రెండు విషయాలను - క్రికెట్ మరియు ఆహారాన్ని - ఒకచోట చేర్చి, మ్యాచ్ అనుభవాన్ని మరింత ఆకర్షణీయంగా మరియు ఆనందదాయకంగా మార్చే ఉత్సాహం మరియు ఆశ్చర్యాన్ని జోడిస్తున్నాము." అని అన్నారు.

## నకోడా గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ నుంచి నొక్ట్రాల్ పానీయాలు

నాణ్యత గల టుట్టి ఫ్రూటీ (క్యాండీడ్ ఫ్రూట్స్), డ్రై ఫ్రూట్స్ & డీహైడ్రేటెడ్ ఫ్రూట్స్ తయారీ మరియు ఎగుమతుల్లో నిమగ్నమైన నకోడా గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ పానీయాలు మరియు పానీయాల విభాగంలోకి వ్యూహాత్మక విస్తరణను ప్రకటించింది, మినరల్ వాటర్, ఎరేటెడ్ డ్రింక్స్ మరియు నాన్-ఆల్కహాలిక్ పానీయాలు వంటి వస్తువులను దాని ఉత్పత్తి శ్రేణికి జోడిస్తోంది. ఈ చర్య దాని సమర్పణలను వైవిధ్యపరచడానికి మరియు దాని మార్కెట్ స్థానాన్ని బలోపేతం చేయడానికి విస్తృత వ్యూహంలో భాగం. ఇది ఆహార మరియు పానీయాల పరిశ్రమలో పనిచేస్తుంది, పండ్లు, గింజలు, బేకరీ వస్తువులు మరియు వివిధ వ్యవసాయ ఉత్పత్తులతో సహా విస్తృత శ్రేణి ఆహార ఉత్పత్తుల తయారీ, ప్రాసెసింగ్ మరియు వ్యాపారంపై దృష్టి సారిస్తుంది. అదనంగా, కంపెనీ తన కొత్త పానీయాల ఉత్పత్తులను 'NOCTRL'లో ప్రారంభిస్తుంది. బ్రాండ్ పేరు వ్యూహాత్మకంగా ప్రధాన కార్యాలయం నాగ్‌పూర్‌లో ఉంది భౌగోళికంగా భారతదేశ గుండెగా గుర్తించబడిందిఈ కంపెనీ దేశవ్యాప్తంగా సమర్థవంతమైన మరియు సకాలంలో డెలివరీలను నిర్ధారిస్తూ, సజావుగా లాజిస్టికల్ ప్రయోజనాల నుండి ప్రయోజనం పొందుతుంది. నకోడాస్ మధ్యప్రాచ్యం & యూరోపియన్ దేశాలలో ప్రధాన ఎగుమతిదారు మరియు ప్రపంచవ్యాప్తంగా వారి ముద్రను ఆకట్టుకోవాలని కోరుకుంటుంది. భారతదేశం ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ మరియు ప్రధాన జి 20 దేశాలలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఉంటుందని భావిస్తున్నారు మరియు భారతదేశంలో ఆహార ప్రాసెసింగ్ రంగం మార్కెట్ పరిమాణం 2035 నాటికి 1,100 బిలియన్ల యుఎస్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేయబడింది.

## భారత్ ఎదుట నాలుగు మిలిటరీ ఆప్షన్లు..!

పహల్గాం దాడితో ఉగ్రవాదాన్ని అణచివేయాలని భారత్ కృతనిశ్చయంతో ఉంది. ఈ ఘటనకు ప్రతీకారంగా తక్షణమే దౌత్యపరమైన ఒత్తిడి పెంచడంతో పాటు.. భవిష్యత్తులో ఆర్థికంగా కోలుకోకుండా చేసేందుకు సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. కానీ, పహల్గాం ఉగ్రవాదులను మాత్రం వదిలిపెట్టకూడదని దేశవ్యాప్తంగా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నేరుగా పాక్‌పై ఎలా ప్రతీకారం తీర్చుకొంటారన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం మాత్రం సైనిక చర్య అంశంపై చాలా గుంభనంగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలో భారత్ ఎదుట నాలుగు మిలిటరీ ఆప్షన్లు ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు.

**అత్యాధునిక ఫైటర్ జెట్లను రంగంలోకి దింపడం :** ప్రస్తుతం వాయుసేనలో ఉన్న అత్యాధునిక ఫైటర్‌జెట్లు అయిన రఫేల్,మిరాజ్ 2000లనుఉపయోగించి పాక్‌లోని కీలకసైనిక కార్యాలయాల పై దాడులు చేయడం. అదే సమయంలో బాలాకోట్‌పై దాడి అనంతర అనుభవాలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సి ఉంది.ప్రత్యర్థుల రక్షణవలయాన్ని ఛేదించే సామర్థ్యాలు వీటికి ఉన్నాయి. కాకపోతే ఈ ఆప్షన్‌ను వాడితే అంతర్జాతీయ ఒత్తిడి ఎదుర్కోవడానికి భారత్ సిద్ధంగా ఉండాలి.

**నియంత్రణ రేఖను దాటి :** తాజాగా సిమ్లా ఒప్పందాన్ని పక్కనపెడతామని పాక్ బెదిరించింది. దీనిప్రకారం నియంత్రణ రేఖను గుర్తించనట్లు అవుతుంది. ఈ నేపథ్యంలో భారత్ దూకుడుగా ఆపరేషన్లు చేపట్టే అవకాశం లభిస్తుంది. ఇటీవల ఎల్‌వోసీ వద్ద పాక్ జరిపిన ఉల్లంఘనలు భారత్‌కు మంచి కారణాన్ని అందిస్తాయి. ఈ క్రమంలో ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఆపరేషన్లు చేపట్టవచ్చు. కాకపోతే అత్యంత కఠినమైన భౌగోళిక పరిస్థితులు మన దళాలకుసవాలుగా మారవచ్చు. ఆపరేషన్లకు సుదీర్ఘ సమయంపట్టడం, ఇప్పటికే బలమైన పొజిషన్లలో పాక్ దళాలు ఉండటం ప్రతికూలంగా మారవచ్చు.

**పెద్ద లక్ష్యాలపై సర్జికల్ స్ట్రైక్స్ :** భారీ టార్గెట్లను గుర్తించి.. సర్జికల్ స్ట్రైక్స్ చేయడం కూడా భారత్ ఎదుట ఉన్న ఆప్షన్. కాకపోతే పాక్ అప్రమత్తంగా ఉండటంతో.. ఈ ఆపరేషన్లు దానిని షాక్‌కు గురిచేయవు. ఈ దాడులు అమలుచేయాలంటే.. రియల్‌టైమ్ ఇంటెలిజెన్స్, శక్తిమంతమైన దళాలు, కచ్చితమైన ప్లానింగ్ అవసరం.



**శతఘ్నులు.. స్నైపర్లతో విరుచుకుపడటం :** లక్ష్యాల పైకి గురిపెట్టి భారీ శతఘ్నులు, స్నైపర్ గన్స్‌తో కాల్పులు జరపడం మరో ఆప్షన్‌గా ఉంది. వీటితో పాటు భారీ మోర్టార్లు కూడా వాడొచ్చు. వీటివల్ల తక్కువ ఉద్రిక్తతలు తలెత్తుతాయి. నియంత్రణ రేఖ సమీపంలోని శత్రుస్థావరాలు, సరఫరాల మార్గాలు, ఔట్ పోస్టులను తుడిచిపెట్టొచ్చు. కాకపోతే భారీ దాడులంత ఫలితం వీటికి ఉండదు.

# మాజీల వాహనాలకు జెండా వాడొద్దు

- మాజీ ప్రజాప్రతినిధులు జాతీయ జెండా, చిహ్నం వాడకంపై ధర్మాసనం ఆగ్రహం
- మీ చర్యలు ప్రజల్లోకి తప్పుడు మెసేజ్ వెళ్తుందని కర్నాటక హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు



మైసూరు మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు జాతీయ జెండా, చిహ్నం వాడకంపై కర్ణాటక హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వారు తమ లెటర్ హెడ్‌లు, వాహనాలపై జాతీయ జెండా, చిహ్నం ఉపయోగించడం దురదృష్టకరమని పేర్కొంది.

ఈ క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ జెండా, చిహ్నం వాడకంపై కఠినమైన మార్గదర్శకాలను రూపొందించి వాటిని అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది.

**'తప్పుదారి పట్టించే చర్య'**

హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ దాఖలు చేసిన పిల్ పై విచారణ సందర్భంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.అంజరియా, జస్టిస్ ఎం.ఐ.అరుణ్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ ఈ ఉత్తర్వును ఇచ్చింది. మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు జాతీయ జెండా, చిహ్నాన్ని అనధికారికంగా ఉపయోగించడాన్ని అరికట్టాలని పిల్‌లో పేర్కొన్నారు.

ఈ క్రమంలో పదవులు కోల్పోయిన వ్యక్తులు తమ లెటర్ హెడ్, వాహనాలపై జాతీయ చిహ్నాలను ప్రదర్శించడం దురదృష్టకరం, తప్పుదారి పట్టించే చర్యగా హైకోర్టు వ్యాఖ్యానించింది. ఈ పద్ధతి ప్రజలకు తప్పుడు సందేశాన్ని పంపుతుందని అభిప్రాయపడింది. జాతీయ జెండా, చిహ్నం దుర్వినియోగాన్ని అరికట్టడానికి చట్ట అమలు సంస్థలు వేగంగా, సమర్థవంతంగా చర్యలు తీసుకోవాలని కోరింది.

"జాతీయ చిహ్నం, జెండాను అనధికారికంగా వాడితే వారిపై కఠినంగా వ్యవహరించాలి. చట్టం ప్రకారం వెంటనే కేసును నమోదు చేయాలి. ఏ వ్యక్తి, సంస్థైనా జాతీయ జెండా, చిహ్నాలను దుర్వినియోగం, అనధికార ప్రదర్శనకు వ్యతిరేకంగా అవగాహన కల్పించాలి. ఇందులో స్కూళ్లు విద్యార్థులు, లా స్టూడెంట్స్ పాల్గొనేలా చేయాలి.

అనుమతి లేకుండా జాతీయ జెండా, చిహ్నాలు ఉన్న వాహనాలను వాడితే వారిపై చర్యలు తీసుకోవాలి. జరిమానా, డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయడం వంటి శిక్షలను రూపొందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశిస్తున్నాం. అందుకోసం ట్రాఫిక్ పోలీసులకు శిక్షణ ఇవ్వాలి" అని కర్ణాటక హైకోర్టు స్పష్టం చేసింది.

"వాహనాలపై జాతీయ జెండా, చిహ్నాన్ని అనధికారికంగా ఉపయోగించిన వారిపై ప్రస్తుతం ఉన్న కఠిన చట్టాలను అమలు చేయాలి. జాతీయ జెండా, చిహ్నం మన దేశ గర్వాన్ని, గౌరవాన్ని సూచిస్తాయి. అవి దేశ సార్వభౌమత్వాన్ని ఇనుమడింపజేస్తాయి. ఇవి మన గొప్ప చరిత్రకు నిలయాలు. సంస్కృతి, ప్రాథమిక విలువలు, జాతీయ విధానాలను బోధిస్తాయి" అని కర్ణాటక హైకోర్టు వ్యాఖ్యానించింది.

## వక్ఫ్ సవరణ చట్టంపై కేంద్రం కౌంటర్ అఫిడవిట్



దిల్లీ: వక్ఫ్ (సవరణ) చట్టం-2025 చట్టబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై కేంద్రం సుప్రీంకోర్టులో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. వక్ఫ్ చట్టం సరైందేనని సమర్థించుకుంది. ఈ చట్టం చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను కొట్టివేయాలని కోరింది. ఈ చట్టంలో చేసిన పలు సవరణలు మత స్వేచ్ఛకు సంబంధించిన ప్రాథమిక హక్కుల్ని హరిస్తాయనే తప్పుడు ప్రాతిపదికపై పిటిషన్లు ఉన్నాయని ఆరోపించింది. ఆర్టికల్ 32 ప్రకారం ఒక చట్టాన్ని సుప్రీంకోర్టు సమీక్షించవచ్చని తెలిపింది. కాకపోతే, పార్లమెంటరీ ప్యానెల్ ద్వారా సమగ్రమైన, లోతైన, విశ్లేషణాత్మక అధ్యయనం అనంతరమే వక్ఫ్ చట్టానికి సవరణలు చేసిందని తెలిపింది. గతంలో ఉన్న నిబంధనలతో ప్రైవేట్, ప్రభుత్వ ఆస్తుల దుర్వినియోగం జరిగిందని ఈ సందర్భంగా సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది. ఈ మేరకు 1332 పేజీలతో దాఖలు చేసిన ప్రాథమిక కౌంటర్ అఫిడవిట్‌లో ఈ చట్ట సవరణల్ని సమర్థించుకుంది. 2013 తర్వాత ఆశ్చర్యకరంగా వక్ఫ్ భూమి భారీగా పెరిగిందని పేర్కొంటూ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ షేర్షా సి షేక్ మొహిద్దీన్ అఫిడవిట్ దాఖలు చేశారు. వక్ఫ్ చట్టం రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ 72 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై ఏప్రిల్ 17న సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఈ నేపథ్యంలో మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చే ముందు దీనిపై సమాధానం ఇచ్చేందుకు కేంద్రం వారం గడువు కోరగా.. న్యాయస్థానం అందుకు అంగీకరించింది. తదుపరి విచారణ వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటీఫై చేయబోమని కేంద్రం తెలిపింది. అయితే, అప్పటివరకు వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించవద్దని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను మే 5కు వాయిదా వేసిన విషయం తెలిసిందే.

# భారత్-పాక్ మధ్య మధ్యవర్తిత్వానికి సిద్ధం

- ఇండియా, పాకిస్తాన్ మా పొరుగు సోదరులు
- రెండు దేశాల మధ్య మధ్యవర్తిత్వానికి మేము సిద్ధం
- ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ కీలక ప్రకటన



న్యూఢిల్లీ : పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఇప్పటికే భారత్ పాక్కి వ్యతిరేకంగా దౌత్య యుద్ధాన్ని మొదలుపెట్టింది. "సింధు జల ఒప్పందం"ని రద్దు చేసింది. సింధు, దాని ఉపనదుల నుంచి ఒక్క చుక్క నీరు పాక్కి వెళ్లకుండా ప్రణాళికలు రచిస్తోంది. ఇప్పటికే దాని ఉపనదులపై ఉన్న డ్యాముల గేట్లను క్లోజ్ చేసింది. మరోవైపు, పాకిస్తాన్ భారత్ తో ఉన్న అన్ని ద్వైపాక్షిక ఒప్పందాలను రద్దు చేసుకుంది. ఇందులో "సిమ్లా ఒప్పందం" కూడా ఉంది. భారతీయ విమానాలకు పాక్ తన గగనతలాన్ని మూసేసింది.

అయితే, ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్-పాకిస్తాన్ మధ్య మధ్యవర్తిత్వం వహించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ఇరాన్ ముందుకొచ్చింది. ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం ప్రాధాన్యతను నొక్కి చెబుతూ, ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చి భారత్, పాకిస్తాన్లను "పొరుగు సోదరులు"గా అభివర్ణించారు.

"భారతదేశం మరియు పాకిస్తాన్ ఇరాన్ యొక్క సోదర పొరుగు దేశాలు, శతాబ్దాల నాటి సాంస్కృతిక, నాగరిక సంబంధాలలో ముడిపడి ఉన్న సంబంధాలను ఆస్వాదిస్తున్నాయి. ఇతర పొరుగు దేశాల మాదిరిగానే, మేము వాటిని మా అత్యంత ప్రాధాన్యతగా భావిస్తున్నాము. ఈ క్లిష్ట సమయంలో ఎక్కువ అవగాహనను ఏర్పరుచుకోవడానికి ఇస్లామాబాద్, న్యూఢిల్లీలోని తన మంచి కార్యాలయాలను ఉపయోగించుకోవడానికి టెహ్రాన్ సిద్ధంగా ఉంది" అని అరఘ్చి ట్వీట్ చేశారు.

### పాక్ జాతీయుల వీసా సస్పెన్షన్లు

## సీఎంలతో మాట్లాడిన అమిత్‌షా..!



ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. మెడికల్ వీసాలు పొందిన వారికి మాత్రం ఏప్రిల్ 29వ తేదీ వరకు అవకాశం ఉంది. ఇక పాక్ నుంచి కొత్త దరఖాస్తుదారులకు వీసా సర్వీసులను తక్షణమే నిలిపివేశామని విదేశాంగ శాఖ పేర్కొంది. దీంతోపాటు పాక్‌లో ఉన్న భారత జాతీయులు తిరిగి వచ్చేయాలని అడ్వైజరీ జారీ చేసింది. అదే సమయంలో ఇక్కడ పాక్ జాతీయులు గడువు ముగిసేలోపు దేశం విడిచి వెళ్లిపోవాలని హెచ్చరించింది. పహల్గాంలో ఉగ్రవాదులు 26 మంది అమాయకుల ప్రాణాలు తీయడంతో భారత్ తీవ్రంగా స్పందించింది. ఈ క్రమంలో పాక్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ నిర్ణయించింది. దీంతో సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతో పాటు.. పాక్ జాతీయులు భారత్‌ను వీడాలని నిర్ణయం తీసుకుంది.

## కొన్ని అమెరికా వస్తువులకు చైనా మినహాయింపు..!



చైనా: అమెరికా నుంచి వచ్చే కొన్ని రకాల దిగుమతులకు 125 శాతం పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలని బీజింగ్ భావిస్తోందని సమాచారం. చైనా-అమెరికా మధ్య వాణిజ్య యుద్ధం ఇప్పటికే కొన్ని రకాల పరిశ్రమలకు ముప్పుగా మారింది. ఈ నేపథ్యంలో పరిశ్రమల్లో ఈథేన్ వంటి రసాయనాలు, వైద్య పరికరాల వంటి వాటిపై మాత్రం పన్ను సడలించే అంశాన్ని పరిశీలిస్తోంది.

ఇక విమానాల లీజులు వంటి వాటిపై కూడా పన్నులను మినహాయించాలని బీజింగ్ చూస్తోందని సమాచారం. చైనాలో చాలా వరకు విమానయాన సంస్థలు థర్డ్‌పార్టీ నుంచి ఎయిర్‌క్రాఫ్ట్‌లను లీజుకు తీసుకొని చెల్లింపులు చేస్తాయి. ఇవి ఆర్థికంగా అదనపు టారీఫ్‌ల పరిధిలోకి రావడం సమస్యాత్మకంగా మారింది.

అమెరికా-చైనా ఈ నెలలో పోటాపోటీగా పరస్పర సుంకాలు విధించుకున్నాయి. వాషింగ్టన్ 145 శాతం సుంకాలు ప్రకటించగా.. చైనా ప్రతిస్పందిస్తూ 125 శాతం విధించింది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు చర్చలు జరుపుతున్నాయని ట్రంప్ ప్రకటించారు. కానీ, ఆయన ప్రకటన వాస్తవం కాదని.. ఎటువంటి సంప్రదింపులు లేవని బీజింగ్ స్పష్టం చేసింది. ఈ మేరకు చైనా విదేశాంగ ప్రతినిధి వెల్లడించారు.

### సంయమనం పాటించండి...

# భారత్, పాక్‌లకు ఐక్యరాజ్యసమితి సూచన



జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన భీకర ఉగ్రదాడి ఘటనను భారత్ సహా ప్రపంచం తీవ్రంగా ఖండిస్తోంది. ఈ ఆందోళనకర పరిస్థితిని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ నిశితంగా పరిశీలిస్తున్నారని ఐరాస అధికార ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ పేర్కొన్నారు. ఉగ్రదాడిని యూఎన్ తీవ్రంగా ఖండిస్తోందన్న ఆయన.. ప్రస్తుతం ఇరుదేశాలు సంయమనం పాటించాలని సూచించారు.

గురువారం విలేకరుల సమావేశంలో స్టీఫెన్ మాట్లాడుతూ.. 'జమ్మూకశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఐరాస తీవ్రంగా ఖండిస్తోంది. పౌరులపై దాడి ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. గుటెర్రస్ ఈ ఆందోళనకర పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నారు. భారత్-పాక్ దేశాలు సంయమనం పాటించాలని కోరుతున్నాం. ఇరుదేశాల మధ్య ఏదైనా సమస్య ఉంటే శాంతియుత చర్చలతో వాటిని పరిష్కరించుకుంటారని ఆశిస్తున్నాం' అని పేర్కొన్నారు. ఇక, ఉగ్రదాడికి స్పందనగా సింధూ నదీ జలాల ఒప్పందం అమలును భారత్ నిలిపివేసిన సంగతి తెలిసిందే. దీనిపై విలేకరులు ప్రశ్నించగా.. ఈ ఉద్రిక్తతల వేళ నిబంధనలపై ఇరుదేశాలు సంయమనం పాటించి, పరిస్థితులు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకుంటాయని ఆశిస్తున్నామన్నారు.

మంగళవారం పహల్గాంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పురుషులే లక్ష్యంగా కాల్పులు జరిపారు. ఈ దాడుల్లో 26 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. మరికొందరు ప్రాణాలతో తప్పించుకున్నారు. ఇది సీమాంతర కుట్రే అని, సూత్రధారులను దోషులుగా నిలబెడతామని భారత్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.


## ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరి రంగన్ కన్నుమూత



దిల్లీ: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ISRO) మాజీ ఛైర్మన్ డా. కృష్ణస్వామి కస్తూరిరంగన్ బెంగళూరులోని తన నివాసంలో కన్నుమూశారు. శుక్రవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. కస్తూరిరంగన్ 1990-1994 వరకు యూఆర్‌ఎసీ డైరెక్టర్‌గా పనిచేశారు. అనంతరం ఆయన 9 ఏళ్లపాటు (1994-2003) ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన హయాంలో ఇస్రో తొలి లూనార్ మిషన్‌కు అడుగులు పడ్డాయి. జేఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003-09 మధ్య రాజ్యసభ సభ్యుడిగానూ ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. అలాగే, 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌కు డైరెక్టర్‌గా పనిచేశారు. మోదీ సర్కార్ తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా పనిచేశారు.

### అమెరికా కోసమే చెత్త పనులన్నీ చేశాం..!

# ఉగ్రవాదులకు శిక్షణను అంగీకరించిన పాక్..!



తమ గడ్డపై ఉగ్రవాదులే లేరంటూ ప్రగల్భాలు పలికిన పాకిస్థాన్‌కు గట్టి షాక్ తగిలింది. ఉగ్ర సంస్థలకు నిధులు, ఉగ్రవాదులకు శిక్షణ నిజమేనంటూ స్వయంగా ఆ దేశ రక్షణమంత్రే అంగీకరించారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు దాయాది నీచ బుద్ధిని బయటపెట్టాయి. అయితే, అమెరికా కోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ ఆ మంత్రి వ్యాఖ్యానించడం గమనార్హం.

పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ 'స్కై న్యూస్' మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా "ఉగ్ర సంస్థలకు నిధుల సమీకరణ, ఉగ్రవాదులకు శిక్షణ, మద్దతు వంటివి పాక్ చాలాకాలంగా చేస్తోంది? దీనిపై మీ స్పందన ఏంటీ?" అని జర్నలిస్టు ప్రశ్నించారు.

దీనికి ఖవాజా బదులిస్తూ.. "అమెరికా, బ్రిటన్ సహా పశ్చిమ దేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు మేం ఈ చెత్త పనులన్నీ చేస్తున్నాం. అయితే అది పొరబాటు అని అర్థమైంది. దానివల్ల పాక్ చాలా ఇబ్బందులు పడింది. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో మేం చేరకపోయి ఉంటే.. పాక్‌కు తిరుగులేని ట్రాక్ రికార్డ్ ఉండేది" అని అన్నారు. ఇదే ఇంటర్వ్యూలో లష్కరే తోయిబా గురించి ప్రస్తావించారు. అది పాత పేరు అని, ఇప్పుడు తమ దేశంలో దాని ఉనికిలేదని అన్నారు.

**నియంత్రణ రేఖకు పాక్ సైనికులు..**

మరోవైపు, ఉద్రిక్తతల నేపథ్యంలో సరిహద్దుల్లో పాక్ తన బలగాలను పెంచుతున్నట్లు తెలుస్తోంది. అఫ్గానిస్థాన్ సరిహద్దులతో పాటు బలోచిస్థాన్‌లో ఉన్న మిలిటరీ సిబ్బందిని నియంత్రణ రేఖ వద్దకు పంపిస్తున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. అటు జవాన్ల సెలవులను కూడా పాక్ మిలిటరీ రద్దు చేసినట్లు సమాచారం.

కొత్త సెలవులను ఆమోదించొద్దని కార్ప్స్ కమాండర్లను ఆదేశించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి వెనక "ది రెసిస్టెన్స్ ఫ్రంట్' హస్తం ఉన్నట్లు భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఇది పాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ. దీన్ని భారత ప్రభుత్వం గతంలోనే ఉగ్ర సంస్థగా ప్రకటించింది.

## మరోసారి మాస్కోకు ట్రంప్ ప్రతినిధి..!



ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే అంశంపై చర్చలు జరిపేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ మాస్కోకు వెళ్లారు. ఈ విషయాన్ని ఇంటర్‌ఫాక్స్ న్యూస్ ఏజెన్సీ ధ్రువీకరించింది. ఈ పర్యటనలో భాగంగా ఆయన రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యే అవకాశం ఉంది. దీనిని ఇప్పటి వరకు క్రెమ్లిన్ వర్గాలు ధ్రువీకరించలేదు.

మరోవైపు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ స్పందిస్తూ.. యుద్ధానికి ముగింపు పలికేలా.. అమెరికాతో ఒప్పందం చేసుకోవడానికి మాస్కో సిద్ధంగా ఉందని ప్రకటించారు.

కొన్ని అంశాలు పరిష్కారం కావాల్సి ఉందన్నారు. అమెరికా అధ్యక్షుడు సరైన మార్గంలో ఆలోచించడం వల్లే.. ప్రస్తుతం సవ్య దిశలో ప్రయాణిస్తున్నామన్నారు. యుద్ధానికి పరిష్కారం కోసం ఇప్పటికే విట్కాఫ్ మూడు సార్లు మాస్కోను సందర్శించారు. ఫిబ్రవరి 11, మార్చి 13, ఏప్రిల్ 11న ఆయన పుతిన్‌తో మాట్లాడారు. ఈ చర్చల్లో చెప్పుకోదగ్గ స్థాయిలో పురోగతి కనిపిస్తోందని నిన్న ట్రంప్ పేర్కొన్నారు.

**మాస్కోలో కారుబాంబు పేలుడు.. జనరల్ మృతి**

సైన్యంలో అత్యంత కీలకమైన పదవిలో ఉన్న ఓ జనరల్ కారు బాంబు పేలుడులో ప్రాణాలు కోల్పోయారు. రష్యా ఆర్మీ ఆపరేషన్స్ డైరెక్టరేట్‌లో డిప్యూటీ చీఫ్‌గా పనిచేస్తున్న యారొస్లోవ్ మొస్కాలిక్‌గా ఆయన్ను గుర్తించారు. కారు పక్కనే ఉంచిన ఓ గ్యాస్ సిలిండర్‌లో బాంబును పెట్టి దానిని రిమోట్ సాయంతో పేల్చేసినట్లు గుర్తించారు.

కానీ, ఈ దాడికి కారణం ఎవరో కచ్చితంగా తెలియరాలేదు. రష్యా సైన్యం నిర్వహించే ప్రధాన ఆపరేషన్ల విషయంలో డైరెక్టరేట్ చీఫ్‌కు యారొస్లోవ్ సహాయకారిగా ఉంటారు. ప్రస్తుతం ఉక్రెయిన్ యుద్ధంలో కూడా ఆయనది చాలా కీలకపాత్ర.

## ప్రభుత్వం ఏం చర్యలు తీసుకున్నా పూర్తి మద్దతిస్తాం: రాహుల్ గాంధీ



భారతీయులందరూ ఐక్యంగా ఉండటం అవసరమని.. తద్వారా ఉగ్ర చర్యలను, వారి లక్ష్యాలను దీటుగా ఎదుర్కోవచ్చని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని విపక్షాలన్నీ ముక్తకంఠంతో ఖండించాయని, దీనిపై ప్రభుత్వం ఏం చర్యలు తీసుకున్నా తాము మద్దతిస్తామని స్పష్టం చేశారు. శ్రీనగర్‌లో పర్యటించిన రాహుల్.. లెఫ్టినెంట్ గవర్నర్, సీఎంతో భేటీ కావడంతోపాటు ఉగ్రదాడి బాధితులను కలిసి భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు.

"సమాజాన్ని విభజించడం, సోదరుల మధ్య తగాదాలు సృష్టించడమే ఉగ్రవాదుల పని. ఈ ఉగ్రచర్యను జమ్మూ కశ్మీర్ మొత్తం ఖండించింది. వీరికి యావద్దేశం పూర్తి మద్దతుగా నిలిచింది. భారతీయులంతా ఐక్యంగా ఉండటం ఎంతో ముఖ్యం. అప్పుడే ఉగ్ర చర్యలను, వారి ప్రయత్నాలను దీటుగా ఎదుర్కోగలం. కశ్మీర్‌తోపాటు దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన వారిపై కొందరు దాడులు చేయడం అత్యంత బాధాకరం. మనందరం ఐక్యంగా ఉండి ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలి. లెఫ్టినెంట్ గవర్నర్, ముఖ్యమంత్రితోనూ భేటీ అయ్యా. ఏం జరిగిందో వారు వివరించారు. మా పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని వారిద్దరికీ హామీ ఇచ్చా" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

**వరుస సమీక్షలతో ఆర్మీ చీఫ్..**

భారత ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కశ్మీర్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాతోనూ భేటీ అయ్యారు. సరిహద్దులో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులను ఆయనకు వివరించినట్లు సమాచారం. శ్రీనగర్, ఉదంపుర్‌లో పర్యటించిన ఆర్మీ చీఫ్.. కశ్మీర్ లోయలోని ఆర్మీ కమాండర్లు, ఇతర భద్రతా ఏజెన్సీల ప్రతినిధులతో చర్చలు జరిపారు. కాల్పుల విరమణ ఒప్పందానికి పాకిస్థాన్ సైన్యం తూట్లు పొడుస్తున్న వేళ ఈ వరుస సమీక్షలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

### నేషనల్ హెరాల్డ్ కేసు సోనియా, రాహుల్‌కు

## నోటీసులు ఇచ్చేందుకు కోర్టు నో



దిల్లీ: నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలకు నోటీసులు ఇవ్వాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) దిల్లీ కోర్టును ఆశ్రయించింది. కాగా న్యాయస్థానం దీనికి నిరాకరించింది. కొత్త చట్ట నిబంధనల ప్రకారం నిందితులను విచారించకుండా ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని.. కాబట్టి విచారణకు హాజరయ్యేలా వారికి నోటీసులు ఇవ్వాలని ఈడీ కోరింది. ఈ విషయంలో తాము ఏమీ దాచట్లేదని.. ఈ కేసు విచారణకు ముందు అభిప్రాయాన్ని వ్యక్తం చేయడానికి గాంధీ కుటుంబానికి అవకాశమిస్తున్నామని ఈడీ అధికారులు తెలిపారు. నోటీసులు ఇచ్చే ముందు, ఏదైనా ఆర్డర్‌ను జారీ చేసేముందు అందులో ఏదైనా లోపం ఉందా అనే విషయాన్ని న్యాయస్థానం పరిక్షించాల్సి ఉంటుందని ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ విశాల్ గోగ్నే అన్నారు. ఛార్జిషీట్‌లో సరైన పత్రాలు లేవని.. ఆ పత్రాలను దాఖలు చేయాలని ఈడీ అధికారులను న్యాయమూర్తి ఆదేశించారు. వాటిని పరిక్షించిన అనంతరం నోటీసుల జారీపై నిర్ణయం తీసుకుంటామన్నారు.

ఈ కేసు విచారణను మే 2వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు కోర్టు పేర్కొంది. 'నేషనల్ హెరాల్డ్' మనీలాండరింగ్ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ .. అందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహ పలువురి పేర్లను పేర్కొంది.

ఇప్పటికే ఈ కేసుతో ముడిపడి ఉన్న ఆస్తుల స్వాధీనానికి నోటీసులు జారీ చేసిన ఈడీ అధికారులు.. తాజాగా కాంగ్రెస్ ఎంపీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు ఆ పార్టీ నేతలు శామ్ పిట్రోడా, సుమన్ దుబే పేర్లతో దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లయింట్ దాఖలు చేశారు. దీనిపై కోర్టు విచారణ చేపట్టింది.



# మైనారిటీల సంక్షేమానికి ప్రాధాన్యత

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలోని మూడవ బ్లాక్ సమావేశపు భవనంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మైనారిటీల స్వయం ఉపాధి కోసం రాయితీతో కూడిన బ్యాంకు రుణాల మంజూరు ప్రక్రియకు సంబంధించిన ఆన్లైన్ బెనిఫిషియరీ మేనేజ్మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టం( ఓబిఎంఎంఎస్ ) వెబ్ సైట్ ను మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ తో కలిసి మంత్రి ఫరూక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి నేటి వరకు, దివంగత ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రులు సారథ్యంలో రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమానికి కృషి చేయడం జరిగిందన్నారు. వేలాది మసీదులు, దర్గాలు, కబరిస్థాన్లు, చర్చిలు తదితర మైనారిటీ ప్రాధాన్యత నిర్మాణాలకు కోట్లాది రూపాయలను ఖర్చు చేసిన ఘనత తమదేనని పేర్కొన్నారు.గతంలో తమ ప్రభుత్వం మంజూరు చేసిన మైనారిటీ సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను పూర్తి చేయకుండా వైసిపి గత ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్య ధోరణితో మైనారిటీలను చిన్నచూపు చూసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాము ఇచ్చిన హామీల మేరకు మైనారిటీల సంక్షేమానికి ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా కార్యాచరణతో కూడిన చర్యలను చేపట్టడం జరిగిందని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని ఇమాములు, మౌజన్లు, పాస్టర్లకు పెండింగ్లో ఉన్న గౌరవ వేతనం చెల్లింపులను కూటమి ప్రభుత్వం మంజూరు చేసి వారి వారి బ్యాంకు ఖాతాల్లో ఆన్లైన్ ద్వారా నేరుగా జమ చేసినామని, మైనార్టీల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా చూసిందే తప్ప, వారి సంక్షేమం కోసం పైసా విదిల్చలేదని మంత్రి ధ్వజమెత్తారు.

ఇందుకోసం బడ్జెట్లో రూ. 169.50 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ఇన్దుకు దాదాపు సమానంగా రూ. 173.02 కోట్ల బ్యాంకులు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని, మొత్తం రూ.342.52 కోట్లు అర్హులైన మైనారిటీల స్వయం ఉపాధికి ఖర్చు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# సంక్షేమం... అభివృద్ధి కూటమి ధ్యేయం

● కూటమి ప్రభుత్వం సమష్టిగా పని చేస్తుంది.. ప్రజలకు ఉపయోగపడుతుంది ● అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడమే మా లక్ష్యం ● పిఠాపురంలో 9 నెలల్లోనే రూ. 100 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టాం

● పిఠాపురం ప్రజల రక్షణ మా బాధ్యత ● శాంతిభద్రతల విషయంలో రాజీ పడేదే లేదు

● పిఠాపురంలో 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



రైల్వే వంతెన నిర్మాణం కూడా కేంద్ర సహకారంతో త్వరలో పూర్తి చేస్తాం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమి ప్రభుత్వం సమష్టిగా పని చేస్తుందని, ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళుతుందని ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అన్ని రంగాల్లోనూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడమే లక్ష్యంగా గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకంలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కలిసి ముందుకు సాగుతున్నామన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు శుక్రవారం పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం పిఠాపురం ఏరియా ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించే పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పిఠాపురంలో 9 నెలల్లోనే రూ.100 కోట్లపైగా అభివృద్ధి పనులు ప్రారంభించాం. ఎన్నికల ప్రచార సమయంలో పిఠాపురం ప్రజల కోరిక మేరకు 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చాం. ఆ హామీని నెరవేర్చే నిమిత్తం తొమ్మిది నెలల్లోనే రూ.34 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశాం. అదే విధంగా మాతాశిశు రెండు కొత్త బ్లాకులు, ఓపీ వార్డు, మార్చురీ వార్డు, డయాలసిస్, బ్లడ్ బ్యాంక్, ఆధునాతన మెషీన్లు అందుబాటులోకి తీసుకురానున్నాం. ఆసుపత్రిలో నూతనంగా డెర్మటాలజీ, ఈఎన్టీ, ఆప్తమాలజీ, రేడియాలజీ, పిల్లల విభాగాలు ఏర్పాటు చేసి అందుకు సంబంధించి 66 కొత్త పోస్టులు మంజూరు చేశాం. ఈ ఆసుపత్రి ద్వారా పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని 3 లక్షల మంది ప్రజలతోపాటు చుట్టు పక్కల ఆరు మండలాల ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందుతుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మాట నిలుపుకొనే ప్రభుత్వం. గతంలో గొల్లప్రోలు సభలో ఇచ్చిన హామీ మేరకు, నేడు ఉప్పాడ కొత్తపల్లి మండలంలో సామాన్య ప్రజలు తక్కువ ఖర్చుతో వివాహాలు జరుపుకొనేందుకు వీలుగా రూ.2 కోట్ల అంచనా వ్యయంతో టిటిడి కళ్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన చేశాము. నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం. ఈ కళ్యాణ మండపం ద్వారా చుట్టు పక్కల గ్రామాలలో సుమారు పది వేల కుటుంబాలకు అతి తక్కువ రుసుముతో వివాహాది శుభకార్యాలు చేసుకునే సౌకర్యం లభిస్తుంది. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీ మేరకు చేబ్రోలు గ్రామంలోని 150 సంవత్సరాల చరిత్ర కలిగిన సీతారామస్వామి దేవాలయంలో హరికథలు, చిన్న చిన్న కార్యక్రమాలు చేసుకునేందుకు వీలుగా రూ. 48 లక్షల అంచనా వ్యయంతో కాలక్షేప మందిరం నిర్మాణానికి శంకుస్థాపన చేశాం. దీని ద్వారా దేవాలయానికి విచ్చేసే వేలది మంది భక్తులకు ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. గొల్లప్రోలు మండలంలోని సుమారు 225 సంవత్సరాల చరిత్ర కలిగిన సీతారామస్వామి దేవాలయంలో ప్రాకార మండప నిర్మాణానికి రూ . 1 కోటి 32 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశాం. దీని ద్వారా దేవాలయానికి వచ్చే వేలాది మంది భక్తులకు సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి.

**ఉచిత టార్పాలిన్లతో రైతులకు అండ**

2024–25 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బీసీలు, కాపు వర్గాల్లోని ఈడబ్ల్యూఎస్ వర్గాల మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ఉచిత ప్రాథమిక కుట్టు మిషన్ల శిక్షణ పథకాన్ని ప్రారంభించింది. శిక్షణ ఎంపికైన వారికి కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నాం. ఈ పథకంలో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలోని 3,456 మంది మహిళలకు రూ. 8.64 కోట్ల విలువైన కుట్టు మిషన్లను ఈ రోజు పంపిణీ చేశాం. అకాల వర్షాల ప్రభావం నుంచి రైతులను ఆదుకునేందుకు, పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని చిన్న, సన్నకారు రైతుల ధాన్యాన్ని రక్షించేందుకు రూ. 26 లక్షల వ్యయంతో 2 వేల టార్పాలిన్లను రైతులకు ఉచితంగా అందజేశాం. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రైతుల సమయాన్ని, ఖర్చులను తగ్గించే లక్ష్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను అందిస్తున్నాం. ఈ మేరకు పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని రైతులకు రోటోవేటర్లు, పవర్ టిల్లర్లు, స్ప్రేయర్లు తదితర పరికరాలను పంపిణీ చేశాం. ఈ కార్యక్రమం ద్వారా సుమారు 25 వేల మందికి ప్రయోజనం కలిగేలా చేయగలిగాం.

**ఉపాధి పనుల ద్వారా 5 వేల మంది శ్రామికులకు ఉపాధి**

పిఠాపురం నియోజకవర్గం పరిధిలోనే ఉపాధి హామీ పథకం ద్వారా రూ.18.02 కోట్ల విలువ గల 31 కిలోమీటర్ల పొడవైన 276 సిమెంట్ రోడ్లు, రూ. 3 కోట్ల వ్యయంతో నిర్మించిన 5 కిలోమీటర్ల మేర బీటీ రోడ్లు, రూ. 8.68 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన 431 గోకులాలను నేడు ప్రారంభించాము. ఈ పనుల ద్వారా సుమారు 5000 మంది ఉపాధి శ్రామికులకు పని అందించాం. ఉపాధి హామీ పథకం పనుల ద్వారా సుమారు 20 గ్రామాలను ప్రధాన రహదారులకు అనుసంధానం చేశాం. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద అప్రూవ్ చేసి మంజూరైన రూ. 21.58 కోట్ల విలువైన రహదారి పనులు త్వరితగతిన పూర్తి చేస్తాము. ఈ పనుల ద్వారా 12 గ్రామాలకు ప్రధాన రహదారుల మధ్య అనుసంధానం ఏర్పడుతుంది. గౌరవప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం సకాలంలో రాష్ట్రాలకి నిధులను సమకూర్చడం వల్ల ఇన్ని రకాల అభివృద్ధి పనులు చేయగలుగుతున్నాము.

పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని జగ్గయ్యచెరువు ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. ఆ ప్రాంతంలో మంచినీటి చెరువు తీర్చిందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. పారిశుధ్యం, డ్రైన్లు, మురుగు నీటి నిర్వహణ పనులను చేపట్టనున్నాము. పిఠాపురం నియోజకవర్గంలో రక్షిత త్రాగు నీటి సరఫరా, రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణం, వీధి దీపాల నిర్వహణ, పార్కుల అభివృద్ధి కొరకు పిఠాపురం మున్సిపాలిటీ కి రూ.3 కోట్లు, గొల్లప్రోలు నగర పంచాయతీకి కోటి రూపాయల నిధులు మంజూరు చేశాం. నేడు శ్రీకారం చుట్టిన రూ. 100 కోట్ల విలువగల పనుల ద్వారా పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని రెండు లక్షల మంది ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. సుమారు 25 వేల మందికి ఉపాధి లభిస్తుంది. ప్రధాని నరేంద్ర మోదీ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం. ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వం. పిఠాపురం రైల్వే వంతెన నిర్మాణం పిఠాపురం ప్రజల చిరకాల కోరిక. ఈ అంశాన్ని కేంద్ర మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ గారి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే మంజూరు చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ ముందుకు వెళ్తుంది. పిఠాపురం ప్రజల రక్షణ మా బాధ్యత. శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని కఠినంగా వ్యవహరించాలని ఇప్పటికే పోలీసు అధికారులకు కూటమి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది అన్నారు.

**రూ. 8.64 కోట్ల విలువైన కుట్టు మిషన్ల పంపిణీ**

అంతకు ముందు పిఠాపురం నియోజకవర్గ స్థానిక అంబేద్కర్ భవన్ లో ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ , శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన 3,456 మంది మహిళలకు రూ. 8.64 కోట్ల విలువైన కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అనంతరం పిఠాపురం నియోజకవర్గ పరిధిలో 1.46 కోట్ల విలువైన వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులకు పంపిణీ చేశారు. రైతులకు సబ్సిడీ ద్వారా పంపిణీ చేసిన యంత్రాల్లో డ్రోన్లు, పవర్ టిల్లర్లు, టార్పలిన్లు, రోటావేటర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు ఇందులో ఉన్నాయి.

# జగన్ ఖబడ్దార్ : విజయవాడ ఎంపి కేశినేని చిన్నీ మాస్ వార్నింగ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వున్నాడనే భరోసాతో, ఆయన విజన్ పై వున్న నమ్మకంతో అమెరికాలో సంపాదించిన డబ్బులతో రాష్ట్రాభివృద్ధి కోసం పెట్టుబడులు పెట్టి పరిశ్రమల స్థాపించటానికి వస్తున్న ఎన్.ఆర్.ఐలపై అసత్య ఆరోపణలతో బురద చల్లటానికి ప్రయత్నిస్తే సహించేదిద లేదు..ఖబడ్దార్ అంటూ వులివెందుల ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ ను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ఎన్.ఆర్.ఐలకు నేనున్నాంటూ భరోసా ఇచ్చారు. ఎన్.ఆర్.ఐలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా రాష్ట్ర ప్రభుత్వంతో పాటు అన్ని విధాలుగా తాను కూడా సహకారం అందిస్తానని తెలిపారు. ఎన్.ఆర్.ఐ లతో పాటు ఇతర పారిశ్రామికవేత్తలు ఎపిలో పెట్టుబడులు పెట్టడానికి ఎలాంటి సంకోచం లేకుండా ముందుకు రావాలని ఆహ్వానించారు. ఎపి పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం తరవున ఆహ్వానం పలికారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్న ఎన్.ఆర్.ఐలను వెనక్కి పంపించేందుకు వైసిపి ఎమ్మెల్యే జగన్ అండ్ బ్యాచ్ చేస్తున్న అసత్య ఆరోపణలను ఖండిస్తూ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో జగన్ చేసిన అవినీతి, కుంభకోణాలు బయటపడతాయనే భయంతో ప్రజల దృష్టి మరల్చేందుకు జగన్ అండ్ బ్యాచ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్న ఎన్.ఆర్.ఐ లను వెనక్కి పంపించేందుకు అసత్య ఆరోపణలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తన ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి ఒక కంపెనీ కూడా తీసుకురావటం చేతకానీ జగన్ కి తెలిసింది డ్రామాలు ఆడటం ఒక్కటే అంటూ ఎద్దేవా చేశారు. ఇప్పుడు రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను వెనక్కి పంపించేందుకు ఆ కంపెనీలపై అసత్య ఆరోపణలు చేయటం జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ డ్రామా కంపెనీ ఒక పని గా పెట్టుకుందన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పదవీబాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో పరిశ్రమలకు 7 లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీకి వచ్చాయన్నారు. భారీ పెట్టుబడులు రాష్ట్రానికి రావటంతో ప్రజలకు ఉపాధి ఉద్యోగావకాశాలు మెరుగైయ్యాయని తెలిపారు.. రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్న క్రమంలో వాటిని అడ్డుకునేందుకు వులివెందుల ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ రెడ్డివికృత చేష్టలు, చర్యలకు పాల్పడుతున్నాడని మండిపడ్డారు.. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులతో రాష్ట్రం స్వర్ణాంధ్ర దిశగా ప్రయాణిస్తుంటే ఎప్పుడు కుట్రలు, కుతంత్రాలతో రాజకీయాలు నడిపే వులివెందుల జగన్ రెడ్డి మరో కుట్రకు తెరదీశాడన్నారు.జగన్ తన హయంలో ఒక పరిశ్రమను తీసుకురాకపోగా, పెట్టుబడుల కింద విశాఖలోని శారద పీఠానికి 15 ఎకరాలు రూ.15 లక్షలకే, వైజాగ్ లోని మధురవాడలో రూ.1,500 కోట్లు విలువ చేసే 97.30 ఎకరాల భూమిని రూ.187 కోట్ల కే రియల్ ఎస్టేట్ కంపెనీ అయిన మాజీ మంత్రి కొట్టు బ్రదర్స్ కంపెనీ బి.ఆర్.పి.ఎల్ (గతంలో కంపెనీ పేరు ఎన్.సి.సి) కి, వీరితో పాటు హెట్రో కంపెనీకి 81 ఎకరాలు రూ.20 కోట్లకే ఇచ్చినట్లు వెల్లడించారు. జగన్ కోట్ల రూపాయలు విలువ చేసే భూముల్ని అతి తక్కువ ధరకే ఇచ్చిన శారద పీఠం, రియల్ ఎస్టేట్ కంపెనీలు పెట్టుబడులు తెస్తాయా అంటూ జగన్ అండ్ బ్యాచ్ సమాధానం చెప్పాలంటూ ఎంపి కేశినేని శివనాథ్ సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రానికి పరిశ్రమలు రావాలి..పెట్టుబడులు తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజాప్రతినిధులందరూ కృషి చేస్తుంటే, రాష్ట్రానికి రాబోయే పెట్టుబడులు వెనక్కివెళ్లిపోయే విధంగా జగన్ డ్రామాలు నడిపిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఒక దొంగ, అందుకు జగన్ ఎప్పుడు ఎదుటి వారిని దొంగగా చిత్రీకరించటానికి ప్రయత్నం చేస్తుంటాడన్నారు. ఏ విదేశీ కంపెనీ అయినా పెట్టుబడి పెట్టాలంటే ముందుగా పరిశ్రమ స్థాపించబోయే రాష్ట్ర ప్రభుత్వంతో అగ్రిమెంట్ చేసుకుంటుంది. అగ్రిమెంట్ చేసుకున్న తర్వాత ఆఫీస్ ఏర్పాటు చేసుకోవటం జరుగుతుంది.అయితే జగన్ రెడ్డి తన బ్యాచ్ తోటి పరిశ్రమలు రాకముందే ఇక్కడ ఆఫీస్ లేదనే డ్రామాలు నడిపిస్తున్నాడన్నారు. ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్న తర్వాత ఒప్పందాల ప్రకారం కంపెనీలు కార్యాలయాలు ప్రారంభిస్తాయన్నారు. అంతవరకు కమ్యూనికేషన్ పాయింట్ కోసం ఎక్కడో ఒకచోట చిన్న ఆఫీస్ పెడతారన్నారు. పరిశ్రమలు పెట్టాలంటే ముందుగా భారీ స్థాయిలో కార్యాలయాలు నిర్మించరనీ, తాత్కలికంగా ఒక కార్యాలయం ఏర్పాటు చేసుకుంటారని తెలిపారు. అదే విధంగా ఉర్సా కంపెనీ వ్యవహరిస్తుందన్నారు.. ఈ కంపెనీ సి.ఈ.వో పి.కౌశిక్ గతంలో ఏర్పాటు చేసిన జోబాక్స్ కంపెనీ 400మిలియన్ డాలర్ల టర్నోవర్ కి చేరుకుందని, ప్రమోటర్ టి.జయశంకర్ హాల్ మార్క్ గ్రూప్ చైర్మన్. హాల్ మార్క్ గ్రూప్ కంపెనీ టర్నోవర్ 2.5 మిలియన్ డాలర్లగా వుందన్నారు. అలాగే మరో ప్రమోటర్ పి.సురేష్ ఎంటర్ ప్రెన్యూర్ గా మంచి పేరు సంపాదించుకున్నారని,. కేఆర్కే టెక్, షోహాన్ హోల్డింగ్స్, ఫస్ట్ కన్సల్టింగ్ గ్రూప్ సంస్థలను ఏర్పాటు చేసి దాదావు 75 మిలియన్ల డాలర్ల టర్నోవర్ కు చేరుకున్నారన్నారు. కె.హరీష్ ఎంటర్ ప్రెన్యూర్ గా కోయాంట్ సోల్యూషన్స్ , హ్యాజ్ గ్రానైట్స్ వంటివి ఎన్నో కంపెనీలు ఏర్పాటు చేసి వందలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించారని తెలిపారు. ఉర్సా కంపెనీ సీ.వోవో ఏ.సతీష్ క్లౌడ్ అండ్ ఏఐ టెక్నాలజీ నివుణుడిగా వున్నాడన్నారు..ఉర్సా కంపెనీలోని ప్రమోటర్లకు సుమారు రూ.3,700 కోట్లపైనే నెట్ వర్త్ వుందని. అంత నెట్ వర్త్ వున్న వ్యక్తులు ఎపిలో డేటా సెంటర్ పెట్టడానికి ముందుకి వస్తే ..వీళ్లకి 99 పైసలకే స్థలం ఇచ్చామని ఎమ్మెల్యే జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ విప్రచారం చేస్తుందని మండిపడ్డారు. దమ్ముంటే జగన్ 99 పైసలకే స్థలం కేటాయించినట్లు నిరూపించాలని సవాల్ విసిరారు. 56 ఎకరాల్లో 100ఎమ్.డబ్యూ. డేటా సెంటర్ ను రూ.5196 కోట్ల వ్యయంతో, 3.5 ఎకరాల్లో ఐటీ స్పేస్ కార్యాలయాన్ని రూ81 కోట్లు చెల్లించి 48 నుంచి 52 నెలల్లో 5 ఫేజ్ ల్లో పూర్తి చేయాలి. డేటా సెంటర్ కు ఎకరానికి రూ.లక్షల చొప్పున, ఐటీ ఆఫీసుకు ఎకరా రూ.1 కోటి చొప్పున భూమి కేటాయించారు. ప్రభుత్వ విధివిధానాల ప్రకారం ఈ సంస్థకు భూ కేటాయింపులు జరిగాయన్నారు.

# డిసెంబర్ 2026 నాటికి జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు పూర్తి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ సమస్యలను త్వరితగతి పరిష్కరించుకుని, ఆయా ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసేందుకు ఒక నిర్ధిష్ట కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు.. నేడు సచివాలయంలోని ఆర్ బీ శాఖ కార్యాలయంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అధ్యక్షతన జాతీయ రహదారులు, రైల్వే శాఖ ఉన్నతాధికారులతో 2 వ టాస్క్ ఫోర్స్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. గతంలో డిసెంబర్ లో నిర్వహించిన తొలి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం సందర్భంగా చర్చకు వచ్చిన అంశాలపై సాధించిన ప్రగతిని ఈ సందర్భంగా అధికారులను అడిగి మంత్రి తెలుసుకోవడం జరిగింది..

**జాతీయ రహదారుల ప్రాజెక్టులపై మంత్రి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ కమిటీ సమీక్ష**

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ, అటవీ క్లియరెన్స్ వంటి పెండింగ్ సమస్యలను పరిష్కరించుకుని నిర్ణీత కాల వ్యవధిలో జాతీయ రహదారులను పూర్తి చేయాలని అధికారులకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు.. తొలుత జాతీయ రహదారుల ప్రాజెక్టులు (నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (), కేంద్ర రోడ్లు, రవాణా, హైవే మంత్రిత్వశాఖ () ఆధ్వర్యంలో) జరుగుతున్న రహదారుల అభివృద్ధి పనులు వేగవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై టాస్క్ ఫోర్స్ కమిటీ చర్చించడం జరిగింది. తొలి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం సందర్భంగా చర్చకు వచ్చిన అంశాలపై సాధించిన ప్రగతిని అధికారులు మంత్రికి వివరించారు. గతంలో జాతీయ రహదారుల పనుల్లో భాగంగా సీనరేజీ ఛార్జీలు ముందస్తుగా చెల్లింపులు చేయడం జరిగేదని, ప్రస్తుతం బిల్లు వచ్చిన తర్వాత చెల్లించే వెసులుబాటు కాంట్రాక్టర్లు ఇవ్వడం జరిగిందని మంత్రికి తెలియజేశారు... జాతీయ రహదారులకు సంబంధించిన రోడ్ల మెటీరియల్, ఆయా రోడ్లపై వాడిన పక్షంలో దానిపై సీనరేజీ రాయిల్టీకి కూడా నిర్ణయం తీసుకోవడం జరిగింది.. అదే సమయంలో నేషనల్ హైవే ప్రాజెక్టులకు సంబంధించి ప్రత్యేక క్వారీలను ఇవ్వడానికి కూడా ప్రభుత్వం అంగీకరించదని అధికారులు తెలిపారు.

రాష్ట్రంలో జరుగుతున్న జాతీయ రహదారుల ప్రాజెక్టుల సంబంధించి ఇప్పటి వరకు మొత్తం 579 కి.మీ రోడ్ల భూసేకరణకు సంబంధించి 237 కి.మీ మేర భూసేకరణ పూర్తయ్యిందని తెలపడం జరిగింది. మిగిలిన భూసేకరణ కూడా త్వరితగతిన పూర్తి చేసి, రహదారుల నిర్మాణం వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. ఫారెస్ట్ క్లియరెన్స్ సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని అటవీ శాఖ అధికారులను ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. ప్రాజెక్టుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి సెక్రటరీ స్థాయిలో వారానికి ఒకసారి సమావేశాలు నిర్వహించుకుని, వచ్చే 3 నెలల్లో అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే విధంగా పనిచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్ బీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, అడిషనల్ సీసీఎల్ ఎ ఎన్. ప్రభాకర్ రెడ్డి, ఏపీ సీసీఎఫ్ రాహుల్ పాండ్, (ఆర్ బీ) శాఖ ఈఎన్సీ వి. రామచంద్ర, ప్రాంతీయ అధికారి ఆర్ కే సింగ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**రైల్వే ప్రాజెక్టులపై మంత్రి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ కమిటీ సమీక్ష**

2026 డిసెంబర్ నాటికి రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులు పూర్తి చేయాలనే లక్ష్యంతో, అధికార యంత్రాంగం పనిచేయాలని రైల్వే ఉన్నతాధికారులతో నిర్వహించిన టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులపై మంత్రి ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశంలో తొలి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై సాధించిన ప్రగతిపై మంత్రి సమీక్షించారు.. రాష్ట్రంలో చేపట్టిన వివిధ ఇండస్ట్రియల్ కారిడార్లకు సంబంధించి ఓర్వకల్లు, కృష్ణపట్నం పారిశ్రామిక పట్టణాలను రైల్వే లైన్లకు అనుసంధానం చేయవల్సిందిగా మంత్రి ఆదేశించారు. కర్నూలు జిల్లా బేతంచెర్ల లో రైల్వే సబ్ వే నిర్మాణాన్ని ప్రారంభించాల్సిందిగా రైల్వే అధికారులను ఆదేశించారు.. అనంతరం నడికుడి శ్రీకాళహస్తి, కోటిపల్లి నర్సాపురం, అమరావతి ఎర్రుబాలెం నూతన రైల్వే మార్గాల భూసేకరణ అంశాలపై అధికారులతో చర్చించడం జరిగింది..

రాష్ట్రంలో మంజూరైన అన్ని రైల్వే మార్గాలకు భూసేకరణ త్వరగా పూర్తి చేయాల్సిందిగా రెవెన్యూ అధికారులను ఆదేశించారు.. మంజూరు కాబడిన రైల్వే వంతెన పనులకు లెవల్ క్లోజర్ సర్టిఫికెట్ లను వెంటనే జారీ చేయాల్సిందిగా సంబంధిత జిల్లా కలెక్టర్ లను ఆదేశించడానికి ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది.. రైల్వే వంతెన పనుల్లో సమన్వయం కోసం మున్సిపల్, పంచాయితీ రాజ్ శాఖల అధికారులను విద్యుత్ శాఖ అధికారులను కమిటీలో సభ్యులుగా నియమించాలని నిర్ణయం తీసుకున్నారు.. కోరాపుట్ కొత్త వలస రైల్వే లైన్ అటవీ అనుమతుల మంజూరుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించడం జరిగింది. అమృత్ భారత్ లో మంజూరైన అన్ని రైల్వే స్టేషన్ లను ఈ సంవత్సరంలో పూర్తి చేయడానికి సంకల్పించారు.. నిర్మాణంలో ఉన్న అన్ని రైల్వే ప్రాజెక్టులను 2026 డిసెంబర్ లోగా పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకుని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిందిగా మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ బీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, సౌత్ సెంట్రల్ రైల్వే సీఈ సూర్యనారాయణ, ఈస్ట్ కోస్ట్ రైల్వే సీఈ శ్రీనివాస్, రైల్వే సేఫ్టీ ప్రాజెక్ట్స సీఈ, మనోజ్ కుమార్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.,

**గ్రీన్ ఫీల్డ్ పోర్టుల రోడ్లు రైల్వే అనుసంధానంపై మంత్రి సమీక్ష**

మారిటైమ్ బోర్డు ఆధ్వర్యంలో రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న 3 గ్రీన్ ఫీల్డ్ పోర్టులు రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టులకు సంబంధించిన కనెక్టివిటీ రోడ్లను జాతీయ రహదారులతో త్వరితగతిన అనుసంధానం చేయాలని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు.. ఈ సమీక్షా సమావేశంలో భాగంగా రాష్ట్రంలో మారిటైమ్ బోర్డుకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి పలు అంశాలపై మంత్రి ఆ శాఖ ఉన్నతాధికారులతో చర్చించడం జరిగింది.. రాష్ట్రంలోని పోర్టులతో నేషనల్ హైవేలు, రైల్వే లైన్లకు అనుసంధానంలో కొన్ని చోట్ల తలెత్తిన పెండింగ్ సమస్యలు పరిష్కరించడం ద్వారా సీ పోర్టుల నిర్మాణం సకాలంలో పూర్తికావడానికి తోడ్పాటందించినట్లువుతుందని ఈ సందర్భంగా మంత్రి అధికారులకు తెలియజేశారు..

మారిటైమ్ బోర్డు అధికారులు లేవనెత్తిన పలు పెండింగ్ అంశాలు, గ్రీన్ ఫీల్డ్ పోర్టులకు రహదారుల అనుసంధానం వంటి సమస్యలను సాధ్యమైనంత వేగంగా పరిష్కరించి, వాటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాల్సిందిగా మంత్రి ఆదేశించడం జరిగింది. అలాగే రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట ఓడరేవులకు రైల్వే లైన్ల పనులను కూడా త్వరితగతిన ప్రారంభించాల్సిందిగా అధికారులను మంత్రి ఆదేశించారు.. గ్రీన్ ఫీల్డ్ పోర్టులకు సంబంధించి పోర్టు రైల్వే సైడింగ్ కు సంబంధించి రైల్వే అధికారులతో చర్చించారు.. రామాయపట్నం పోర్టు రైల్వే సైడింగ్ కు సంబంధించిన పనులు వేగవంతం చేయవల్సిందిగా మంత్రి రైల్వే అధికారులను ఆదేశించారు.. మచిలీపట్నం, మూలపేట పోర్టులకు సంబంధించిన పోర్టు సైడింగ్స్ యొక్క ఇంజనీరింగ్ స్కేల్డ్ ప్లాన్స్ () అనుమతులు త్వరితగతిని ఇవ్వాలని రైల్వే అధికారులను మంత్రి ఆదేశించారు.. ఈ సమావేశంలో పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి ఆర్ యువరాజ్, మారిటైమ్ బోర్డు సీఈవో ప్రవీణ్ ఆదిత్య, మారిటైం బోర్డు సీఈ జీవీ రాఘవరావు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కొల్లేరు సరిహద్దులపై మళ్లీ పరిశీలించండి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కొల్లేరుపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కొల్లేరు సరిహద్దులపై మరోసారి పరిశీలన జరపాలని సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి జస్టిస్ బీఆర్. గవాయి ధర్మాసనం ఆదేశాలు ఇచ్చింది. కొల్లేరు వన్యప్రాణుల అభయారణ్యంపై తనిఖీ జరపాలని కేంద్ర సాధికార కమిటీకి సూచించింది. కొల్లేరులో ప్రైవేటు భూములను నోటిఫై చేయడంపై ప్రైవేటు మత్స్యకారుల సంఘం సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కొల్లేరు ప్రస్తుత స్థితిపై నివేదిక అందించాలని సీఈసీకి ఆదేశాలు ఇచ్చింది.

ఏపీ వెట్ ల్యాండ్ స్టేట్ అథారిటీ సుప్రీంకోర్టు ఆదేశాలను సరిగా అమలు చేస్తున్నారో లేదోనని నివేదిక ఇవ్వాలని చెప్పింది. కొల్లేరు సరిహద్దులను పరిశీలించాలి, నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు స్టాండింగ్ కమిటీ తీర్మానాలను, కొల్లేరు సరిహద్దులపై ఆర్ సుకుమార్ కమిటీ ఇచ్చిన నివేదికను పరిశీలించి సమస్యను పరిగణలోకి తీసుకొని పరిష్కరించాలని సూచించింది.

వన్యప్రాణుల సంరక్షణ చట్టంకు అనుగుణంగా కొల్లేరు వన్యప్రాణుల అభయారణ్యం నోటిఫై చేశారా ? కొల్లేరులో ఉన్న ప్రైవేటు భూ యజమానుల హక్కులను ఎలా సెటిల్ చేశారు ? 12 వారాల్లోగా సుప్రీంకోర్టులో నివేదిక అందజేయాలని ఆదేశాలు జారీ చేసింది. కాగా, ఆంధ్రప్రదేశ్ ఫిష్ ఫార్మర్స్ అసోసియేషన్ తరవున సుప్రీంకోర్టు న్యాయవాది తాడిమళ్ల గౌతమ్ కేసు దాఖలు చేశారు.

# ఉగ్రవాదుల దాడులను నియంత్రణ చేయడంలో మోడీ సర్కార్ విఫలం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భారత రాజ్యాంగ సంరక్షణ కోసం తమ పార్టీ నేతలు ఉద్యమిస్తున్నామని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఏప్రిల్ 9వ తేదీన అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ న్యాయపథ్‌పై నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఏపీలో ఈ న్యాయపథ్ ద్వారా వాస్తవాలను ప్రజలకు వివరిస్తామని అన్నారు. బీజేపీ సొంత రాజ్యాంగం అమలు చేస్తూ ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. ఏపీసీసీ ఎగ్జిక్యూటివ్ సమావేశం ఇవాళ(శుక్రవారం) విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో షర్మిల, కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. ఈ సదర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడుతూ... అన్నివర్గాల వారికి సమాన న్యాయం చేయాలనేది కాంగ్రెస్ సిద్ధాంతని ఉద్ఘాటించారు. 50 శాతం రిజర్వేషన్ ఎత్తి వేసి.. అవసరమైన మేరకు అమలు చేయాలని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమంగా తాము ప్రజల్లోకి వెళ్తామని అన్నారు. ఉగ్రవాదుల దాడులను నియంత్రణ చేయడంలో మోదీ ప్రభుత్వం విఫలమైందని ఆరోపణలు చేశారు. పర్యాటకులు చనిపోతుంటే.. అక్కడ ఉన్న భద్రత దళాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. అసలు దాడులు జరుగుతాయనే నిఘావర్గాల సమాచారం ఉందా లేదా అని ప్రశ్నించారు. పక్క దేశం వాళ్లు వచ్చి దాడులు చేస్తే అడ్డుకోలేరా అని షర్మిల నిలదీశారు.

# కృత్రిమ మేధ నేతృత్వంలోని పాలనకు సన్నాహాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కృత్రిమ మేధ నేతృత్వంలో రాష్ట్రంలో వేగంతోకూడిన సమర్ధవంతమైన పాలనకు రంగం సిద్ధం అవుతున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయసాధనకు అనుగుణంగా జాతీయ ఏఐ గవర్నెన్స్ మోడల్ గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలనే దిశగా రాష్ట్రం ముందుకు అడుగులు వేస్తున్నది. ఈ ఆశయ సాధనలో భాగంగా రెండు రోజుల నుండి రాష్ట్ర సచివాలయంలో నిర్వహిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్సఫర్మేషన్ వర్కుషావు శుక్రవారం విజయవంతంగా ముగిసింది. వాధ్వానీ సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్సర్మేషన్ భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ వర్కుషావులో 20 కి పైగా కీలక విభాగాల నుండి ఉన్నతాధికారులు, పరిశ్రమ నివుణులు మరియు డిజిటల్ ట్రాన్సఫర్మేషన్ ప్రతినిధులు కలిసి ప్రజా సేవా డెలివరీలో కృత్రిమ మేధ అమలు చేయడానికి ఒక రోడ్మ్యావు రూపొందించారు.రెండవ రోజు జరిగిన ఈ వర్కుషావులో 100 మంది ఏఐ ఛాంపియన్లు మరియు 200 క్యాటలిస్టులు వారి విభాగాల్లో డిజటల్ ఆవిష్కర్ణలను రూపొందించడానికి అవసరమైన ఇంటెన్సివ్ శిక్షణ కొనసాగింది. ప్రభుత్వం పూర్తిగా స్పాన్సర్ చేసిన ఈ పరివర్తన కార్యక్రమం మూడు దశల్లో నిర్వహించేలా రూపొందించబడింది. తరగతి గది శిక్షణ, ఆలోచన, అభివృద్ధి మరియు ఉన్నత స్థాయి జ్యూరీ ముందు తుది ప్రదర్శన ఇచ్చే విధంగా రూపొందించబడింది. ఈ 20 విభాగాలు సమిష్టిగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విధుల్లో దాదావు 80% ప్రాతినిధ్యం వహిస్తాయి, ఇది విస్తృత ప్రభావాన్ని నిర్ధారిస్తాయి. ఏఐ వ్యూహం మరియు అమలులో ఛాంపియన్లు ముందుంటారు, అయితే ఏఐ క్యాటలిస్టులు ప్రాజెక్ట్ అమలు, సహకారం మరియు సామర్థ్య నిర్మాణానికి మద్దతు ఇస్తారు. నివుణుల నేతృత్వంలో జరిగిన హ్యాండ్–ఆన్ సెషన్లు, జిఎస్టి చెల్లింపుల్లో జరిగే మోసం గుర్తింపు, డాక్టర్ పశు వంటి యాప్ల ద్వారా ఆరోగ్య విశ్లేషణ, మనుస్ ఏఐని ఉపయోగించి కాంట్రాక్ట్ విశ్లేషణ మరియు సహజ తెగులు నిఘా వ్యవస్థ వంటి వ్యవసాయ అనువర్తనాలు వంటి వాస్తవ ప్రపంచ వినియోగ కేసులపై దృష్టి సారించడం జరిగింది. –కిరణాలను ఉపయోగించి న్యుమోనియా గుర్తింపు కోసం ఆరెంజ్ వంటి నో–కోడ్ సాధనాలను ప్రదర్శించారు. యొక్క కమల్ దాస్ విద్య మరియు ఆరోగ్య డేటా విశ్లేషణలలో సామర్థ్యాన్ని ప్రదర్శించగా, పరితోష్ ఆనంద్ ప్రభుత్వ రంగ దత్తత కోసం ప్లేబుక్ గురించి చర్చించారు. ఆవిష్కరణ రూపకల్పనలో సమస్యకు ప్రాధాన్యత ఇచ్చే మనస్తత్వాన్ని అవలంబించాలని సుధీర్ అగర్వాల్ అధికారులను కోరారు. వాణిజ్య పన్నుల చీఫ్ కమిషనర్ ఎ. బాబు సాధనాల దుర్వినియోగాన్ని నివారించడానికి అక్షరాస్యత అవసరాన్ని నొక్కిచెప్పారు మరియు చేతితో రాసిన టెక్స్ట గుర్తింపు మరియు భద్రతా చట్టాలను వివరించారు. రాష్ట్రంలో నూతన ఆవిష్కరణ, సహకారం మరియు పౌర–కేంద్రీకృత ఫలితాలలో ముందుకు పోయే దిశగా డిజిటల్ గవర్నెన్స్ విప్లవానికి ఆంధ్రప్రదేశ్ వునాది వేసేలా ఈ వర్కుషావును నిర్వహించడం జరిగింది. ఛాంపియన్ ప్రోగ్రామ్ ఈ లక్ష్యసాధన దశలోగా సాగనుంది, వేగంతో కూడిన సమర్థవంతమైన పాలనతో దేశంలోని మిగిలిన ప్రాంతాలకు ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలిచే విధంగా ఈ కార్యక్రమం ఎంతో దోహదపడనుంది.



సమయం లేదు.. సంధి లేదూ..! ఉన్నది ఒక్కటే మార్గం.. యుద్ధం! ఇక ఇంతకుమించి మరో ఆలోచన చేస్తే.. ఇంకెన్ని ప్రాణాలు పోతాయో లెక్కపెట్టుకుంటూ ఉండాల్సిందే! కశ్మీర్ కోసం మొదటి యుద్ధం జరిగి 75 సంవత్సరాలు దాటింది.. మధ్యలో పాకిస్తాన్ ఎన్నోసార్లు నియంత్రణ రేఖ దాటింది. రెండు సార్లు యుద్ధం కూడా జరిగింది.. ఇన్ని జరిగినా.. POK గురించి ఆలోచిస్తూ కూర్చోవాల్సిందేనా..? POKని తిరిగి స్వాధీనం చేసుకోవాల్సిందే..! ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు..? తమ దేశంలోకి వచ్చి దాడి చేసినందుకు గాజాలోకి వెళ్లి మరీ ఉగ్రవాదులను ఏరేస్తోంది ఇజ్రాయెల్. మరి, పాకిస్తాన్ ఆక్రమించుకున్న POKలోకి ఇండియా వెళ్లలేదా..? విరిగిన కశ్మీర్ కోసం 'ఆపరేషన్ విజయ కశ్మీర్' చేపట్టలేదా..? మరిన్ని వివరాలలోకి వెళితే....

# విషం కక్కుతున్న దాయాదికి గుణపాఠం

## ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ కఠిన నిర్ణయాలు
## విసా జారీతో పాటు సింధూ జలాల పంపకాలపైనా ఆంక్షలు
## ఆక్రమిత కాశ్మీరు స్వాధీన పరిచేంత వరకు నిర్ణయాలు అమలు

కశ్మీర్ వ్యవహారం ఫైనల్ స్టేజ్కు చేరుకోబోతుందా%ౌ%? పరిస్థితులు చూస్తుంటే.. అలాగే కనిపిస్తోంది. త్వరలోనే పాక్ ఆక్రమిత కశ్మీర్తో సహా కశ్మీర్ అంశంలో పాకిస్తాన్కు భారత బుద్ధి చెప్పే తరుణం ఆసన్నమయ్యింది. ఎందుకంటే, ఎంతో కాలంగా భారతీయులు గుండెల్లో రగులుతున్న మంట ఇది. మన భూభాగాన్ని మనం స్వాధీనం చేసుకోలేని పరిస్థితి ఎందుకొచ్చిందో తెలియని ప్రశ్న ఇది. ప్రపంచంలో రెండు యుద్ధాలు సరిగ్గా ఇదే కారణం కోసం జరుగుతున్నాయి.

**పాక్ ఉగ్రవాదానికి అడ్డాగా మారిన పాకిస్తాన్ ఆక్యుపైడ్ కశ్మీర్ :** హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్లోకి వచ్చి దాడి చేసినందుకు గాజాలోకి వెళ్లి మరీ ఉగ్రవాదులను ఏరేస్తోంది ఇజ్రాయెల్. రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్ చేస్తున్న వ్యూహాలను తిప్పికొట్టడానికి రష్యా యుద్ధం చేస్తుంది. ఈ యుద్ధాలకు అగ్ర రాజ్యం అమెరికా సైతం ఏదో ఒక సైడ్ తీసుకోవాల్సి వచ్చింది. చివరికి యుద్ధం ఎవరు మొదలుపెట్టారో వారికే సపోర్ట్ చేస్తోంది కూడా. ఈ రెండు యుద్ధాల్లోనూ స్పష్టంగా కనిపిస్తున్న అంశం.. తమ సార్వభౌమత్వానికి ప్రమాదం వస్తుందనే భావన.

**కశ్మీర్ విషయంలో భారత్ మంచి చేసిందన్న జైశంకర్ :** నిజానికి, %ూశీఖ% కేంద్రంగా భారత్ను ఇబ్బందిపెట్టడానికి అంతర్జాతీయ వేదికలను పాకిస్తాన్ ఎక్కువగా ఉపయోగిస్తోంది. కశ్మీర్ అంశాన్ని శాంతి చర్చలతో పరిష్కరించాలని పాక్ ప్రధాని ఇటీవల భారత్ను పిలుపునిచ్చారు. కశ్మీర్ అంశంలో ఇప్పుడు భారత్ ఆలోచన ఏంటి అనేది తెలుసుకోవాలని అనుకున్నారో ఏమో గానీ.. పాక్ ప్రధాని వ్యాఖ్యల తర్వాత.. భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ లండన్లో ఓ కార్యక్రమానికి అటెండ్ అవ్వగా.. అక్కడ ఒక పాకిస్తాన్ జర్నలిస్ట్%ౌ% మంత్రి జైశంకర్ను ఉద్దేశించి ప్రశ్న అడిగారు.

**పీఓకేని భారత్కు తిరిగిస్తే కాశ్మీర్ సమస్య తీరినట్లేనని వెల్లడి :** అయితే, ఈ ప్రశ్నలో పాక్ జర్నలిస్ట్ విచిత్రమైన వాదన చేశారు. కశ్మీర్ను భారత్ చట్టవిరుద్ధంగా ఆక్రమిస్తుందని అన్నారు. అందుకే, కశ్మీరీలు భారత్కు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్నారని ఆరోపించారు. ఇక, "కశ్మీర్లో శాంతి ఒప్పందం కోసం అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ సహాయం తీసుకుంటారా..? ప్రధాని మోదీ.. ట్రంప్కు మంచి స్నేహితుడే కాబట్టి, ఆ దిశగా ఏమైనా ప్రయత్నాలు జరగొచ్చా..?" అంటూ పాకిస్తాన్ టోన్లో సదరు జర్నలిస్ట్ ఆసక్తికర ప్రశ్నను లేవనెత్తారు. అయితే, జర్నలిస్ట్ ఉద్దేశం అర్థమైన మంత్రి జైశంకర్ అంతే స్పష్టంగా ఆన్సర్ ఇచ్చారు.

**మొదటి అడుగు ఆర్టికల్ 370ని తొలగించడం :** లండన్కు చెందిన థింక్ ట్యాంక్ 'చాథమ్ హౌస్'లో జరిగిన ఈ కార్యక్రమంలో.. కశ్మీర్ సమస్యకు పరిష్కారం ఏంటనే అంశంలో మంత్రి జైశంకర్ 'టిట్ ఫర్ ట్యాట్'లా సమాధానం ఇచ్చారు. భారత ప్రభుత్వం ఇప్పటి వరకూ కాశ్మీర్ విషయంలో చాలా మంచి పనులే చేసిందని అన్నారు. అలాగే, కశ్మీర్లో ఇప్పటికే చాలా సమస్యలు పరిష్కరించామని తెలిపారు. అందులో మొదటి అడుగు ఆర్టికల్ 370ని తొలగించడమనీ.. కాశ్మీర్లో వృద్ధి, ఆర్థిక కార్యకలాపాలు, సామాజిక న్యాయాన్ని పునరుద్ధరించడం రెండవ అడుగనీ.. భారీగా పెరిగిన ఓటింగ్తో ఇటీవల ఎన్నికలు నిర్వహించడం మూడవ అడుగని అన్నారు. ఇక, చట్టవిరుద్ధంగా పాకిస్తాన్ ఆక్రమించిన 'కాశ్మీర్లోని దొంగిలించిన భాగాన్ని' భారతదేశానికి తిరిగి ఇచ్చిన తర్వాత కాశ్మీర్ సమస్య "పరిష్కరించబడినట్లే" అని జైశంకర్ స్పష్టం చేశారు. " దీని కోసమే అంతా ఎదురుచూస్తున్నారనీ.. పీఓకే భారత్ ఆధీనంలోకి వచ్చేస్తే.. కశ్మీర్ సమస్య పరిష్కరం అయినట్లేనని.." అన్నారు.

**"పాకిస్తాన్ ఆక్యుపైడ్ కశ్మీర్ భారతదేశంలో భాగం..**అయితే, పీఓకే భారత్ ఆధీనంలోకి ఎప్పుడొస్తుందనేదే ఇప్పుడు బిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ గురించి గతంలో భారత్ కూడా పలుమార్లు స్పందించింది. ప్రధాని మోడీతో సహా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పలువురు బడా నేతలు.. "%ూశీఖ% భారతదేశంలో భాగమనీ.. భారత్ దానిని తీసుకొని తీరుతుందని" అన్నారు. జమ్మూ కశ్మీర్, లడఖ్ కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించిన భారత భూభాగాన్ని పాకిస్తాన్ అక్రమంగా ఆక్రమించుకోవడం మాత్రమే కశ్మీర్ అంశంలో పరిష్కరించాల్సిన ఏకైక సమస్య అని భారత్ పలు సందర్భాల్లో చెప్పింది.

**జమ్మూ కశ్మీర్, లడఖ్ మొత్తం భూభాగం భారత్లో అంతర్భాగం**

జమ్మూ కాశ్మీర్లోని దాదాపు 78 వేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని పాకిస్తాన్ అక్రమంగా ఆక్రమించుకుందన్న మాటను పదే పదే చెబుతోంది. 1994 పార్లమెంటు తీర్మానం కూడా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇందులో భారత్ వైఖరి స్పష్టంగా తెలియజేశారు. "జమ్మూ కశ్మీర్, లడఖ్కు సంబంధించినంత వరకూ మొత్తం భూభాగం భారతదేశంలో అంతర్భాగంగా ఉండేవి, ఉన్నాయి, ఉంటాయి అని" పేర్కొన్నారు. అలాగే "పాకిస్తాన్ చట్టవిరుద్ధంగా, బలవంతంగా ఆక్రమించుకున్న అన్ని ప్రాంతాలను వెంటనే ఖాళీ చేయాలని" ఈ తీర్మానం పిలుపునిచ్చింది.

**1999 మే-జూలై మధ్య కార్గిల్ యుద్ధం** 1994 తీర్మానం తర్వాత కూడా పాకిస్తాన్ లైన్ ఆఫ్ కంట్రోల్ను అతిక్రమించింది. ఇది, 1999లో కార్గిల్ యుద్ధానికి దారి తీసింది. కార్గిల్ యుద్ధం 1999 మే-జూలై మధ్య జమ్మూ కశ్మీర్లోని కార్గిల్ జిల్లాలో, నియంత్రణ రేఖ వెంబడి భారత్-పాకిస్తాన్ మధ్య జరిగిన సైనిక సంఘర్షణ. 1998లో భారత్, పాకిస్తాన్ అణు పరీక్షల తర్వాత.. 1999 ఫిబ్రవరిలో ఇరు దేశాల ప్రధానులైన వాజ్పేయి, షరీఫ్ శాంతి ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే, ఈ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ, పాకిస్తాన్ సైన్యం, ముజాహిదీన్ ఉగ్రవాద సమూహాలు 1998-99 శీతాకాలంలో కార్గిల్ నేషనల్ హైవే %చీన%-1 వెంబడి ఉన్న భారత భూభాగంలోకి చొరబడ్డాయి.

**టైగర్ హిల్, తోలోలింగ్, పాయింట్ 4875 ఆక్రమణ :** ఇందులో భాగంగా.. శ్రీనగర్-లేహ్ రహదారిని నియంత్రించడం, భారత సైనిక సరఫరా మార్గాలను నాశనం చేయడం, కశ్మీర్ వివాదాన్ని అంతర్జాతీయంగా లేవనెత్తడమే లక్ష్యంగా పాక్ కుట్రలు కొనసాగాయి. ఈ నేపథ్యంలో.. 1999 మే నెలలో.. అంటే, ఇప్పటికి సరిగ్గా.. పాతికేళ్ల క్రితం.. స్థానిక గొర్రెల కాపరులు భారత సైన్యానికి చొరబాటు గురించి సమాచారం ఇచ్చారు. పాక్ సైనికులు, ఉగ్రవాదులు ఎత్తైన కొండల్లో స్థావరాలు ఏర్పాటు చేసినట్టు భారత సైన్యం గస్తీ సమయంలో గుర్తించింది. సుమారు 5 వేల మంది పాక్ సైనికులు, ఉగ్రవాదులు 200 చ.కి.మీ. భారత భూభాగంలోకి చొచ్చుకొని, టైగర్ హిల్, తోలోలింగ్, పాయింట్ 4875 వంటి కీలక స్థానాలను ఆక్రమించారు.

**30 వేల మంది భారత సైనికులతో యుద్ధం ఆరంభం :** ఇక, పాక్ చొరబాటుకు స్పందనగా భారత్ 'ఆపరేషన్ విజయ్'ను ప్రారంభించింది. 30 వేల మంది భారత సైనికులతో చొరబాటుదారులను తరిమికొట్టేందుకు భారీ ఆపరేషన్ చేపట్టింది. శీతాకాలంలో పాక్ సైనికులు బాగా బలపడ్డారు. భారత సైన్యానికి ఆక్సిజన్ దాడి, సరఫరా సమస్యలు ఎదురయ్యాయి. అనుసంధానించుకున్నప్పటికీ.. భారత వైమానిక దళం "ఆపరేషన్ సఫేద్ సాగర్"లో భాగంగా మిగ్-27, మిరాజ్ 2000 యుద్ధ విమానాలతో బాంబు దాడులు చేసింది. అయితే, అప్పుడు భారత్ చేసిన తప్పు.. %ూశీజ% దాటకుండా దాడులు నిర్వహించడమే. అదే టైమ్లో మొత్తం %ూశీఖ%ని స్వాధీనం చేసుకోవాల్సింది. కానీ అలా జరగలేదు. 1999 జూన్లో భారత సైన్యం తోలోలింగ్ వద్ద తొలి విజయం సాధించింది.

**జులైలో టైగర్ హిల్ వద్ద జరిగిన భీకర యుద్ధం**

ఇక, జులైలో.. టైగర్ హిల్ వద్ద జరిగిన భీకర యుద్ధం తర్వాత కార్గిల్ స్వాధీనం అయ్యింది. అయితే, అప్పుడు, పాశ్చాత్య దేశాలైన అమెరికా, బ్రిటన్, ఇతర దేశాలు పాకిస్తాన్ను చొరబాటుదారులను వెనక్కి పంపాలని ఒత్తిడి చేశాయి. పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్, అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్తో భేటీ తర్వాత, దళాలను ఉపసంహరించుకోవాలని ప్రకటించారు. ఈ క్రమంలో.. భారత సైన్యం చివరి చొరబాటుదారులను తరిమికొట్టి, అన్ని స్థానాలను తిరిగి స్వాధీనం చేసుకుంది. ఈ రోజును భారత్లో "కార్గిల్ విజయ్ దివస్"గా జరుపుకుంటారు.

**భారత సైన్యం ధైర్యానికి, త్యాగానికి ప్రసంశలు :** కశ్మీర్ వివాదంలో కార్గిల్ యుద్ధం ఒక ముఖ్య ఘట్టంగా నిలవగా.. అది భారత్-పాక్ సంబంధాలను మరింత దిగజార్చింది. కార్గిల్ యుద్ధం తర్వాత భారత్ సరిహద్దు రక్షణ, గస్తీ, ఇంటెలిజెన్స్ వ్యవస్థలను బలోపేతం చేసింది. భారత సైన్యం ధైర్యానికి, త్యాగానికి దేశవ్యాప్తంగా ప్రసంశలు అందాయి. ఈ యుద్ధం ఆధునిక యుద్ధ చరిత్రలో ఎత్తైన ప్రాంతంలో జరిగిన అరుదైన సంఘర్షణలలో ఒకటిగా నిలిచింది. అయితే, ఇప్పుడు కూడా ఆ సమయం వచ్చింది. కార్గిల్ యుద్ధం తర్వాత పాక్ తన కుట్రల రూపం మార్చింది. %ూశీజ% దగ్గర ప్రత్యక్ష చర్యలకు దిగకుండా.. కశ్మీర్లో ఉగ్రవాదాన్ని ఉసిగొల్పుతోంది.

**పహల్గామ్ దాడి చేసిన %ఐ=ఖీ% వంటి కొత్త సంస్థల సృష్టి** లష్కర్-ఎ-తొయిబా వంటి ఉగ్రవాద సంస్థలతో చేయి కలిపి.. తాజాగా పహల్గామ్లో దాడికి దిగిన %ఐ=ఖీ% వంటి కొత్త సంస్థలను సృష్టిస్తూ.. భారత్ను అస్థిర పరచడానికి ప్లాన్లు గీస్తుంది. ఇప్పుడు, వీటిన్నింటినీ అడ్డుకోవాలంటే కనిపిస్తున్న మార్గం ఒక్కటే.. పాక్ ఆక్రమిత కశ్మీర్ను తిరిగి భారత్ స్వాధీనం చేసుకోవడం. లేకపోతే.. కార్గిల్ యుద్ధం తర్వాత ఉగ్రవాద దాడుల్లో ఇప్పటి వరకూ 25 వేల మంది పౌరులు, భద్రతా సిబ్బందీ ప్రాణాలు కోల్పోయారు. ఇది ఇలాగే కొనసాగితే ఇంకెన్ని వేలమంది ఉగ్రదాడులు బలికావాల్సి వస్తుందో..?

**పాకిస్తాన్కు బుద్ధి చెప్పడానికి క్లైమాక్స్ వచ్చేసినట్లే**

%ూూఖ%లో ఊపిరి పోసుకుంటున్న పాక్ ఉగ్రవాదులే లక్ష్యంగా చర్యలు తీసుకున్నప్పుడే.. కశ్మీర్లో శాంతి నెలకొంటుందని చాలామంది భావిస్తున్నారు. కశ్మీర్ అంశంలో ఇటీవల పలువురు నేతలు చేసిన వ్యాఖ్యలు, గతంలో జరిగిన యుద్ధాలు%ౌ% సర్జికల్ స్ట్రైక్స్ అనుభవాలను గుర్తుచేసుకుంటూ.. ఉగ్రవాద వ్యతిరేక దాడులు పూర్తి స్థాయిలో ఉండాలని అంటున్నారు. ప్రస్తుత పరిణామాలను చూస్తుంటే ఈ పరిస్థితి రావడానికి ఎంతో సమయం లేదని అనిపిస్తోంది. కశ్మీర్ చరిత్రను తవ్వి చూస్తుంటే.. పాకిస్తాన్కు బుద్ధి చెప్పడానికి క్లైమాక్స్ వచ్చేసినట్లే కనిపిస్తోంది.

**ఆగస్టు 2019లో కశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దు :** పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ భారతదేశంలో భాగమని.. %ూూఖ% భారతదేశానికి తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోడానికి ప్రతి భారతీయ రాజకీయ పార్టీ కట్టుబడి ఉంది. %ూూఖ% గురించి భారత పార్లమెంటు తీర్మానమే దీనికి నిదర్శనం. ఇక, ఆగస్టు 2019లో కశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దు.. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య గురించి యావత్ భారతదేశం చర్చింది. %ూూఖ% భారతదేశంలో భాగమనే విషయాన్ని ప్రజలు "మరచిపోయేలా" చేయడానికి చాలా ప్రయత్నాలు జరిగినప్పటికీ.. దాన్ని భారత్ ఎప్పుడూ గుర్తుచేసుకుంటూనే ఉంది.

**POKని ఖాళీ చేయమని పాక్కి చెప్పకపోవడం వల్లే ఈ పరిస్థితి**

%ూూఖ% తిరిగి స్వాధీనం చేసుకునే ముందు భారత ప్రజలకు దాన్ని మళ్లీ మళ్లీ గుర్తుచేస్తూనే ఉంటామని భారతదేశ నేతలు చెప్పారు. అయితే, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో%ౌ% అంటే, కశ్మీర్ గురించి 1947-48లో భారత్-పాక్ మొదటి యుద్ధం సమయంలోనే.. %ూూఖ%ని ఖాళీ చేయమని పాకిస్తాన్కు చెప్పలేకపోవడమే పరిస్థితిని ఇక్కడి వరకూ తెచ్చిందన్నది స్పష్టం. అయితే, ఈ పొరపాటును ఇప్పుడు సరిదిద్దు కోవాల్సిన సమయం వచ్చిందన్నది దేశమంతా చెబుతున్న మాట.

**1947 భారత విభజన తర్వాత కశ్మీర్ రాజు అయోమయం :** స్వతంత్ర భారతదేశం నుండి విడిపోయి, స్వతంత్ర దేశంగా ఏర్పడిందే పాకిస్తాన్. 1947 భారత విభజన తర్వాత, కశ్మీర్ లాంటి మిగిలిన రాజ్యాలకు భారత్లో ఉండాలా పాకిస్తాన్లో చేరాలే అనే ఎంపిక ఎదురయ్యింది. అయితే, జమ్మూ కశ్మీర్ రాజ్యం.. నాడు, హిందూ రాజైన మహారాజా హరి సింగ్ నేతృత్వంలో%ౌ% ముస్లిం బహుళ జనాభాతో ఉంది. హరి సింగ్ మొదట స్వాతంత్ర్యం కోరుకున్నారు. కానీ, చివరికి రెండు దేశాలతో స్టాండ్స్టిల్ ఒప్పందం కుదుర్చుకున్నారు.

**ఇన్స్ట్రుమెంట్ ఆఫ్ అక్సెషన్పై కశ్మీర్ రాజు సంతకం:** అయితే, 1947 అక్టోబర్లో పాకిస్తాన్ మద్దతు గల లష్కర్ అనే పష్తూన్ గిరిజన దళాలు.. కశ్మీర్లోకి చొరబడ్డాయి. శ్రీనగర్ వైపు ముందుకు సాగాయి. ఇది పాకిస్తాన్ "ఆపరేషన్ గుల్మార్గ్"లో భాగంగా ఉంది. గిరిజన దాడులతో ఒత్తిడికి గురై, మహారాజా హరి సింగ్ అక్టోబర్ 26, 1947న భారత్లో చేరడానికి ఇన్స్ట్రుమెంట్ ఆఫ్ అక్సెషన్పై సంతకం చేశారు. భారత సైన్యం శ్రీనగర్లో దిగిన తర్వాత.. మారువేషంలో మొదట గిరిజన దళాలుగా, తర్వాత బహిరంగంగానే పాకిస్తాన్ సైన్యం యుద్ధం ప్రారంభించింది.

**శ్రీనగర్, బారాముల్లా, ఉరిలను భారత సైన్యం స్వాధీనం :** ఈ యుద్ధంలో.. భారత సైన్యం శ్రీనగర్, బారాముల్లా, ఉరి ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకుంది. కానీ పాక్-మద్దతు దళాలు పశ్చిమ కశ్మీర్లో బలం చూపించాయి. 1948 మధ్యలో యుద్ధం తీవ్రతరం అయింది. ముజఫరాబాద్, మీర్పూర్, గిల్గిట్-బాల్టిస్తాన్ ప్రాంతాలను పాకిస్తాన్ నియంత్రించింది. లడఖ్, కార్గిల్, జోజిలా పాస్ను భారత్ సురక్షితంగా కాపాడింది. అయితే, శీతాకాలం కారణంగా కొన్ని ప్రాంతాల్లో భారత్ పురోగతి నిలిచిపోయింది. చివరిగా.. జనవరి 1, 1949న ఐక్యరాజ్య సమితి మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ ప్రకటించారు.

**కశ్మీర్లో ఒక వంతు భాగం పాక్ ఆక్రమణ :** ఇక్కడ, నియంత్రణ రేఖ-%ూశీజ% ఏర్పడి, కశ్మీర్ విభజనకు కారణం అయ్యింది. ఇక, జమ్మూ, కశ్మీర్ లోయ, లడఖ్లతో సుమారు మూడులో రెండొంతుల భూభాగం భారత నియంత్రణలోకి రాగా.. పాకిస్తాన్ నియంత్రణలోకి పాక్ పిలుస్తున్న 'ఆజాద్ కశ్మీర్', గిల్గిట్-బాల్టిస్తాన్లు చేరాయి. అంటే, మొత్తం కశ్మీర్లో మూడులో ఒక వంతు భాగం పాకిస్తాన్ ఆక్రమించుకుంది. ఇక, 1948లో ఐరాస ఓటు ద్వారా రూపొందించిన రెజ్యూషన్లో.. డీ-మిలిటరైజేషన్, ప్లెబిసైట్ను సూచించింది. అయితే, కశ్మీర్ భూభాగంలో ఇది ఎప్పుడూ అమలు కాలేదు. ఎందుకంటే, రెండు దేశాలు ఈ షరతులపై ఏకీభవించలేదు.

**భారత్-పాక్ యుద్ధం మరోసారి అనివార్యం? :** అయితే, ఇప్పుడు భారతదేశం ముందున్న కశ్మీర్ సవాలులో పీఓకేను తిరిగి స్వాధీనం చేసుకోవడం మొదటి దశ కాగా%ౌ% ప్రస్తుతం చైనా నియంత్రణలో ఉన్న లడఖ్ భూభాగాన్ని కూడా తిరిగి స్వాధీనం చేసుకోవాల్సిన అవసరం ఉంది. అయితే, కశ్మీర్ వ్యవహారంలో భారత్-పాక్ యుద్ధం మరోసారి అనివార్యమవుతుందని మోడీ ప్రభుత్వానికి ముందుగానే తెలుసు. అందుకే, జమ్మూ కశ్మీర్ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించి.. పాక్ ఆక్రమిత కశ్మీర్ అంశం పాక్తో డీల్ చేస్తే.. లడఖ్ కేంద్రపాలిత ప్రాంత అంశం చైనాతో తర్వాత డీల్ చేయొచ్చన్నట్లు వ్యూహం పన్నారు. అయితే, ఇప్పుడు అత్యంత ఆవశ్యకంగా తీసుకోవాల్సిన నిర్ణయం %ూూఖ%ను ఎప్పుడు స్వాధీనం చేసుకుంటారనేదానిపై ఆధారపడి ఉంది.

**పుల్వామా దాడికి ప్రతిస్పందనగా :** 2016 జరిగిన ఉరి దాడులుకు.. 2019లో జరిగిన పుల్వామా దాడులకు కూడా %ూూఖ% కేంద్రంగా మారింది. రెండు దాడులూ జైష్-ఎ-మొహమ్మద్ ఉగ్రవాద సంస్థ చేసిందే. అయితే, ఇక్కడ ఉగ్రవాదులు వాడిన ఆయుధాలపై పాకిస్తాన్ గుర్తులు ఉండటమే ఈ కుట్రల వెనుక పాక్ హస్తం ఉందనడానికి నిదర్శనంగా నిలిచింది. అయితే, ఉరి దాడులకు ప్రతిస్పందనగా భారత్..ని ఉగ్రవాద లాంచ్ప్యాడ్లపై సర్జికల్ స్ట్రైక్లు నిర్వహించింది. అలాగే, పుల్వామా దాడికి ప్రతిస్పందనగా బాలాకోట్ ఎయిర్స్ట్రైక్ నిర్వహించింది. ఇలా, ఏదో ఒక పెద్ద సంఘటనా.. భారీ ప్రాణనష్టాల తర్వాత తక్షణ ప్రతిస్పందనలు తప్ప.. పూర్తి స్థాయిలో సమస్యను పరిష్కరించకపోవడమే ఇప్పుడు పహల్గామ్ లాంటి దాడులకు మళ్లీ మళ్లీ కారణం అవుతూనే ఉంది.

**కొత్త మార్గాల్లో కశ్మీర్లోకి చొరబడుతున్న ఉగ్రవాదం :** ఇటీవల కాలంలో.. జమ్మూ కశ్మీర్లో పెరుగుతున్న ఉగ్రవాదులు ఉనికిపై భారత్ ఆర్మీ, కశ్మీర్ పోలీసులతో కలిసి సంయుక్త ఆపరేషన్లు కొనసాగిస్తున్నాయి. అయితే, భద్రతా బలగాలు ఎంతగా కష్టపడుతున్నా%ౌ% ఉగ్రవాదులు తమ ప్లాన్లు మారుస్తూ.. కొత్త మార్గాల్లో కశ్మీర్లోకి చొరబడటం నేర్చుకున్నారు. తాజా పహల్గామ్ దాడిలో కూడా స్థానిక ప్రజల వేషంలో ఉండి పర్యాటకులపై కాల్పులు జరిపారు. ఇందులో హిందువులనే టార్గెట్ చేసినట్లు తెలుస్తోంది. నిజానికి, జమ్మూ కశ్మీర్లో మతపరమైన విధ్వంసాలను ప్రేరేపించడానికి పాకిస్థాన్ ప్రయత్నిస్తోందని, అందుకే ఉగ్రవాదులు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారన్నది ఎప్పటి నుండో చర్చల్లో ఉంది.

**POKని స్వాధీనం చేసుకోవడం తప్ప మరో మార్గం లేదు :** ఈ ప్రాంతంలో పూర్తిగా సాధారణ పరిస్థితులు నెలకొనకుండా పాకిస్తాన్ తరచుగా ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తోంది. కశ్మీర్లో స్థానిక ఉగ్రవాద రిక్రూట్మెంట్లు తగ్గడం వల్ల, %ూూఖ% నుండి ఉగ్రవాదులను తయారుచేస్తోంది. అందుకే, పాక్ను నియంత్రించాలంటే.. %ూూఖ%ని స్వాధీనం చేసుకోవడం తప్ప మరో మార్గం లేదు. గతంలో సర్జికల్ స్ట్రైక్స్ మాదిరి చర్యలు తీసుకొని%ౌ% ఉద్రిక్తతలు యుద్ధంగా మారకుండా చూస్తామంటే సరిపోదు. మరోసారి పాకిస్తాన్కు ఇలాంటి అవకాశం ఇవ్వకుండా.. అంతర్జాతీయ ఒత్తిడికి తలొగ్గకుండా.. భారతదేశ సార్వభౌమత్వానికి ప్రమాదం ఏర్పడితే%ౌ% భారత్ ఎలా స్పందిస్తుందో ప్రత్యక్షంగా చూపించాలి. పాక్ ఆక్రమిత కశ్మీర్ ఇకపై భారత్ భూభాగంలో శాశ్వత రాష్ట్రంగా నిలవాలి.



## కశ్మీర్ను భారత్ చట్టవిరుద్ధంగా ఆక్రమిస్తుందన్న పాక్

ఇక, ఇప్పుడు భారత్ పరిస్థితి కూడా అంతే ఉంది. భారతదేశ సార్వభౌత్వానికి పదే పదే ప్రమాదం ఏర్పడుతోంది. కశ్మీర్ కేంద్రంగా రెచ్చిపోతున్న ఉగ్రవాదం భారతదేశ సామర్థ్యానికి సవాలుగా మారింది. పాక్ ఆక్రమిత కశ్మీర్లో పాక్ ఉగ్రవాదం కొత్త ఊపిరి పోసుకుంటోంది. అందులో భాగమే తాజాగా పహల్గామ్లో %ఐ=ఖీ% ఉగ్రవాదులు చేసిన దాడి. 28 మంది పర్యాటకుల ప్రాణాలు బలిగొన్న అత్యంత పాశవికమైన ఉగ్రవాద చర్య. దీన్ని రూపుమాపడానికి ఉన్న ఒకే ఒక్క మార్గం యుద్ధం. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు నిండినా.. ఇంకా, భారత్ నుండి వేరుపడిన భూభాగాన్ని తెచ్చుకోలేని పరిస్థితుల్లో ఇండియా తత్సారం చేస్తోంది. పాక్ ఉగ్రవాదానికి అడ్డాగా మారిన పాకిస్తాన్ ఆక్యుపైడ్ కశ్మీర్ను స్వాధీనం చేసుకోడానికి మీనమేషాలు లెక్కిస్తోంది. అయితే, ఇప్పుడు చూస్తూ కూర్చేనే టైమ్ ముగిసిపోయింది. లైన్ ఆఫ్ కంట్రోల్ లెక్కలు పక్కన పెట్టి.. పీఓకేని స్వాధీనం చేసుకునే సమయం వచ్చింది.





# కీలక మ్యాచ్‌లో తడబడ్డ చెన్నై..

## హైదరాబాద్ కు మూడో విజయం - 5 వికెట్ల తేడాతో గెలుపు




చెన్నై: ఐపీఎల్ 18లో భాగంగా కీలక మ్యాచ్లో సన్రైజర్స్ హైదరాబాద్ విజయం సాధించింది. చెపాక్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్తో జరిగిన మ్యాచ్లో ఎస్ఆర్హెచ్ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత హైదరాబాద్ బౌలర్లు విజృంభించడంతో సీఎస్కే 19.5 ఓవర్లలో 154 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ జట్టులో డేవాల్డ్ బ్రెవిస్ (42) టాప్ స్కోరర్. అనంతరం బ్యాటింగ్కు దిగిన హైదరాబాద్ 18.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఇషాన్ కిషన్ (44: 34 బంతుల్లో 5 ఫోర్లు, ఒక సిక్స్), కమిందు మెండిస్ (32లి: 22 బంతుల్లో 3 ఫోర్లు), నితీశ్ కుమార్ రెడ్డి (19లి: 13 బంతుల్లో 2 ఫోర్లు) రాణించారు. చెన్నై బౌలర్లలో నూర్ అహ్మద్ 2, ఖలీల్ అహ్మద్, అన్షుల్ కంబోజ్, రవీంద్ర జడేజా ఒక్కో వికెట్ తీశారు.
చెపాక్లో చెన్నైపై హైదరాబాద్ నెగ్గడం ఇదే తొలిసారి. ఈ విజయంతో హైదరాబాద్ తన ప్లే ఆఫ్స్ అవకాశాలను సజీవంగా నిలుపుకుంది. హైదరాబాద్కు ఇది మూడో విజయం. ప్లే ఆఫ్స్కు చేరాలంటే ఎస్ఆర్హెచ్ మిగతా అన్ని మ్యాచ్లో విజయం సాధించాలి. మరోవైపు చెన్నైకిది ఏడో ఓటమి. 9 మ్యాచ్లో ఆజట్టు ఏడింట్లో ఓడింది. మిగతా అన్ని మ్యాచ్లో గెలిచినా ఆ జట్టుకు ప్లే ఆఫ్స్ అవకాశాలు నామమాత్రమే. దీంతో సీఎస్కే దాదాపు టోర్నీ నుంచి నిష్క్రమించినట్లే.

**చెలరేగిన హైదరాబాద్ బౌలర్లు..**టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన సీఎస్కేకు ఇన్నింగ్స్ తొలి బంతికే షాక్ తగిలింది. షమీ బౌలింగ్లో షేక్ రషీద్ అభిషేక్ శర్మకు క్యాచ్ ఇచ్చి డకౌట్గా వెనుదిరిగాడు. మరో ఓపెనర్ ఆయుశ్ మాత్రే (30: 19 బంతుల్లో 6 ఫోర్లు) దూకుడుగా ఆడాడు. ఎడాపెడా ఫోర్లు బాదాడు. నాలుగో ఓవర్లలో హర్షల్ పటేల్ బౌలింగ్లో సామ్ కరన్ (9) అనికేత్ వర్మకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. స్వల్పతేడాతో అయుశ్ మాత్రేను కమిన్స్ ఔట్ చేశాడు. దీంతో 47 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి చెన్నై కష్టాల్లో పడింది. ఈ క్రమంలో జడేజా (21)తో కలిసి బ్రెవిస్ ఇన్నింగ్స్ను ముందుకు నడిపించాడు. 74 పరుగుల వద్ద జడేజా ఔటైనప్పటికీ బ్రెవిస్ సిక్సలతో ఇన్నింగ్స్కు ఊపుతెచ్చాడు. అయితే హర్షల్పటేల్ బౌలింగ్లో కమిందు మెండిస్ అద్భుతంగా క్యాచ్ బ్రెవిస్ వెనుదిరిగాడు. దీంతో సీఎస్కే 114 పరుగుల వద్ద ఐదో వికెట్ కోల్పోయింది. అనంతరం హైదరాబాద్ బౌలర్లు క్రమంగా వికెట్లు తీశారు. దీంతో 19.5 ఓవర్లలో చెన్నై ఆలౌట్ అయింది. దీపక్ హుడా (22), శివమ్ దూబె (12), ధోనీ (6) భారీ స్కోర్ చేయలేకపోయారు.



# ధోని అరుదైన రికార్డు..



టీమిండియా దిగ్గజం, చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ తన కెరీర్లో 400వ టీ20 మ్యాచ్ మైలు రాయిని అందుకున్నాడు. ఐపీఎల్-2025లో చెపాక్ వేదికగా సన్రైజర్స్ హైదరాబాద్తో జరుగుతున్న మ్యాచ్లో ధోని ఈ ఘనత సాధించాడు. ఈ ఫీట్ సాధించిన నాలుగో భారత క్రికెటర్గా ధోనీ రికార్డులకెక్కాడు.
400 టీ20లు ఆడిన భారత ఆటగాళ్ల జాబితాలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ(456) అగ్రస్థానంలో ఉన్నాడు. రెండో స్థానంలో దినేష్ కార్తీక్ ఉండగా.. మూడో స్థానంలో విరాట్ కోహ్లి(407) కొనసాగుతున్నాడు. ధోని తన టీ20 కెరీర్లో భారత్, సీఎస్కే, రైజింగ్ పూణే సూపర్జెయింట్,జార ండ్ జట్లకు ప్రాతినిథ్యం వహించాడు. తన కెరీర్లో 400 టీ20లు ఆడి 135.90 స్ట్రైక్ రేట్తో 7,566 పరుగులు చేశాడు. అందులో 28 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అదేవిధంగా వికెట్ కీపర్గా 318 ఔట్లలో మిస్టర్ కూల్ భాగమయ్యాడు. ఇక ఓవరాల్గా వరల్డ్ టీ20 క్రికెట్లో ఈ ఫీట్ సాధించిన జాబితాలో వెస్టిండీస్ మాజీ కెప్టెన్ కిరాన్ పొలార్డ్(695) తొలి స్థానంలో ఉన్నాడు.

**అత్యధిక టీ20 మ్యాచ్లు ఆడిన భారత ప్లేయర్లు..**

రోహిత్ శర్మ- 455 మ్యాచ్లు
దినేశ్ కార్తీక్- 412 మ్యాచ్లు
విరాట్ కోహ్లి- 407 మ్యాచ్లు
ఎంఎస్ ధోనీ- 399 మ్యాచ్లు
రవీంద్ర జడేజా- 340 మ్యాచ్లు
సురేశ్ రైనా- 336 మ్యాచ్లు
శిఖర్ ధావన్- 334 మ్యాచ్లు
రవిచంద్రన్ అశ్విన్- 331 మ్యాచ్లు

# ప్లేఆఫ్స్ చేరాలంటే ఎవరెన్ని గెలవాలి?



ఐపీఎల్ 2025 లో సాధారణంగా ఏవైనా జట్లు ప్లే ఆఫ్స్ చేరాలంటే కనీసం 8 మ్యాచ్ లు గెలవాలని క్రికెట్ విశ్లేషకులు చెబుతున్నారు. ఇక దీని ప్రకారం.. చూసినట్టయితే ప్రస్తుతం గుజరాత్ టైటాన్స్ 8 మ్యాచ్ లకు 6 మ్యాచ్ లు గెలిచి పాయింట్ల పట్టికలో నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతోంది. అలాగే ఢిల్లీ క్యాపిటల్స్ కూడా 8 మ్యాచ్ లకు 6 మ్యాచ్ లలో విజయం సాధించింది. రెండు మ్యాచ్ ల్లో మాత్రం ఓడిపోయింది. రన్ రేట్ కాస్త తక్కువగా ఉండటంతో 0.657 తో రెండో స్థానంలో కొనసాగుతుంది. మరోవైపు 9 మ్యాచ్ లకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు 6 మ్యాచ్ ల్లో విజయం సాధించి.. మూడింటిలో ఓటమి పాలైంది. ముంబై ఇండియన్స్ 9 మ్యాచ్ ల్లో ఐదింటిలో విజయం సాధించి నాలుగో స్థానంలో నిలిచింది. ప్రస్తుతం ఈ నాలుగు జట్లు టాప్ 4లో కొనసాగుతున్నాయి.
పంజాబ్ కింగ్స్ జట్టు 8 మ్యాచ్ లు ఆడి 5 మ్యాచ్ ల్లో విజయం సాధించింది. ప్రస్తుతం 5వ స్థానంలో కొనసాగుతోంది. లక్నో సూపర్ జెయింట్స్ 9 మ్యాచ్ లు ఆడి 5 మ్యాచ్ ల్లో విజయం సాధించింది. కేకేఆర్ 8 మ్యాచ్ లలో 3 మాత్రమే విజయం సాధించింది. 5 మ్యాచ్ లలో ఓడిపోయింది. రాజస్థాన్ రాయల్స్ జట్టు 9 మ్యాచ్ లకు కేవలం 2 మ్యాచ్ ల్లోనే విజయం సాధించి పాయింట్ల పట్టికలో 8 వ స్థానంలో కొనసాగుతోంది. సన్ రైజర్స్ హైదరాబాద్ 8 మ్యాచ్ ల్లో కేవలం 2 మ్యాచ్ ల్లోనే విజయం సాధించింది. పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో కొనసాగుతోంది. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు 8 మ్యాచ్ లు ఆడి కేవలం 2 మ్యాచ్ ల్లో విజయం సాధించింది. పాయింట్ల పట్టిక లో మాత్రం చిట్టచివరగా కొనసాగుతోంది.ఇక ఇవాళ సన్ రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుల మధ్య మ్యాచ్ జరుగనుంది. ఈ మ్యాచ్ లో ఎవరైతే విజయం సాధిస్తారో వారు చివరి నుంచి మూడో స్థానానికి వెళ్లే అవకాశం ఉంది. వాస్తవానికి చివరి నుంచి నాలుగు జట్లకు ప్లే ఆఫ్స్ అవకాశాలు లేవని చాలా మంది పేర్కొంటున్నారు. కానీ గత సీజన్ లో ఆర్సీబీ తొలి 7 మ్యాచ్ ల్లో కేవలం1 ఒక్కే మ్యాచ్ లో మాత్రమే విజయం సాధించింది. ఆ తరవాత వరుసగా 6 మ్యాచ్ ల్లో విజయం సాధించి ప్లే ఆఫ్స్ కి అర్హత సాధించింది. ఈ సీజన్ లో కూడా ఆర్సీబీ మాదిరిగానే ప్లే ఆఫ్స్ కి అర్హత సాధిస్తామని హైదరాబాద్ కోచ్ వెటోరీ.. చెన్నై సూపర్ కింగ్స్ కోచ్ ఫ్లేమింగ్ పేర్కొనడం గమనార్హం. ఈ సీజన్ లో ఇప్పటికే గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్ జట్లు ముందంజలో ఉన్నాయి. వీటిని దాటి పంజాబ్ మినహా ఏ జట్టు కూడా అర్హత సాధించలేదని క్రీడా విశ్లేషకులు చెబుతున్నారు.ఇక ఈ సీజన్ లో ప్లే ఆఫ్స్ కి చేరాలంటే గుజరాత్ ఇంకా రెండు మ్యాచ్ లు గెలిస్తే సరిపోతుంది. అలాగే ఢిల్లీ కూడా 2, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కూడా 2, పంజాబ్ కింగ్స్ 3, లక్నో సూపర్ జెయింట్స్ 3, ముంబై ఇండియన్స్ 3 మ్యాచ్ లు గెలవాలి. కేకేఆర్ 5, సన్ రైజర్స్ 6, చెన్నై సూపర్ కింగ్స్ 6 గెలవాలి. ఇక రాజస్థాన్ రాయల్స్ కి అవకాశం లేనట్టే కనిపిస్తోంది. వీటిలో ఏయే జట్లు ఎన్ని మ్యాచ్ లు గెలిచి ప్లే ఆఫ్స్ కి వెళ్తాయో వేచి చూడాలి మరీ.

# పాక్ అథ్లెట్ను పిలవద్దు

## ఉగ్ర ఘటనపై నీరజ్ రెస్పాన్స్ - పాక్ జావెలిన్ హీరోపై తీవ్ర ఆగ్రహం



భారత జావెలిన్ హీరో నీరజ్ చోప్రా మన దేశానికి పాకిస్థాన్ జావెలిన్ త్రో స్టార్ అర్షద్ నదీమ్ను ఆహ్వానించడంపై విమర్శలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే.పహల్గాం ఘటన నేపథ్యంలో పాక్పై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతున్న వేళ, పాక్ అథ్లెట్ను ఆహ్వానించాల్సిన అవసరం లేదని పలువురు అభిప్రాయపడ్డారు.
దీంతో తనపై వస్తున్న విమర్శలకు నీరజ్ చోప్రా స్పందించాడు. “సాధారణంగా నేను తక్కువగా మాట్లాడతా. అలాగని తప్పు అని భావించిన వాటికి వ్యతిరేకంగా మాట్లాడను అనే అర్థం కాదు. దేశంపై నా ప్రేమ విషయానికొస్తే ఏమాత్రం వెనకడుగు వేయను. అలాగే నా కుటుంబంపై గౌరవంగా ఉంటా. నీరజ్ చోప్రా క్లాసిక్ ఈవెంట్కు అర్షద్ నదీమ్ను ఆహ్వానించడంపై చాలామంది నాపై వ్యాఖ్యలు చేశారు. అందులో చాలావరకు అసభ్యకరమైనవి ఉన్నాయి. వారు నా కుటుంబాన్ని కూడా వదల్లేదు. నేను అథ్లెట్గానే అర్షద్ను ఆహ్వానించాను తప్పా, ఇందులో మరే ఉద్దేశం లేదు” అని తెలిపాడు.
“ఎన్సీ క్లాసిక్ లక్ష్యం అత్యుత్తమ అథ్లెట్లను భారత్కు తెప్పించడమే. ప్రపంచవ్యాప్త క్రీడా కార్యక్రమాలను నిర్వహించగలమని చెప్పేందుకే. ఇదంతా సోమవారానికి ముందే జరిగింది. పహల్గాంలో ఉగ్రదాడికి ముందే ఇలాంటి నిర్ణయం తీసుకున్నాం. ఆ తర్వాత 48 గంటల్లో చాలా మార్పులు జరిగాయి. అర్షద్ ఎన్సీ క్లాసిక్కు హాజరుకావడమనే ప్రశ్నే ఉత్పన్నం కాదు. ఎప్పుడైనా నా దేశ ప్రయోజనమే నా మొదటి ప్రాధాన్యం. ఈ ఘటనలో నా దేశ ప్రజలను పోగొట్టుకున్నా. వారి కుటుంబాలకు మద్దతుగా నిలుస్తా. పహల్గాం నాకు బాధతోపాటు కోపమూ ఉంది.” అని చెప్పాడు.
“భారత్ గర్వపడేలా ఎన్నోఏళ్లుగా కష్టపడ్డా. అయినా దేశంపై నా చిత్తశుద్ధిని ప్రశ్నించడం బాధగా అనిపించింది. నన్ను, నా కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేసిన వారికి సమాధానం ఇచ్చేందుకే ఈ వివరణ ఇస్తున్నా. మనమంతా సాధారణ ప్రజలం. అనవసరమైన అపోహలను సృష్టించొద్దు. కొన్ని మీడియాల్లోను తప్పుడు కథనాలు ప్రసారం చేశారు. నేను దీని గురించి మాట్లాడలేదు కాబట్టే క్రియేట్ చేసినట్లు ఉన్నారు. ప్రజలు తమ అభిప్రాయాలను ఎలా మార్చుకుంటారో కూడా అర్థం కావడంలేదు. గతంలో నా తల్లి అమాయకంగా అన్న మాటలను ప్రశంసించారు. ఇప్పుడు అదే పబ్లిక్ నన్ను టార్గెట్ చేయడం బాధాకరం. ఎక్కడికి వెళ్లినా భారత్ను ప్రతిఒక్కరూ గుర్తు చేసుకోవాలని కష్టపడతా. సరైన కారణాలతో విమర్శలు చేస్తే గౌరవంగా ఉంటుంది. జై హింద్” అని నీరజ్ సుదీర్ఘమైన పోస్టును పెట్టాడు.

# రాజశేఖర్ మరో ప్రయోగం



ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించిన హీరో రాజశేఖర్. యాంగ్రీ యంగ్‌మన్‌గా గుర్తింపు దక్కించుకుని స్టార్‌డం సొంతం చేసుకున్న రాజశేఖర్ దశాబ్ద కాలంగా ఆశించిన స్థాయిలో సక్సెస్‌లను అందుకోలేక పోతున్నాడు. సీనియర్ హీరోల్లో చాలా మంది సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టారు. వారి దారిలోనే రాజశేఖర్ సైతం సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టాలని ప్రయత్నాలు చేసినా అది కూడా పెద్దగా వర్కౌట్ కాలేదు. నితిన్ హీరోగా నటించిన ఒక సినిమాలో రాజశేఖర్ క్యారెక్టర్ ఆర్టిస్టుగా కనిపించాడు. అది ఫెయిల్ అయింది. సినిమా మాత్రమే ఫెయిల్ కాకుండా రాజశేఖర్ పోషించిన పాత్ర కూడా ఫెయిల్ కావడంతో ఆలోచనల్లో పడ్డట్లు తెలుస్తోంది. ఈ పదేళ్ల కాలంలో అడపా దడపా సినిమాలు చేస్తూ కెరీర్‌లో ముందుకు సాగేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. కానీ ఏ ఒక్కటి కూడా ఆయనకు హిట్ తెచ్చి పెట్టడం లేదు. దాంతో ఆయన సినిమాలు చేయక పోవడం మంచిది అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు అద్భుతమైన సినిమాలతో చిరంజీవి, బాలకృష్ణ వంటి స్టార్స్‌కి పోటీగా నిలిచిన సందర్భాలు ఉన్నాయి. అలాంటి రాజశేఖర్ ఇప్పుడు మినిమం వసూళ్లు రాబట్టలేక పోతున్నాడు. అంతే కాకుండా ఆయనతో సినిమా అంటే రిస్క్ అని నిర్మాతలు భావించే స్థాయికి ఆయన క్రేజ్ పడిపోయింది. ఈమధ్య కాలంలో సినిమాలకు నాన్ థియేట్రికల్ రైట్స్ అత్యంత కీలకం. రాజశేఖర్ నటించిన సినిమాలకు నాన్ థియేట్రికల్ రైట్స్ దారుణంగా నమోదు అయ్యాయి. ఆ మధ్య ఒక సినిమాను కొనుగోలు చేసేందుకు ఏ ఒక్క ఓటీటీ కూడా ముందుకు రాలేదట. దాంతో రాజశేఖర్ కెరీర్ పరంగా తీవ్ర ఒడిదొడ కులు ఎదుర్కొంటున్నారు. సొంతగా కొన్ని సినిమాలను చేస్తూ ఇంకా ఇండస్ట్రీలో ఉన్నాను అనిపించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. తాజాగా తమిళ్ మూవీని రీమేక్ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడనే వార్తలు వస్తు న్నాయి. తమిళ్ హిట్ మూవీ లబ్బర్ పందును రీమేక్ చేసేందుకు గాను రైట్స్ కొనుగోలు చేశాడని తెలుస్తోంది. తన వయసుకు తగ్గ పాత్రను ఆ రీమేక్‌లో చేయబోతున్నాడు. పెళ్లి వయసుకు వచ్చిన కూతురు ఉన్న ఒక వ్యక్తికి క్రికెట్ అంటే చాలా ఇష్టం.. ఆ అమ్మాయిని ఇష్టపడే కుర్రాడికి కూడా క్రికెట్ అంటే చాలా ఇష్టం. ప్రేమ కథతో పాటు, క్రికెట్ నేపథ్యంలో సాగే లబ్బర్ పందుకి తమిళనాట మంచి ఆధరణ దక్కింది. అందుకే తెలుగులో దీన్ని రీమేక్ చేస్తే బాగుంటుంది అనే ఆలోచనతో రాజశేఖర్ ఉన్నాడని తెలుస్తోంది. కానీ ఆ సినిమాను ఇప్పటికే చాలా మంది ఓటీటీలో చూశారు.


# ‘కల్కి 2’ మొదలైతే రెండున్నరేళ్లు

‘కల్కి 2’ ఎప్పుడు పట్టాలెక్కుతుంది అన్న దానిపై సరైన క్లారిటీ లేదు. అందుకు కారణం ప్రభాస్ బిజీ షెడ్యూల్ ఒకటైతే? ‘కల్కి 2’ భారీ స్పాన్ ఉన్న కథ కావడంతో? చిత్రీకరణకు ఎక్కువ సమయంపడుతుంద న్నది మరో కారణం. మరి ఈ సినిమాకు మోక్షం ఎప్పుడు అంటే? ప్రభాస్-నాగ్ అశ్విన్ బలంగా సంక ల్పించినప్పుడే సాధ్యమవుతుంది. ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అయినా? రెండు...మూడు సినిమాలకు సమానంగా ఉంటుందని నాగీ ధీమా వ్యక్తం చేసాడు. అంటే ఒకేసారి రెండు..మూడు సినిమాలు కలిపి సాధిస్తే వచ్చే విజయం కల్కి 2 ఒక్క హిట్ తోనే సాధ్యమన్నది నాగీ ఉద్దేశం. తాజాగా నిర్మాణ వర్గాల నుంచి వినిపిస్తోన్న సమాచారం ఏంటంటే? కల్కి 2 షూటింగ్ రెండున్నరేళ్ల పాటు ఉంటుందంటున్నారు. సెట్స్ కి వెళ్లిన తర్వాత నిర్విరామంగా చిత్రీకరణ చేస్తే అంత సమయం పడుతుందంటున్నారు. మధ్యలో బ్రేక్ లు ఇస్తూ షూట్ చేస్తే అంతకు మించిన సమయం పడుతుందని చెబుతున్నారు. అలాగే ప్రభాస్ కూడా ‘కల్కి 2’ మొదలైతే గనుక మరో సినిమా షూటింగ్ చేసే సమయం కూడా ఉండదం టున్నారు. పూర్తిగా ఈ సినిమాకు బాండ్ అయిన పనిచేస్తే తప్ప రెండున్న రేళ్లలో పూర్తి చేయడం కష్టమం టున్నారు. రెండు న్నరేళ్లు గాక సీజీ వర్క్ కోసం అదనంగా ఎనిమిది నెలలు సమయం పడుతుందంటున్నారు. అందుకే ఈ చిత్రాన్ని పట్టాలెక్కించడంలో జాప్యం జరుగుతుందంటున్నారు.



# వర్మ లాంచ్ చేసిన ‘కలియుగమ్ 2064’ ట్రైలర్

‘జెర్సీ’ ‘కృష్ణ అండ్ హిజ్ లీల’ ‘డాకు మహారాజ్’ వంటి సూపర్ హిట్ సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన హీరోయిన్ శ్రద్ధా శ్రీనాథ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన సైన్స్ ఫిక్సన్ అండ్ అడ్వెంచరస్ థ్రిల్లర్ మూవీ ‘కలియుగమ్ 2064’. కిషోర్ కీలక పాత్ర పోషించిన ఈ చిత్రాన్ని ‘ఆర్.కె.ఇంటర్నేషనల్’ సంస్థపై కె.ఎస్. రామకృష్ణ నిర్మించారు. యంగ్ అండ్ టాలెంటెడ్ ప్రమోద్ సుందర్ దర్శకత్వం వహించారు. ద్విభాషా




చిత్రంగా రూపొందిన ఈ సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ప్రపంచవ్యాప్తంగా మే 9న తమిళ, తెలుగు భాషల్లో ఏకకాలంలో సమ్మర్ కానుకగా విడుదల కాబోతోంది. తెలుగులో ఈ చిత్రాన్ని టాప్ బ్యానర్ అయిన ‘మైత్రి డిస్ట్రిబ్యూషన్’ సంస్థ విడుదల చేస్తుంది. ఇప్పటికే మణిరత్నం లాంచ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ కి విశేషాదరణ లభించింది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ సభ్యులు ప్రచార కార్యక్రమాలు వేగవంతం చేశారు. ఇందులో భాగంగా ట్రైలర్ ను సెన్సేషనల్ దర్శకుడు రాంగోపాల్ వర్మ చేతుల మీదుగా లాంచ్ చేశారు. ట్రైలర్ లాంచ్ అనంతరం దర్శకుడు రాంగోపాల్ వర్మ మాట్లాడుతూ.. “ఇప్పుడే ‘కలియుగమ్ 2064’ ట్రైలర్ చూశాను. చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది. ఆబ్సోల్యూట్లీ ఒక ఫ్యూచరిస్టిక్ ఎక్స్పీరియన్స్ కలిగింది. ఫోటోగ్రఫీ,క్యారెక్టర్స్ డిజైన్. ఆర్టిస్టుల పెర్ఫార్మన్స్.. ఇలా అన్నీ ఒక మోడరన్ కైండ్ ఆఫ్ బుక్ చదివిన ఫీలింగ్ ఇచ్చాయి. మే 9న థియేటర్లలో రిలీజ్ అవుతుంది.

# ‘అఖండ 2: తాండవం’


## జార్జియా లొకేషన్స్ రెక్కీలో బోయపాటి

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ ‘అఖండ 2: తాండవం’ కోసం నాల్గవ సారి కొలాబ రేట్ అయ్యారు. వారి మునుపటి బ్లాక్ బస్టర్ అఖండకు ఈ




సీక్వెల్ యాక్షన్, ఇం టెన్స్ నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లనుంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ చంద్ ఆచంట నిర్మించిన ఈ చిత్రాన్ని ఎం తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. ఈ చిత్రం నెక్స్ట్ షూటింగ్ షెడ్యూల్ జార్జియాలో జరగనుంది. ప్రస్తుతం దర్శకుడు బోయపాటి శ్రీను అక్కడ అద్భుతమైన ప్రదేశాల కోసం రెక్కీ చేస్తున్నారు, బాలకృష్ణ, ఇతర ప్రముఖ తారాగణం సభ్యులు పాల్గొనే కీలక సన్నివేశాలను చిత్రీకరించను న్నారు. జార్జియా సీనరిక్ బ్యూటీ నేపథ్యంలో ఈ సన్నివేశాలు ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ గా ఉంటాయి. జార్జియాలో జరుగుతున్న రెక్కీల మధ్య బోయపాటి శ్రీను తన పుట్టినరోజును జరుపుకుంటున్నారు. ఇది సినిమా పట్ల ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనం. హై బడ్జెట్‌తో భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సీక్వెల్‌లో సంయుక్త ఫీమేల్ లీడ్ గా కనిపించనుంది. సంగీత సంచలనం ఎస్ థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు, సినిమాటోగ్రాఫర్ సి రాంప్రసాద్, ఎడిటర్ తమ్మిరాజు, ఆర్ట్ డైరెక్టర్ ఎఎస్ ప్రకాష్ వంటి అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణుల పని చేస్తున్నారు.

# టామ్ క్రూయిస్ మిషన్



పారామౌంట్ పిక్చర్స్ ఇండియా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మిషన్: ఇంపాజిబుల్ - ది ఫైనల్ లెక్కింపు ఇప్పుడు మే 17, 2025, శనివారం - షెడ్యూల్ కంటే 6 రోజుల ముందుగానే (మే 23) థియేటర్లలోకి వస్తుందని ప్రకటించ దంతో, ఐకానిక్ ఫ్రాంచైజీ అభిమానులు ఇప్పుడు ఈథన్ హంట్ యొక్క చివరి మిషన్‌ను పెద్ద స్క్రీన్‌పై చూడటానికి ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం లేదు. ఫ్రాంచైజ్ యొక్క ట్రేడ్‌మార్క్ అడ్రినలిన్ మరియు హృదయంతో, ది ఫైనల్ లెక్కింపు - ఒక చివరి మిషన్, ఎపిక్ స్కేల్, భావోద్వేగ పందాలు మరియు ఎడ్జ్-ఆఫ్-యువర్-సీట్ థ్రిల్స్‌తో నిండి ఉంటుంది, ఇది మిషన్: ఇంపాజిబుల్ మాత్రమే అందించగలదు. ఇది నిజంగా అభిమానులు ఎదురుచూస్తున్న వీడ్కోలు. పారామౌంట్ పిక్చర్స్ మరియు స్కైడాన్స్ టామ్ క్రూజ్ ప్రొడక్షన్‌లో క్రిస్టోఫర్ మెక్‌క్వారీ దర్శకత్వం వహించిన “మిషన్: ఇంపాసిబుల్ - ది ఫైనల్ రికకింగ్”. ఈ యాక్షన్ జగ్గర్‌నాట్‌లో హేలీ అట్వెల్, వింగ్ రేమ్స్, సైమన్ పెగ్, ఎసై మోరల్స్, పోమ్ క్లెమెంటిఫ్, హెన్రీ క్జెర్నీ, ఏంజెలా బాసెట్, హోల్ట్ మెక్‌కాలనీ, జానెట్ మెక్‌టీర్, నిక్ ఆఫర్‌మాన్, హన్నా వాడింగ్‌హామ్, ట్రామెల్ టిల్‌మాన్, షియా విఘం, గ్రెగ్ టార్జాన్ డేవిస్, చార్లెస్ పార్నెల్, మార్క్ గాటిస్, రోల్ఫ్ సాక్సన్ మరియు లూసీ తులుగార్జుక్ వంటి పవర్‌హౌస్ సమిష్టి ఉంది.

# అందాల నేహా



సౌత్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నేహా శెట్టి.. తాజాగా మరోసారి సోషల్ మీడియాలో సునామీ సృష్టిస్తోంది. ‘డీజే టిల్లు’ సినిమాలో తన అందం, అభినయం, గ్లామర్ మిక్స్ చేసిన స్టైల్‌తో నేహా ఒక్కసారిగా యువత మనసు దోచుకుంది. ఆ సినిమాతో వచ్చిన క్రేజ్ ఆమెకు ఎన్నో అవకాశాలను తెచ్చిపెట్టింది. అలాంటి నేహా తాజాగా మరోసారి తన స్టన్నింగ్ లుక్‌తో అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన తాజా ఫోటో షూట్ స్టిల్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. డార్క్ సీక్విన్ లెహంగాలో, స్టైలిష్ బ్లౌజ్‌తో కుర్రకారును మంత్రముగ్ధుల్ని చేస్తోంది నేహా. సూర్యకాంతి కాంతుల్లో ఆమె చర్మ సౌందర్యం మరింత గ్లో ఇచ్చేలా కనిపించగా, మేకప్, జ్యూవెలరీ, లైట్ షేడోలు అన్నీ కలసి మాజిక్‌ను చూపిస్తున్నాయి. ఈ ఫోటోలపై ఇప్పటికే సెలబ్రిటీలు, ఫ్యాన్స్ కామెంట్స్ వర్షం కురిపిస్తున్నారు. నేహా పోస్ట్ చేసిన ప్రతి ఫోటోలో మునుపటి కంటే మరింత గ్రేస్, కాంతి కనిపిస్తోంది. ముఖ్యంగా హాఫ్ కవర్ చేసే ట్రాన్స్‌పరెంట్ దూపట్టాతో తీసిన షాట్ మాత్రం ఔరా అనిపించేలా ఉంది. ట్రెండీ లెహంగా మోడర్న్ డిజైన్‌తో, క్లాసిక్ టచ్‌తో మిక్స్ కావడం చూసి ఫ్యాషన్ లవర్స్ ఫిదా అవుతున్నారు. ప్రస్తుతం నేహా శెట్టి టాలీవుడ్‌లో బిజీగా మారింది. గ్యాప్ తర్వాత మంచి కథలతో, గ్లామర్‌కు స్కోప్ ఉన్న పాత్రలతో వెనక్కి తిరిగి చూడకూడదనుకుంటోంది. ఇప్పటికే ఆమె నటిస్తున్న కొన్ని సినిమాలు షూటింగ్ దశలో ఉన్నాయి.

# మా కాంబినేషన్‌లో హ్యాట్రిక్ హిట్ రావడం ఆనందంగా ఉంది

## - ఇంద్రగంటి మోహనకృష్ణ

సెన్సిబుల్ డైరెక్టర్ ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వంలో సక్సెస్ ఫుల్ హీరో ప్రియదర్శి చేసిన చిత్రం ‘సారంగపాణి జాతకం’. శ్రీదేవీ మూవీస్ బ్యానర్ మీద శివలెంక కృష్ణప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ



మూవీలో రూపా కొడవయూర్ హీరోయిన్‌గా నటించారు. ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రానికి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఇంద్రగంటి మోహనకృష్ణ మాట్లాడుతూ .. ‘ప్రియదర్శి వెర్సటైల్ హీరో అని నేను ముందు నుంచీ చెబుతూనే ఉన్నాను. ఇప్పుడు ఆడియెన్స్ కూడా చెబుతున్నారు. శివలెంక కృష్ణ ప్రసాద్ గారితో ఇది నా మూడో సినిమా. హ్యాట్రిక్ హిట్ అయినందుకు ఆనందంగా ఉంది. సినిమా బాగుందని ఎంతో మంది ఫోన్‌లు, మెసెజ్‌లు చేస్తున్నారు. ఇంతలా ఆదరిస్తున్న ఆడియెన్స్‌కి థాంక్స్. 20 ఏళ్లుగా నన్ను ఈ ప్రేక్షకులు ప్రేమిస్తూ, ఆదరిస్తూనే ఉన్నారు. మా సినిమాకు బ్రహ్మరథం పడుతున్న ప్రేక్షకులకు ఎప్పుడూ రుణపడి ఉంటాను. ఈ ప్రయాణంలో నాకు తోడు నిలిచిన నా టీంకు థాంక్స్.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044